రాజశేఖర చరిత్రము
రూ॥ 180/-
పేజీలు: 190



నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

ఎంపిలో ఘోర ప్రమాదం
సిమెంట్ ట్రక్కు అదుపుతప్పి వ్యాన్‌పై బోల్తా
9 మంది మృతి, మరో ఇద్దరికి గాయాలు

ఆక్సిజన్, ఐసోలేషన్ బెడ్లు, వెంటిలేటర్లు
అందుబాటులో ఉంచండి
రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు జారీ
లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 186 | గురువారం | 05-06-2025 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

# విజయోత్సవంలో విషాదం

## బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట
## 11మంది మృతి, 33మందికి గాయాలు





- ఆసుపత్రుల్లో బాధితులను పరామర్శించిన కర్నాటక సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్
- ఐపిఎల్‌లో ఆర్‌సిబి ఘనవిజయంతో స్టేడియంలో సన్మాన కార్యక్రమం
- కిక్కిరిసిన అభిమానులు
- అదుపుచేసే క్రమంలో పోలీసులు లాఠీచార్జి
- మూడు లక్షల మంది తరలిరావడంతో తొక్కిసలాట

**బెంగళూరు :** రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) జట్టు ఘనవిజయం సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియలో ఏర్పాటు చేసిన అభిమానుల విజయోత్సవ వేడుకలు పెనువిషాదాన్ని మిగిల్చాయి. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఐపిఎల్ 2025లో ఆర్‌సిబి బృందం తొలి టైటిల్ విజయం సాధించడంతో అభిమానుల్లో అంబరాన్ని అంటే సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా విజయప్రదర్శన, విజేతలకు బుధవారం సాయంత్రం ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు స్టేడియానికి ఆర్‌సిబి అభిమానుల సంఖ్య భారీగా పోటెత్తింది. హఠాత్తుగా స్టేడియం బయట జరిగిన భారీ తొక్కిసలాటలో ఒక బాలుడు, మహిళ సహా 11మంది మృతిచెందారు. 33మందికి పైగా క్షతగాత్రులయ్యారు. గేట్2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ఒక్కసారిగా దూసుకెళ్లే ందుకు ప్రయత్నించగా, వారిని అదుపుచేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. అభిమానులు వెంటనే కాంపౌండ్‌వాల్ ఎక్కేందుకు ప్రయత్నించారు. ఆ గోడ ఎక్కే సయమంలో ఓ వ్యక్తి కింద పడటంతో కాలువిరిగిపోయింది. హఠాత్తుగా మొదలైన తోపులాట తీవ్రస్థాయికి చేరి తొక్కిసలాటకు దారితీయడంతో చిన్నస్వామి స్టేడియం అంతటా అరుపులు, హాహాకారాలు, కన్నీటి రోదనలు మిన్నుముట్టాయి. సంఘటనా స్థలిలో చెప్పులు, బూట్లు తెగి పడ్డాయి. తమ వాళ్లు ఎక్కడున్నారు? ఏమయ్యారు అనే ఆత్రుతతో వెతుకులాటలు, పేర్లు పెట్టి పిలవడాలు తరువాయి 2లో

### ప్రధాని మోదీ, సిఎం సిద్ధరామయ్య దిగ్భ్రాంతి

చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాటపై ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతేకాదు ఆత్మీయులను కోల్పోయిన ఫ్యామిలీస్‌కు కేంద్ర తరఫున రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వాళ్లకు రూ. 50 వేల పరిహారం చెల్లిస్తామని మోడీ వెల్లడించారు. కర్నాటక ప్రభుత్వం కూడా తొక్కిసలాట మృతులకు నష్టపరిహారం ప్రకటించింది. ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేసిన కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బౌరింగ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వాళ్లను పరామర్శించారు. ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంలో మృతి చెందిన వాళ్ల కుటుంబాలకు రూ. 10 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. 'చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం జరిగిన తొక్కిసలాటలో 11 మంది తరువాయి 2లో



# 2 దశల్లో కులగణన

## అదే సమయంలో జనగణన కూడా

అక్టోబరు 1, 2026 నుంచి తొలి దశ, మార్చి 1, 2027 నుంచి రెండవ దశ

ఈనెల 16న అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం



**న్యూఢిల్లీ :** జనగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తదుపరి దేశవ్యాప్త జనగణనను 2027 సంవత్సరంలో నిర్వహిస్తామని వెల్లడించింది. ఈసారి జనగణనతో పాటే తొలిసారిగా కులగణన కూడా నిర్వహిస్తామని తెలిపింది. బుధవారం విడుదల చేసిన అధికారిక నోటిఫికేషన్‌లోనూ ఈవిషయాన్ని ప్రస్తావించింది. నోటిఫికేషన్ ప్రకారం, జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. దీనికి సూచన తేదీగా 2027 మార్చి 1ని పరిగణించనున్నారు. అయితే లడాఖ్, జమ్మకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచుతో కప్పబడిన, సమకాలీకరించని ప్రాంతాల్లో ముందుగానే జనాభా గణనను నిర్వహిస్తారు. ఇలాంటి ప్రాంతాల్లో జనగణన నిర్వహణకు సూచన తేదీగా 2026 అక్టోబర్ 1ని నిర్ణయించారు. 2027లో కుల గణనతో పాటు జనగణన నిర్వహించే వివరాలతో 2025 జూన్ 16న అధికారిక గెజిట్‌్న భారత ప్రభుత్వం ప్రచురిస్తుందని తెలుస్తోంది. 1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ప్రకారం ప్రతి పదేళ్లకోసారి జనగణన నిర్వహిస్తుంటారు. 2027లో జనగణనతో పాటే కులగణన నిర్వహిస్తారు. జాతీయ జనాభా లెక్కల ప్రక్రియలో కులాల గణనను భాగంగా చేయడం ఇదే తొలిసారి. కులగణన సమాచారం ఆధారంగా భారత ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను తీసుకోవచ్చని రాజకీయ పార్టీలు, పలు రాష్ట్ర ప్రభుత్వాలు వాదించాయి. ఆ మేరకు ప్రభుత్వ విధానపరమైన ప్రణాళికలను, సంక్షేమ కార్యక్రమాలను రూపొందించొచ్చని సూచించాయి. ఈ నేపథ్యంలో జనగణనతో పాటే కులగణన నిర్వహణకు అంగీకారం తెలుపుతూ కేంద్ర సర్కారు నుంచి ప్రకటన తరువాయి 2లో

# జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



ఆపరేషన్ సిందూర్‌పై చర్చ అప్పుడే

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను జులై 21వ తేదీ నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ తేదీలను సిఫార్సు చేసినట్లు రిజిజు వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిర్వహణపై పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సిఫార్సు చేసిన తేదీలను రాష్ట్రపతికి పంపుతామని ఆయన చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు పార్లమెంట్‌ను ప్రత్యేకంగా తరువాయి 12లో

# నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం ఉదయం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో జరగనుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ఉద్యోగులకు కరువుభత్యం మంజూరు, రాజీవ్ యువ వికాసం, ఏటా ఉద్యోగుల సాధారణ బదిలీలు, రైతు భరోసా, రైతుబీమా, సన్న వడ్లకు బోనస్, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు గ్రీన్ చానల్ ఏర్పాటు, కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఎ నివేదిక, విత్తన చట్టం ముసాయిదా, ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్) రూపకల్పన, ఇందిరమ్మ ఇళ్లు, హ్యామ్ రోడ్లు, ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం తరువాయి 2లో





# ఉద్యోగ సమస్యల పరిష్కారం ప్రభుత్వ బాధ్యత

- కేబినేట్ సమావేశంలో ఉద్యోగ సమస్యలపై నివేదిక సమర్పిస్తాం
- సమస్యలకు పరిష్కార మార్గాన్ని కనుగొంటాం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి
- సహచర మంత్రులతో కలిసి ఉద్యోగ సంఘాల జెఎసి ప్రతినిధులతో భేటీ

ప్రజాపక్షం/హైదరాబాద్

ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై నివేదికను సమర్పించి, ఆ సమస్యలకు పరిష్కార మార్గాన్ని కనుగొంటామని తెలిపారు. గురువారం జరగనున్న మంత్రివర్గ సమావేశం నేపథ్యంలో హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తరువాయి 2లో

# హైదరాబాద్‌లో ఆర్‌ఎన్ విగ్రహం

- ఎల్‌బి నగర్‌లో నిర్మిస్తున్న ఆసుపత్రికి రావినారాయణరెడ్డి పేరు పెట్టాలి
- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి
- ఉద్యమంలో అసువులు బాసిన అమరుల పేరుతో మ్యూజియం ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వానికి పలువురు ప్రముఖులు విజ్ఞప్తి
- ఘనంగా రావి జయంతి వేడుకలు
- మానవత్వం మూర్తీభవించిన గాంధేయవాది రావి : కె.జానారెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా నిరంకుశ నిజాంను గజ గజ వణికించి, రాచరిక పాలనకు చరమ గీతం పాడిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి అని పలువురు కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఆ మహా నాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఎల్.బి నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న ఆసుపత్రికి రావి నారాయణరెడ్డి పేరు పెట్టి, సముచిత గౌరవాన్ని కల్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చి, ఈ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల పేరుతో మ్యూజియంను ఏర్పాటు చేసి వారి చిత్ర పటాలను అందులో పొందుపర్చాలని కోరారు. తెలంగాణ అమరవీరుల సార్మక ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారథి, స్వాతంత్ర్య సమర యోధులు, పద్మవిభూషణ్ రావి నారాయణరెడ్డి 118వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ట్రస్ట్ కార్యదర్శి కందిమళ్ల ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథులుగా మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.జానారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జాతీయకార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, బిఆర్‌ఎస్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, ట్రస్ట్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ట్రస్టు సభ్యులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, రావి ప్రతిభ, ట్రస్ట్ కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావులు పాల్గొన్నారు. ముందుగా అతిథులు రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి కె. జానారెడ్డి మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి కమ్యూనిస్టు నాయకుడే కాదని,మానవత్వం మూర్తీభవించిన గొప్ప గాంధేయవాది కూడా అని అన్నారు. రావి నారాయణ రెడ్డి దున్నేవాడేకే భూమి అని నినాదం ఇవ్వడమే కాదని,తనకు ఉన్న 500ల ఎకరాల భూమి పేదలకు పంచడం ద్వారా భూదాన ఉద్యమానికే స్ఫూర్తి ప్రదాతగా ఆయన నిలిచారన్నారు. మలుచుకుని రావి నారాయణ రెడ్డి అశయాలను పార్టీ శ్రేణులు ప్రస్తుత తరువాయి 2లో

# కోట్లకు పడగలెత్తిన మట్టి మారాజులు

కనుమరుగవుతున్న మట్టి గుట్టలు

నిబంధనలు బేఖాతర్, అనుమతులు అడిగేదే లేదు

ప్రజాపక్షం/ఖమ్మం

మట్టి బంగారం అవుతుంది అంటే ఎలా సాధ్యం అనుకోవద్దు. ఇప్పుడు అతిపెద్ద లాభసాటి వ్యాపారంగా మారింది మట్టి తరలింపు. అక్రమ మట్టి తోలకాలతో అక్రమార్కులు కోట్లు పోగేసుకుంటున్నారు. పట్టణాలు, పల్లెలు, ఏజెన్సీ ప్రాంతాలు అనే తేడా లేకుండా అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్నాయి. ఒకప్పుడు ప్రకృతి రమణీయతకు పేరుగాంచిన గుట్టలు ఇప్పుడు కనుమరుగయ్యాయి. నిబంధనలు, అనుమతులు మనం చెప్పుకోవటానికి తప్ప అక్రమార్కులకు ఇవేవి పట్టవు. గుట్ట మాదే, మట్టి మాదే అంటున్న అధికారులు ఆవైపు కన్నెత్తి చూడటం తరువాయి 12లో



# భద్రకాళి ఆలయ సమీపంలో రూ. 1.3 కోట్లతో వేద పాఠశాల

నిర్మాణ పనులను ఎమ్మెల్యే నాయిని, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలతో కలిసి ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి

వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా రూ. 1.3 కోట్ల వ్యయంతో వేద పాఠశాల నిర్మాణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బుధవారం భద్రకాళి దేవస్థానం సమీపంలో భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లతో కలిసి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. అదేవిధంగా భద్రకాళి ఆలయం ముందు రాజగోపుర నిర్మాణ పనుల శిలాఫలకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. భద్రకాళి తరువాయి 12లో





# ప్రపంచం
WORLD NEWS

## అఫ్గాన్ సరిహద్దులో 14 మంది ఉగ్రవాదుల కాల్చివేత



**పెషావర్:** అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎదురుకాల్పుల్లో 14 మంది ఉగ్రవాదులు మృతి చెందారు. పాక్ ఆర్మీ విడుదల చేసిన ప్రకటనను అనుసరించి గత రెండు రోజుల్లో ఈ ప్రత్యేక కూంబింగ్ ఆపరేషన్‌ను చేపట్టారు. ఉగ్రవాదుల సంచారంపై నిఘా సంస్థల నుంచి సమాచారం అందడంతో ఆర్మీ రంగంలోకి దిగింది. పశ్చిన వజిరిస్తాన్ జిల్లా డట్టా ఖేల్‌లో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడడంతో సైన్యం ఎదురుకాల్పులు జరిపారు.

### చర్చల ద్వారా పాక్–అఫ్గాన్
# సంబంధాలు మెరుగు
#### చైనా ఆశాభావం



**బీజింగ్ :** పాకిస్తాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు చర్చల ద్వారా మెరుగుపడతాయని చైనా ఆశాభావం వ్యక్తం చేసింది. దౌత్యవేత్తల స్థాయిలో జరుగుతున్న చర్చలు ఫలప్రదమవుతాయన్న నమ్మకం తమకు ఉందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ, గత నెల ఈ రెండు దేశాల అభివృద్ధికి పరస్పర సహకారం అత్యవసరమని అన్నారు. విదేశాంగ శాఖ మంత్రుల స్థాయిలో చర్చలను చైనా ప్రోత్సహించింది. ఈ నేపథ్యంలోనే గత నెల పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, తాలిబన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశమయ్యారు. దౌత్యవేత్తల స్థాయిలో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కారించుకోవాలని సూచించారు. ఆ తరాఇ్వత పాక్, అఫ్గాన్ మధ్య కింది స్థాయిలో దశల వారీగా చర్చలు జరుగుతున్నాయి. అఫ్గాన్ గడ్డపైనుంచి తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్తాన్ (టిటిపి) తమ దేశంలో ఉగ్రదాడులకు పాల్పడుతున్నదని పాకిస్తాన్ ఆరోపణ. తాలిబన్ ఈ ఆరోపణలను ఖండిస్తున్నది. ఈ నేపథ్యంలో జరుగుతున్న చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# ట్రంప్ ‘బిగ్ బిల్’ దారుణం



#### మరోసారి విమర్శలు గుప్పించిన మస్క్

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మరోసారి విమర్శలు గుప్పించారు. ట్రంప్ ప్రభుత్వం రూపొందించిన పన్ను మినహాయింపు బిల్లు ‘బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్ దారుణంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే 2.5 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న ద్రవ్య లోటు, ట్రంప్ సర్కారు తీసుకురానున్న బిల్లు కారణంగా మరింత పెరుగుతుందని ఆయన ‘ఎక్స్’లో చేసిన పోస్టులో విరుచుకుపడ్డారు. ఇలాంటి నిర్ణయాల వల్ల అమెరికన్లపై భరించలేని భారం పడుతుందని అన్నారు. ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే ‘డోజ్’ ఆశయాలకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. దీని వల్ల ఖర్చులు పెరుగుతాయని, ఆ ప్రభావం ప్రజలపైన పడుతుందని మస్క్ హెచ్చరించారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్న మస్క్, తన నిరసనను వ్యక్తం చేయడానికే పదవిని నుంచి వైదొలగినట్టు మీడియా వార్తా కథనాలు వచ్చాయి. కాగా, అదే విషయాన్ని మస్క్ మరోసారి ఎక్స్ వేదికగా ప్రస్తావించారు. ఈ బిల్లును అత్యంత దారుణమైనదిగా అభివర్ణించారు. ఇలావుంటే, మస్క్ చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ ప్రభుత్వం స్పందించింది. మస్క్ అభిప్రాయం అమెరికా అధ్యక్షుడికి తెలుసునని వైట్ హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలినా లివిట్ వ్యాఖ్యానించారు. రాబోయే గొప్ప బిల్లును మస్క్ అభ్యంతరాలు అడ్డుకోలేవని తేల్చిచెప్పారు. ప్రభుత్వ ఖర్చులు తగ్గించడానికి, అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత నిర్ణయించిన ట్రంప్, అందుకు వీలుగా ‘డోజ్’ శాఖను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దాని బాధ్యతలు మస్క్ అప్పగించారు. వ్యాపారవేత్తగా తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న మస్క్, వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులను తొలగించాలని, కొన్ని శాఖలను పూర్తిగా మూసివేయాలని సూచనలు చేశారు. వ్యయాన్ని కట్టడి చేయడం అనే పేరుతో, దాదాపు అన్ని శాఖల్లోనూ మస్క్ జోక్యం చేసుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత వివిధ కారణాలను పేర్కొంటూ ‘డోజ్’ నుంచి మస్క్ వైదొలిగారు. అప్పటి నుంచి ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు.

**జులై 4లోగా ఆమోదించండి:**
**సెనెటర్లను కోరిన ట్రంప్**

‘ది వన్, బిగ్, బ్యూటిఫుల్ బిల్’ను చారిత్రాత్మకమైనదిగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అభివర్ణించారు. పన్నుల నుంచి సరిహద్దు భద్రత వరకూ, వలస విధానం నుంచి సామాజిక సంక్షేమం వరకూ వివిధ రంగాల్లో మార్పులను తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన ఈ బిల్లును జులై 4లోగా ఆమోదించాలని సెనెటర్లను కోరారు. కీలక నేతలను ఆయన ఒకరి తర్వాత మరొకరిగా వైట్ హౌస్‌లో కలుస్తున్నారు. సెనెట్ మెజారిటీ లీడర్ జాన్ థాన్‌తో భేటీ ఆయిన ట్రంప్ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. అమెరికా మీడియాను అనుసరించి, సుమారు 1000 పేజీలతో కూడిన ఈ విస్తృతమైన బిల్లుపై సెనెటర్ల అభిప్రాయం తెలుసుకోవాలని ట్రంప్ అనుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ బిల్లును ఆమోదింప చేసుకోవాలన్నది ఆయన పట్టుదల.

# ఉగ్రవాదంపై పోరుకు చర్చకు పాక్ సిద్ధం
#### పిపిపి చైర్మన్ బిలావల్





**న్యూయార్క్:** ఉగ్రవాదంపై పోరుకు భారత్‌తో చర్చించడానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉందని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) ఛైర్మన్, విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో అన్నారు. ఇరు దేశాల నిఘా వ్యవస్థలు కలిసికట్టుగా పని చేస్తే, ఉగ్రవాదాన్ని తగ్గించే అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. పహల్గాం ఘన తర్వాత, ఉగ్రవాదులు, ఉగ్రవాద సంస్థలకు పాక్ సహకరిస్తున్నదని, ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరుతూ భారత ఎంపిలు వివిధ బృందాలుగా, వేరువేరు దేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. అదే తరహాలో భారత్ అన్ని రకాలుగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందన్నది ఆరోపిస్తూ, పాకిస్తాన్ ప్రభుత్వం కూడా ఎంపిల బృందాన్ని పంపింది. బిలావల్ నేతృత్వంలోని బృందం అమెరికా వెళ్లింది. అక్కడ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో బిలావల్ మీడియాతో మాట్లాడుతూ, ఉగ్రవాదంపై చర్చకు పాకిస్తాన్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని అన్నారు. భారత నిఘా సంస్థ ‘రా’, పాకిస్తాన్ నిఘా సంస్థ ‘ఐఎస్ఐ’ చర్చలు జరిపి, ఉగ్రవాద నిర్మూలనకు సంయుక్తంగా పని చేయాలని సూచించారు. ఒక ప్రశ్నపై స్పందిస్తూ, రెండు దేశాల మధ్య వివాదాల పరిష్కారం అనుకున్నంత సులభం కాదని అంటూనే, శాంతి స్థాపన జరగాలంటే చర్చలు అవసరమని పేర్కొన్నారు. భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణపై ఒప్పందం కుదరడానికి అంతర్జాతీయ సమాజం జోక్యమే కారణమని బిలావల్ అన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశంగ కార్యదర్శి మార్కో రూబియో నేతృత్వంలోని బృందం కీకల భూమిక పోషించినట్టు చెప్పారు. ఇదే విషయాన్ని పలు సందర్భాల్లో ట్రంప్ ప్రకటించుకోగా, అలాంటిదేమీ లేదని, ఎవరూ మధ్యవర్తిత్వం వహించలేదని భారత్ వాదిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అమెరికా మధ్యవర్తిత్వాన్ని బిలావల్ ధ్రువీకరించారు. అణ్వాయుధాలు కలిగిన రెండు దేశాల మధ్య ఘర్షణలు, యుద్ధ వాతావరణం మంచిది కాదని వ్యాఖ్యానించారు. ప్రతి ఉగ్రదాడిని పాకిస్తాన్‌తో ముడిపెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. అదే విధంగా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ, ఇది నీటిని యుద్ధానికి ఆయుధంగా మార్చుకునే ప్రయత్నమేనని విమర్శించారు. అంతర్జాతీయ సమాజం స్పందించాలని కోరారు.

# ముజిబుర్ ‘జాతిపిత’ టైటిల్ రద్దు!



**ఢాకా:** తూర్పు పాకిస్తాన్‌గా ఉన్న ప్రాంతం బంగ్లాదేశ్ పేరుతో కొత్త దేశంగా ఏర్పడడంలో కీలక పాత్ర పోషించిన షేక్ ముజిబుర్ రహమాన్‌కు ఉన్న ‘జాతిపిత’ టైటిల్ ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం తొలగించింది. మీడియా వార్తలను అనుసరించి, మహమ్మద్ యూనుస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం బుధవారం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పదవీత్యుతురాలై, ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి ముజిబుర్‌ను ‘బంగ్లాదేశ్ జాతిపిత’గా పేర్కొంటారు. కాగా, ఆ టైటిల్‌ను తొలగించిన ప్రభుత్వం, ‘స్వాతంత్ర సమరయోధుడు’ అనే పదానికి ఉన్న వివరణను సైతం సవరించింది. ఈ నిర్ణయాలకు అనుగుణంగా, అవసరమైన రాజ్యాంగ సవరణలు కూడా చేసింది. ఇప్పటికే బంగ్లాదేశ్ కరెన్సీపై ముజిబుర్ ఫొటోలను తొలగించింది. ఇప్పుడు జాతిపిత టైటిల్‌ను కూడా చెరిపేసింది. స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇస్తున్న ప్రత్యేక రాయితీలు, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం చివరికి షేక్ హసీనా పదవిని కోల్పోవాల్సిన పరిస్థితికి నెట్టడంతో, రాజకీయ గందరగోళానికి తెరదించుతూ యూనుస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిన విషయం విదితమే.

# సిఎం సిద్ధరామయ్య దిగ్భ్రాంతి
**(మొదటి పేజీ తరువాయి)**

చనిపోయారు. 33 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఊహించని రీతిలో అభిమానులు తరలి రావడంతో ఈ దురదృష్టకరమైన ఘటన జరిగింది. దాదాపు 3 లక్షల మంది జనం రావడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల నష్టపరిహారం చెల్లిస్తాం. గాయపడినవాళ్లకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తాం’ అని సిద్ధరామయ్య తెలిపారు. అంతేకాదు తొక్కిసలాటపై న్యాయ విచారణకు ఆయన ఆదేశించారు.

**అవును.. తప్పు మాదే**

అంతకుముందు ఈ ఘటనపై డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాట్లాడారు. 11 మంది అభిమానుల మృతికి కారణమైన ఈ విచారకరమైన సంఘటనకు తమదే బాధ్యత అని చెప్పారు. ‘అవును.. తప్పు మాదే. తొక్కిసలాట జరిగినందుకు మమ్మల్ని క్షమించండి. ఊహించని రీతిలో అభిమానులు రావడంతో పోలీసులు వారిని అదుపు చేయలేకపోయారు’ అంటూ మీడియాకు వెల్లడించారు.

# ప్రభుత్వ బాధ్యత
**(మొదటి పేజీ తరువాయి)**

సబ్ కమిటీ సభ్యులు మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తదితరులు ఉద్యోగ సంఘాల జెఎసి ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రి సభ్య కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి, ఒక నివేదికను రూపొందించి క్యాబినెట్‌కు నివేదిస్తామని, ఉద్యోగుల సమస్యలకు పరిష్కారాన్ని కనుగొంటామని భట్టి విక్రమార్క వివరించారు. ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజాప్రభుత్వం ఉన్నదని, వనరులను సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నామని, ఉద్యోగుల సంక్షేమానికి ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే తాము పలు మార్లు సమావేశాలను నిర్వహించామని వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ ప్రభుత్వ బాధ్యత అని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలని సిఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీ,అధికారుల కమిటీని నియమించారని, ఉద్యోగుల సమస్యలపై అందరితో చర్చించి ,సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రుల కమిటీకి సిఎం సూచించారని భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలు మార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చెల్లించలేకపోయామని, ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారాన్ని చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని ఉద్యోగ సంఘాలకు వివరించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందన్నారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు,ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నింటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సిన అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని చెప్పారు. ఒక వైపు ప్రజలకు, మరో వైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో తాము సమావేశమయ్యామని భట్టి తెలిపారు.

**గత పదేళ్ల పాలనతోనే ఆర్థిక ఇబ్బందులు**

గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని, అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలని,వారి సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే తమ ప్రభుత్వం రాగానే మొదటి తేదీన జీతాలు చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలను పెద్ద సంఖ్యలో తీసుకొచ్చామని, విజయ వంతంగా అమలు చేస్తున్నామని భట్టి వివరించారు.ప్రభుత్వ ఆదాయానికి, ఖర్చులకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకునే ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్‌లో పలుమార్లు చర్చించుకున్నామని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని భట్టి స్పష్టం చేశారు. ఈ సమావేశం లో త్రి సభ్య కమిటీ సభ్యులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

# దశల్లో కులగణన
**(మొదటి పేజీ తరువాయి)**

వెలువడింది. మన దేశంలో చివరిసారిగా 2011 లో జనగణన జరిగింది. 2010లో రూపొందించి న ఇళ్ల జాబితా ప్రకారం 2011 తొలినాళ్లలో జనగణనను నిర్వహించారు. 2011లో జరిగిన జనగణన ప్రకారం మన దేశ జనాభా 121 కోట్లకుపైనే. జనాభా 17.7 శాతం మేర పెరిగిందని అప్పట్లో గుర్తించారు. 2021లోనూ జనగణన నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. 2020 ఏప్రిల్ నుంచి స మాచార సేకరణ ప్రక్రియను ప్రారంభించాలని భా వించారు. అయితే కరోనా మహమ్మారి వ్యాప్తి, లాక్‌డౌన్ల నేపథ్యంలో ఆ ప్రక్రియను వాయిదా వేశారు.

**లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన**

2027లో జనగణన ప్రక్రియ పూర్తయ్యాక ఆ సమాచారం ఆధారంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేసే అవకాశం ఉంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను కొత్త జనసంఖ్యకు అనుగుణంగా అప్‌డేట్ చేస్తారు. దీంతో వివిధ రాష్ట్రాల్లోని లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యలోనూ మార్పు రానుంది. రాజ్యాంగం ప్రకారం ప్రతీ జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. కానీ 1976 నుంచి ఈ ప్రక్రియను ఆపేశారు. దీనికి కారణం అప్పట్లో భారత ప్రభుత్వం జనాభా నియంత్రణను ప్రోత్సహించాలని భావించింది. అధిక జనన రేటు కలిగిన రాష్ట్రాలు ఎక్కువగా ఉత్తరాదిలో ఉన్నాయి. జనాభాను నియంత్రణలో ఉంచిన దక్షిణాది రాష్ట్రాల కంటే ఉత్తరాది రాష్ట్రాలు ఎక్కువ లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను పొందకుండా నిరోధించాలని నాటి కేంద్ర సర్కారు కోరుకుంది.

# విషాదం
**(మొదటి పేజీ తరువాయి)**

మొదలయ్యాయి. తొక్కిసలాట దుర్ఘటనలో తొలుత తీవ్రంగా గాయపడ్డ ముగ్గురిని బౌరింగ్ హాస్పిటల్‌కు తరలించగా హాస్పిటల్‌కు చేరుకున్న వెంటనే వారు మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మరో నలుగురిని విట్టల్ మల్లయ్య రోడ్‌లోని వైదేహీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మరణించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ ఆసుపత్రులకు వెళ్లి బాధితులను పరామర్శించారు.తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ మరికొంతమందికి ఇతర అభిమానులు సిపిఆర్ నిర్వహించారు. స్టేడియం చుట్టూ ట్రాఫిక్ స్తంభించిపోవడంతో బాధితులను చికిత్స కోసం హాస్పిటళ్లకు తరలించేందుకు పోలీసులు అష్టకష్టాలు పడ్డారు. కొంతమందిని పోలీసులు వారి వాహనాలు, అంబులెన్స్‌లలో సమీపంలోని ప్రైవేట్ హాస్పిటల్స్‌కు హుటాహుటిన తరలించారు. బౌరింగ్ హాస్పిటల్ వర్గాలు మాట్లాడుతూ డజన్ల సంఖ్యలో క్షతగాత్రులను చికిత్సకోసం హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. వారిని లెక్కపెట్టలేని రీతిలో గాయపడ్డవారు చికిత్స కోసం రావడం మొదలైంది. పలువురిని స్టేడియం సమీపంలోని వైదేహీ హాస్పిటల్‌కు కూడా తీసుకెళ్లారు.

మంగళవారం రాత్రి ఆర్‌సిబి బృందం ఐపిఎల్ ట్రోఫీని తీసుకుంటున్న సమయంలో కొందరు గుర్తు తెలియనివ్యక్తులు ఒక యువకుడిపై దాడి చేశారు. దుండగులు బాధితుడి గొంతు నులిమారు. అయితే బాధితుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.ఈ సంఘటన పీన్యాలో జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు కొందరు ఒక వ్యక్తి వీడియోపై దాడిచేశారు. ఆర్‌సిబి విజయోత్సవాలు జరుగుతున్న జలహళ్లిలోని ఒక బార్‌వద్దకు వెళ్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. దుండగులు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండానే దాడిచేశారని బాధితుడు చెప్పాడు. కాగా ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఆర్‌సిబి విజేతలకు సత్కారం కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఈ సంఘటన కారణంగా పోలీసులు, సంబంధిత అధికారలు చిన్నస్వామి స్టేడియం వైపు వెళ్లే మెట్రో, ఇతర వాహనాలను నిలిపివేశారు.

# మంత్రివర్గ సమావేశం
**(మొదటి పేజీ తరువాయి)**


తదితర అంశాలపై మంత్రివర్గ సమావేశం చర్చించనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇటీవల వాయిదా పడిన రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు పత్రాల పంపిణీపై మంత్రివర్గం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఉద్యోగులు, రైతులు కూడా తమ పట్ల సానుకూల నిర్ణయాలు ఉంటాయని ఆశలు పెట్టుకున్నారు.

# ‘ఆర్‌ఎన్’ విగ్రహం
**(మొదటి పేజీ తరువాయి)**

పరిస్థితులకు అనుగుణంగా మలుచుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రావి నారాయణరెడ్డి రజకార్లకు వ్యతిరేకంగా, పేద ప్రజల పక్కన నిలబడి సాయుధ పోరాటం ఆధ్యుడిగా ఉద్యమం సాగించిన ఆయన సహాసాన్ని కేవలం నల్లగొండ జిల్లా మాత్రమే కాదని,దేశం మొత్తం మరిచిపోదని అన్నారు. యువతకు అవకాశం కల్పించాలని తద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందని భావించి 60 ఏళ్లకే ప్రత్యేక్ష రాజకీయలను నుంచి నిష్క్రమించారని, కొంత ఆలస్యమైనా ఆయన సూర్తితోనే తాను కూడా ప్రత్యేక్ష రాజకీయాలను నుంచి తప్పుకున్నానని జానారెడ్డి తెలిపారు.




కె.నారాయణ మాట్లాడుతూ నాడు తెలంగాణ రైతాంగ పోరాటంతో కమ్యూనిస్టులు నిజాం రాజు పీఠం అణిచి, తరమి వేస్తున్న చివరి సమయానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పోలీసు యాక్షన్ పేరుతో హైదరాబాద్ సంస్థానాన్ని స్వాధీనం చేసుకున్నదని, హైదరాబాద్ విలీన విజయం కమ్యూనిస్టులదేనని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు తల కిందుల తపస్సు చేసినా కమ్యూనిజాన్ని ఆపలేరని అన్నారు. మావోయిస్టులను భౌతికంగా నిర్మూలించగలరోమో గాని ఆ సిద్దంతాన్ని ఆపడం వారి తరం కాదన్నారు. ఎంతో ముందు చూపు ఉన్న రావి నారాయణరెడ్డి 90 ఏళ్ల క్రితమే దళితులకు పాఠశాలలు ఏర్పాటు చేసి,వారిని ఊరి బయట నుంచి ఊరి లోపలికి తీసుకొస్తే, నేటి బిజెపి ప్రభుత్వం వారిని తిరిగి ఊరి బయటకు పంపిస్తూ , నయా సనాతన ధర్మం అంటున్నారని మండిపడ్డారు.



కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలన్ని తిరిగి ఏకం కావాలని మరోసారి కోరారు. నాటి కమ్యూనిస్టుల నాయకులు అందించిన వారసత్వాన్ని అందిపుచ్చుకుని, వారి అడుగు జాడల్లో నడుస్తుండడంతోనే కమ్యూనిస్టు పార్టీ 100ఏళుగ్లా సజీవంగా ఉందన్నారు. అయితే కమ్యూనిస్టులు చీలి పోవడంతో సిపిఐగా అనుకున్న లక్ష్యాన్ని సాధించకలేకపోతున్నామన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రభావంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చాల తెలివైనవాడని, ఆయన కమ్యూనిస్టులను గౌరవించరని, కానీ కెసిఆర్‌కు అవసరం వచ్చినప్పుడు మాత్రం కమ్యూనిజాన్ని హైజాక్ చేస్తారని చెప్పారు. కమ్యూనిస్టులను అణిచివేయడంలో అన్ని పార్టీలు ఎవరీ పాత్రను వారు పోషించారన్నారు. గొప్ప మానవతా వాది, విశ్లేషకుడైన రావి నారాయణరెడ్డి అప్పుడు జరుగుతున్న పరిణామాలను గమనంలోకి తీసుకుని సాయుధ పోరాటం విరమణకు పిలునిచ్చారన్నారు. ఈ గొప్ప నాయకుడి విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల మ్యూజియంను ఏర్పాటు చేయాలని కూనంనేని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఏక కాలంలో సామాజిక, ఆర్థిక సమానత్వం, రాజకీయస్వేచ్ఛ కోసం సాగించిన సాయుధ పోరాటం వల్ల నిజాం గద్దే దిగినప్పటికీ,ఆ తర్వాత మాత్రం జరిగిన పరిణామాలు ఆశించినట్టుగా ముందుకు సాగలేదని చెప్పారు. సాయుధ పోరాట విమరణ తర్వాత రావినారాయణ రెడ్డి ప్రభుత్వంతో చర్చలు జరిపి, సామాజిక, ఆర్థిక మార్పులకు పూనుకోవాలని ఆయన చేసిన ప్రతిపాదన ముందుకు సాగితే ,ఈ రోజు పరిస్థితులు ఏలా ఉండేవనేది ఊహాకు అందని విషయమని చెప్పారు. ఒకవేళా చర్చల ద్వారా హైదరాబాద్ విలీనం జరిగి ఉంటే,పరిస్థితులు ఇంకో విధంగానైన ఉండేదని, కానీ అటు ఇటు కాకుండా ఒక వక్రగతిలోనే హైదరాబాద్ విలీనం జరిగిందని, తద్వారా జరిగిన పరిమాణాలు ఆ తర్వాత సమాజంపై కూడా చాల ప్రభావం చూపిందన్నారు. తెలంగాణలో ఏ ఉద్యమం జరిగిన ఏక కాలంలో సామాజిక, ఆర్థిక , రాజకీయ సమానత్వాన్ని కోరుకున్నాయని,అవే ప్రజాస్వామ్యానికి పరిపుష్టత చేకూర్చగలుతాయన్నారు. ఆలాంటి ఉద్యమాలను నడిపి నాయకులు చరిత్ర అందరికి తెలియాల్సిన అవసరముందని , ఇందకు వారి చరిత్రతో కూడిన చిన్న చిన్న పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సీనిమా హిరో, హిరోయిన్ల బయోపిక్ వస్తున్నాయని, రావి నారాయణరెడ్డి లాంటి మహాయోధుల బయో ఫిక్‌లు రావాల్సిన అవసరముందని, తద్వారా యువతకు స్ఫూర్తి దాయకంగా ఉంటుందని తెలిపారు.




బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథ సారధి రావి నారాయణ రెడ్డి సూర్పితోనే ఆయన పేరు మీద ఉన్న ఇదే ఆడిటోరియం నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి అంకురార్పణ జరిగిందని, రాష్ట్ర ఏర్పాటు ఆ లక్ష్యాన్ని సాధించామని చెప్పారు. సమాజం ముందుకు వెళ్లే సందర్భంలో అనేక మార్పులు సహజమని, పరిస్థితులకు అనుకూలంగా శాస్త్రీయ దృకత్పదంతో ముందుకు సాగాలని సూచించారు. మతోన్మాద శక్తులు విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో 140 కోట్ల మంది జనాభా ఉంటే అందులో 75 కోట్లమంది 25 ఏళ్ల లోపు యువతే ఉన్నారని, వారంతా ఏమి తెలియని వయస్సువారు అని అన్నారు. అలాంటి వారికి మార్గదర్శకం చూపడమే రావి నారాయణరెడ్డి లాంటి మహానాయకుల నిజమైన నివాళి అవుతుందని సూచించారు. నిజాం కాలంలో ఆంధ్ర, తెలంగాణ అని ప్రజల మధ్య బేధాలు లేవని, కాని ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాతే ఈ ప్రాంత సమాగ్రాభివృద్ధికి నోచుకోకపోవడం వల్లే వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. నాడు నిజం ప్రజలను పీడించి ఆ సోమ్ముతో నిర్మించిన భవనాలను చూసి సిఎం అయిన తర్వాత కెసిఆర్ నిజాంను కీర్తించిన విషయాన్ని గుర్తు చేశారు. రావి నారాయణరెడ్డి 60 ఏళ్ల తర్వాత అలిగి కూర్చోలేదని, రాజకీయంగా కొత్త తరం రావాలని ప్రకటించి దానిని ఆచరించారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో సాయుధ పోరాటం అసాధ్యమని, ఆత్మ విమర్శ లేని కమ్యూనిస్టు ఉద్యమం లేదని, దీనిని మావోయిస్టులు గ్రహించాలని సూచించారు. నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ సమయంలో జరిగిన నరమేధమే ఇప్పుడు కొనసాగుతోందన్నారు. కమ్యూనిస్టు పార్టీలు, కమ్యూనిస్టు శ్రేయోభిలాషులు, దేశ ప్రజల ప్రయోజనాన్ని కాంక్షించే వారందరూ దీనిపై ఆలోచించాలని కోరారు.



ట్రస్ట్ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఎవరూ అంగీకరించి నా, అంగీకరించక పోయినా హైదరాబాద్ సంస్థానం విమోచన ఉద్యమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన యోధనా యోధు లు రావి నారాయణరెడ్డి, మగ్దూం మోయినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డిల పిలుపుతోనే తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి రగిలించి, నైజంను గద్దె దించిందని అన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి సందేశం



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారథి, స్వాతంత్ర్య సమర యోధులు రావి నారాయణరెడ్డి 118వ జయంతి సందర్భంగా సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం తన సందేశాన్ని పంపించారు. ఆ సందేశాన్ని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి సభలో చదివి వినించారు. నిజాం నిరంకుశ కౄర పాలనను అంతమొదించేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథ సారథి రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియనుద్దీన్, బద్దం ఎల్లారెడ్డిలు ఇచ్చిన పిలుపు దవణంలా వ్యాపించి, తెలంగాణ నలుమూలాల అంటుకుందని వివరించారు. ఆనాటి చరిత్ర పోరాటం నేటి యువతరానికి ఉత్తేజం కలిగించాలన్నారు. వెట్టి చాకిరి రద్దయిందన్నారు. భూ కేంద్రీకరణ బద్దలైందని,కానీ పేదలకు భూమి దక్కలేదని,ఈ లక్ష్యం అసంపూర్తిగా ఉన్నదని, దీనిని సాధించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దామని సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు.




# జనరల్
STATE & REGIONAL NEWS

### నేడు జరిగే కేబినెట్ సమావేశంలో..
## ఆర్‌టిసి కార్మిక సమస్యలపై చర్చించాలి
రవాణా శాఖ మంత్రికి టిజెఎస్ ఆర్‌టిసి జెఏసి విజ్ఞప్తి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నేడు జరిగే కేబినెట్ సమావేశంలో ఆర్‌టిసి కార్మికుల సమస్యలపై చర్చించి, పరిష్కరించేందుకు కృషి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టిజెఎస్ ఆర్‌టిసి జెఏసి చైర్మన్ ఈదురు వెంకన్న, కో చైర్మన్ కె.హనుమంతు ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి కోరారు. ఇందులో ప్రధానంగా చట్ట వ్యతిరేకంగా నియమించిన వెల్ఫేర్ కమిటీలను రద్దు చేయాలని, యూనియన్‌లపై ఆంక్షలను ఎత్తివేయాలన్నారు. కారుణ్య నియామకాలను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి, ఆర్‌టిసికి ఇవ్వాలన్నారు. అన్ని కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయాలన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న జాబ్‌సెక్యూరిటీ గైడ్‌లైన్స్ సర్క్యులర్ 1/2019ను తెలంగాణ ఆర్‌టిసిలో కూడా అమలు చేయాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వము,
రెవెన్యూ (భూ సేకరణ)శాఖ
ఫారం-6, (ప్రాథమిక ప్రకటన)
(తెలంగాణ సవరణ చట్టం 2016 లోని చాప్టర్ III ఎ లోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 33/2025/ . తేది: 30.05.2025
జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. G/2503/2025. తేది: 28.05.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA), యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. A/35/2025, తేది: 27.05.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కాంచనపల్లి గ్రామములో విస్తీర్ణం **ఎ.9-04 ½ గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108 I&CAD (LA.R&R/A2) Department, Dt:31.10.2017 ద్వారా బునాదిగాని కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం- 2013 లోని చాప్టర్-11 (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్ - III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

ఇట్టి ప్రాజెక్టు పునరావాసం మరియు పునరుపాధి కల్పనకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యదాద్రి భువనగిరి గారిని కార్యనిర్వాహకునిగా (అడ్మినిస్ట్రేటర్ గా) నియమించనైనది.

కావున, పైన తెలిపిన బునాదిగాని కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం కాంచనపల్లి గ్రామములో విస్తీర్ణం **ఎ.9-04 ½ గుంటల** భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా : యాదాద్రి భువనగిరి మండలం : వలిగొండ గ్రామం : కాంచనపల్లి

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | [illegible] |
|---|---|---|---|---|
| 177 ఖుష్కీ / పట్టా 0.19.5 | వట్టిపల్లి బుచ్చమ్మ భర్త యాదయ్య | వట్టిపల్లి బుచ్చమ్మ భర్త యాదయ్య | 0-19.5 | - |
| 176 ఖుష్కి /చౌతా ఇనామ్ 0.13 | పాల్వంచ దుర్గయ్య తండ్రిగున్నయ్య | పాల్వంచ దుర్గయ్య తండ్రిగున్నయ్య | 0.0650 | - |
| | పాల్వంచ సత్తయ్య తండ్రి గున్నయ్య | పాల్వంచ సత్తయ్య తండ్రి గున్నయ్య | 0.0650 | - |
| 176 ఖుష్కి /పట్టా 0.06 | పాల్వంచ ఆంజనేయులు తండ్రి గున్నయ్య | పాల్వంచ ఆంజనేయులు తండ్రి గున్నయ్య | 0.06 | - |
| 176 ఖుష్కి /చౌతా ఇనామ్ 0.06 | పాల్వంచ కిషన్ తండ్రి గున్నయ్య | పాల్వంచ కిషన్ తండ్రి గున్నయ్య | 0.06 | - |
| 170 ఖుష్కి / పట్టా 0.12.5 | వట్టిపల్లి యాదయ్య తండ్రి నర్సయ్య | వట్టిపల్లి యాదయ్య తండ్రి నర్సయ్య | 0-12.5 | - |
| 169 ఖుష్కీ / పట్టా 0.25.5 | కొలిచెలిమి మీనయ్య తండ్రి రోశయ్య | కొలిచెలిమి మీనయ్య తండ్రి రోశయ్య | 0.0650 | - |
| | కొలిచెలిమి మల్లేశం తండ్రి అబ్బయ్య | కొలిచెలిమి మల్లయ్య తండ్రి చిన అబ్బయ్య | 0.10 | - |
| | కొలిచెలిమి జంగయ్య తండ్రి లింగయ్య | కొలిచెలిమి జంగయ్య తండ్రి లింగయ్య | 0.0450 | - |
| | కొలిచెలిమి మల్లమ్మ భర్త యాదగిరి | కొలిచెలిమి యాదయ్య తండ్రి నర్సయ్య | 0.0450 | - |
| 171 ఖుష్కి / పట్టా 0.03.5 | జక్క శ్రీకాంత్ రెడ్డి తండ్రి జక్క రఘుపతి రెడ్డి | జక్క శ్రీకాంత్ రెడ్డి తండ్రి జక్క రఘుపతి రెడ్డి | 0.02 | - |
| | జక్క చెన్న క్రిష్ణా రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి | జక్క చెన్న క్రిష్ణా రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి | 0.01 ½ | - |
| 168 ఖుష్కి / పట్టా 0.22 | జక్క మహేందర్ రెడ్డి తండ్రి యాదవ రెడ్డి | జక్క మహేందర్ రెడ్డి తండ్రియాదవ రెడ్డి | 0-22 | - |
| | జక్క సుధాకర్ రెడ్డి తండ్రి యాదవ రెడ్డి | జక్క సుధాకర్ రెడ్డి తండ్రి యాదవ రెడ్డి | | |
| 211 ఖుష్కి / పట్టా 0.10 | నిమ్మరెడ్డి మాధవ రెడ్డి తండ్రి సత్తి రెడ్డి | నిమ్మరెడ్డి మాధవ రెడ్డి తండ్రి సత్తి రెడ్డి | 0.05 | - |
| | | బాటా | 0-00.5 | - |
| | పైళ్ళ భాస్కర్ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి | పైళ్ళ భాస్కర్ రెడ్డి తండ్రి సత్తి రెడ్డి | 0.0450 | - |
| 209 ఖుష్కి / పట్టా 0.17 | మామిడి రంగా రెడ్డి తండ్రి ముత్యం రెడ్డి | మామిడి రంగా రెడ్డి తండ్రి ముత్యం రెడ్డి | 0.17 | - |
| 208 ఖుష్కి / పట్టా 0.05.5 | మోర అక్షయ తండ్రి లక్ష్మీ కాంత రెడ్డి | మోర అక్షయ తండ్రి లక్ష్మీ కాంత రెడ్డి | 0-05.5 | - |
| | మన్నెం కృష్ణ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి బల్లూరి ధనలక్ష్మి భర్త ధర్మ రెడ్డి మొర వర్షిణి తండ్రి లక్ష్మి కాంత్ రెడ్డి | మొర భారతమ్మ భర్త మంగా రెడ్డి మోర హర్షవర్ధన్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి | | |
| 199 ఖుష్కి / పట్టా 0.14 | మోర హర్ష వర్ధన్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | మోర అక్షయ తండ్రి లక్ష్మీ కాంత రెడ్డి | 0.14 | - |
| | మోర భారతమ్మ భర్త మంగా రెడ్డి | మోర భారతమ్మ భర్త మంగా రెడ్డి | | |
| 206 ఖుష్కి / పట్టా 0.07 | మోర భారతమ్మ భర్త మంగా రెడ్డి | మోర లక్ష్మీ కాంత రెడ్డి తండ్రి మంగా రెడ్డి | 0-03 | - |
| | మోర భారతమ్మ భర్త మంగా రెడ్డి | మోర వెంకట రెడ్డి తండ్రి మంగా రెడ్డి | | |
| | మోర భారతమ్మ భర్త మంగా రెడ్డి | మన్నెం రామ్ రెడ్డి తండ్రి వీరా రెడ్డి | 0-04 | - |
| 216 ఖుష్కి / పట్టా 0.17 | మన్నెం లచ్చిరెడ్డి తండ్రి వీరా రెడ్డి | మన్నెం లచ్చిరెడ్డి తండ్రి వీరా రెడ్డి | 0.07 | - |
| | | రోడ్ | 0-01 | - |
| | మన్నెం లచ్చిరెడ్డి తండ్రి వీరా రెడ్డి | మన్నెం పుష్ప భర్త రవీందర్ రెడ్డి | 0.03 | - |
| | పడమటి లావణ్య భర్త శ్రీనవాస్ రెడ్డి | పడమటి లావణ్య భర్త శ్రీనవాస్ రెడ్డి | 0.06 | - |
| 215 ఖుష్కి / పట్టా 0.22.5 | పడమటి శ్రీనవాస్ రెడ్డి తండ్రి దాన్ రెడ్డి | పడమటి శ్రీనవాస్ రెడ్డి తండ్రి దాన్ రెడ్డి | 0-05 | - |
| | బొమ్మిడి సుమంత్ రెడ్డి తండ్రి లక్ష్మీ కాంత రెడ్డి | మోర వర్షిణి తండ్రి లక్ష్మీ కాంత రెడ్డి | 0-17.5 | - |
| | బొమ్మిడి సుమంత్ రెడ్డి తండ్రి లక్ష్మీ కాంతరెడ్డి | మోర అక్షయ తండ్రి లక్ష్మీ కాంత రెడ్డి | | |
| 319 ఖుష్కీ / పెట్టా 0.38.5 | పెద్దింటి మధుసూదన్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | కొమిరెల్లి సంజన భర్త మాధవ రెడ్డి | 0.0750 | - |
| | పెద్దింటి దామోదర్ రెడ్డి తండ్రి చిన్న రాజ మల్లారెడ్డి | పెద్దింటి దామోదర్ రెడ్డి తండ్రి చిన్న రాజమల్లారెడ్డి | 0.11 | - |
| | పెద్దింటి కావ్య తండ్రి దామోదర్ రెడ్డి | పెద్దింటి జానమ్మ భర్త సత్తిరెడ్డి | 0.07 | - |
| | పెద్దింటి కావ్య తండ్రి దామోదర్ రెడ్డి | కొమిరెల్లి ఉమ భర్త బాలకృష్ణా రెడ్డి | 0.06 | - |
| | సోలిపురం లావణ్య భర్త శేకర్ రెడ్డి | సోలిపురం కిష్టమ్మ భర్త అంతి రెడ్డి | 0.0350 | - |
| | పెద్దింటి మధుసూదన్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | పెద్దిటి అంజిరెడ్డి తండ్రి పెద్ద మల్లారెడ్డి | 0.0350 | - |
| 331 ఖుష్కీ / పట్టా 0.17 | చిట్యాల ఎల్లమ్మ భర్త నరసయ్య | చిట్యాల ఎల్లమ్మ భర్త నరసయ్య | 0.17 | - |
| | చిట్యాల జంగయ్య తండ్రి పోచయ్య | చిట్యాల జంగయ్య తండ్రి పోచయ్య | | |
| 332 ఖుష్కీ / పెట్టా 0.19 | జక్క మహేందర్ రెడ్డి తండ్రి పద్మా రెడ్డి | జక్క మహేందర్ రెడ్డి తండ్రి పద్మా రెడ్డి | 0.16 | - |
| | | బాట | 0.0050 | - |
| | ఎడ్మ అనంత రెడ్డి తండ్రి వీరా రెడ్డి | ఎడ్మ నరసింహా రెడ్డి తండ్రి వీరా రెడ్డి | 0.0250 | - |
| 333 ఖుష్కి / పెట్టా 0.17.5 | ఎడ్మ నరసింహా రెడ్డి తండ్రి వీరా రెడ్డి | ఎడమ నరసింహా రెడ్డి తండ్రి వీరారెడ్డి | 0.09 | - |
| | వాకిటి లీనా భర్త జితేందర్ రెడ్డి | వాకిటి లీనా భర్త జితేందర్ రెడ్డి | 0.0850 | - |
| 334 ఖుష్కీ / పట్టా 0.17 | ఎడ్మ నరసింహా రెడ్డి తండ్రి వీరా రెడ్డి | ఎడ్మ నరసింహా రెడ్డి తండ్రి వీరారెడ్డి | 0.05 | - |
| | వాకిటి లీనా భర్త జితేందర్ రెడ్డి | వాకిటి లీనా భర్త జితేందర్ రెడ్డి | 0.07 | - |
| | | బాట | 0.0050 | - |
| | ఎడ్మ జంగా రెడ్డి తండ్రి వీరారెడ్డి | ఎడ్మ జగన్ మోహన్ రెడ్డి తండ్రి వీరా రెడ్డి | 0.0450 | - |
| 335 ఖుష్కి / పట్టా 0.19 | వాకిటి లీనా భర్త జితేందర్ రెడ్డి | ఎడ్మ వెంకట్ రెడ్డి తండ్రి వీరా రెడ్డి | 0.09 | - |
| | ఎడ్మ నరసింహా రెడ్డి తండ్రి వీరా రెడ్డి | ఎడ్మ మంగమ్మ భర్త వెంకట రెడ్డి | 0.10 | - |
| 357 ఖుష్కి / పట్టా 0.04 | | బాట | 0.0050 | - |
| | పెద్దింటి నర్సింహ్మా రెడ్డి తండ్రి రాజ వీరా రెడ్డి | పెద్దింటి సత్తి రెడ్డి తండ్రి రాజ వీరా రెడ్డి | 0.0350 | - |
| 322 ఖుష్కి /లావుణి పట్టా 0.07 | | బాట | 0.0050 | - |
| | కొమిరెల్లి ప్రేమలత భర్త బాల్ రెడ్డి | పెద్దింటి సత్తి రెడ్డి తండ్రి రాజవీరా రెడ్డి | 0.04 | - |
| | కొమిరెల్లి రమ భర్త బాలకృష్ణ రెడ్డి | పెద్దింటి అంజి రెడ్డి తండ్రి పెద్ద మల్లా రెడ్డి | 0.0250 | - |
| 321 ఖుష్కి పెట్టా 0.08.5 | పెద్దింటి సత్తిరెడ్డి తండ్రి రాజ వీరారెడ్డి | పెద్దింటి అంజి రెడ్డి తండ్రి పెద్ద మల్లా రెడ్డి | 0.02 | - |
| | పెద్దింటి జంగా రెడ్డి తండ్రి యాదిరెడ్డి | ఎంపాల జ్యోతి భర్త సుధాకర్ రెడ్డి | 0.0350 | - |
| | పెద్దింటి నర్సింహా రెడ్డి తండ్రి రాజవీర రెడ్డి | పెద్దింటి అంజి రెడ్డి తండ్రి పెద్ద మల్లారెడ్డి | 0.03 | - |
| 324 ఖుష్కి / పట్టా 0.08 | పెద్దింటి నరసింహా రెడ్డి తండ్రి రాజ వీరారెడ్డి | పెద్దింటి నరసింహా రెడ్డి తండ్రి రాజ వీరారెడ్డి | 0.04 | - |
| | పెద్దింటి మధుసూదన్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి | పెద్దింటి మధుసూదన్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి | 0.04 | - |
| 207 ఖుష్కి / పట్టా 0.08 | మన్నెం భాస్కర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | మన్నెం రాంరెడ్డి తండ్రి వీరా రెడ్డి | 0.02 | - |
| | మోర జంగా రెడ్డి తండ్రి మంగా రెడ్డి | మన్నెం పుష్ప భర్త రవీందర్ రెడ్డి | 0.02 | - |
| | మోర జంగా రెడ్డి తండ్రి మంగా రెడ్డి | పడమటి శ్రీనివాస్ రెడ్డి s/0 దాన్ రెడ్డి | 0.02 | - |
| | | రోడ్ | 0-02 | - |
| | | మొత్తం విస్తీర్ణం | 09-04.5 | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్నిపొందే హక్కు ( తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిభంధనలను అనుసరించి సంబధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియుప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/ తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి
DIPR RO NO.185/LA/PP/Advt/Pub/2025-26


# ఇంటింటికీ సిపిఐ ప్రచార కార్యక్రమాలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్‌లో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కమిటీ ఏర్పాటు

సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/దుండిగల్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్‌లోని (మహారాజ గార్డెన్)లో 2025, ఆగస్టు 1922 వరకు జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా షాపూర్‌నగర్ ఎఐటియుసి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశానికి సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏసి.బోస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఆతిథ్యం ఇచ్చిన సిపిఐ మేడ్చల్ జిల్లా సమితికి అభినందనలు తెలిపారు. కుత్బుల్లాపూర్‌లో జరగనున్న రాష్ట్ర మహాసభలకు జాతీయ నేతలు, అన్ని జిల్లాల నుండి దాదాపు 1000 మంది పార్టీ ప్రతినిధులు హాజరై, ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై, రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులపై, చర్చలు జరిపి తీర్మానాల రూపంలో భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదిక కానుందన్నారు. అందుకే రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రజల వద్దకు కరపత్రాలను పంచి, మహాసభల విజయవంతానికి హుండీ, ఆర్థిక సహాయ సహకారాలు తీసుకొని, ప్రజలను భాగస్వామ్యం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్‌ను ప్రకటించాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు. కాశ్మీర్ పహల్గాంలో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా దేశ రక్షణ కొరకు ఉన్నారని, కానీ దేశంలోని పౌరులు అమాయక ఆదివాసీలను హననం చేయడం అప్రజాస్వామికమన్నారు. యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెబుతున్న మాటలు వింటే, మన దేశ ప్రధాని నరేంద్రమోదీ ట్రంప్‌కు దేశాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టిన మోదీకి దేశ ప్రధానిగా కొనసాగే నైతికత లేదని వారు విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ, సిపిఐ సీనియర్ నేత పిజె.చంద్రశేఖర్, ఎఐటియుసి రాష్ట్ర సీనియర్ నేత మాట్లాడుతూ, రాష్ట్ర మహాసభల నిర్వహణ అంటే పార్టీ నూతనోత్తేజం, పార్టీ ఎదుగుదలకు తార్కాణం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు ఎండి.యూసుఫ్, సిపిఐ మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత పిజె.చంద్రశేఖర్, ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం.నర్సింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి.సాయిలుగౌడ్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఇ.ఉమామహేష్, సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు యేసురత్నం, జి.దామోదర్‌రెడ్డి, జె.లక్ష్మి, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మణ్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.స్వామి, హరినాథ్‌రావు, ఎస్.శంకర్ రావు, శంకర్, టి.శక్ష ప్రసాద్, కృష్ణ, సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు దశరథ్, సహదేవ్, శశిధర్ రెడ్డి, సల్మాన్ బేగ్, యాదయ్య, మాధవి పాల్గొన్నారు



# ఇందిరా భవన్‌లో మంత్రులతో ముఖాముఖి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయాంలో అప్పటి సిఎం కెసిఆర్ నీళ్లలా ప్రజాధనం దుర్వినియోగం చేశారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాళేశ్వరం బ్యారేజీల కుంగుబాటుపై జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణకు ఎవరినైనా పిలిచే అవకాశం ఉందన్నారు. ఎవరిని పిలవాలనేది కమిషన్ ఇష్టమన్నారు. ఇందిరాభవన్‌లో బుధవారం మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం తిరిగి ప్రారంభమైంది. కార్యక్రమంలో ఎఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజల నుంచి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. భూ పంచాయతీలు, సీనియర్ సిటిజన్ ఇష్యూస్, ఉద్యోగ అవకాశాలు, పార్టీలో పదవులు తదితర సమస్యలను మంత్రి ప్రజల నుంచి సావధానంగా వింటూ వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సాగు నీరు ఇస్తే సంతోషమేనని, కానీ నీళ్ళ మాదిరిగా తెలంగాణ ధనాన్ని దోచుకున్నారన్నారు. బిఆర్ ఎస్ పార్టీలో గొడవలు టీ కప్పులో తుఫాన్ లాంటివని, పార్టీ ఉనికి కోసం బిఆర్‌ఎస్ డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజకీయంగా దృష్టి మళ్ళించేందుకు బిఆర్‌ఎస్ ప్రయత్నం చేస్తున్నదన్నారు. కెటిఆర్, కవిత పంచాయతీ కాంగ్రెస్‌కు అవసరం లేదన్నారు. కవిత రాజకీయ ఉనికి కోసమే పోరాటం చేస్తున్నారని, వార్తల కోసమే లేఖలు రాశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ ఎస్ నేతలు పిల్లి శాపనార్థాలు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు.



# మహిళల విముక్తి, సమానత్వం, సాధికారితే లక్ష్యంగా

ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ సమరశీల పోరాటాలు : ప్రేమ్ పావని

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహిళల విముక్తి, సమానత్వం, సాధికారితే లక్ష్యంగా నిరంతరం సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్న ఘనచరిత్ర భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ)దేనని సీనియర్ నాయకురాలు ప్రేమ్‌పావని అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 71వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలను బుధవారం హైదరాబాద్‌లోని మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య పతాకాన్ని ప్రేమ్‌పావని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అరుణ అసఫాలి, రేణు చక్రవర్తి, అజారాబేగం, విమల ఫరుఖి, గీతాముఖర్జీ లాంటి మహిళా ఉద్యమ నేతల సారథ్యంలో ఏర్పడిన మహిళా సమాఖ్య బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, సనాతన భావాలకు నిరసనగా ఉద్యమించి అనేక విజయాలు సాధించిందని గుర్తుచేశారు. బాల్యవివాహాల రద్దు సతీసహగమన రద్దు, వరకట్న నిషేధ చట్టం, విద్యా హక్కు చట్టం, సమాన పనికి సమాన వేతన చట్టం, గృహహింస నిరోధక చట్టం తీసుకురావడంలో ఎనలేని కృషి చేసిందని చెప్పారు. ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలియజేసే హక్కు ఉంటుందని,ఈ హక్కును కాలరాస్తూ కేంద్ర, రాష్ట్ర పాలకులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఉద్యమకారులపై పెట్టిన కేసులు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, ఫైమీద, జె.లక్ష్మి పడాల నళిని మాట్లాడుతూ మిస్ వరల్డ్ 25 అందాల పోటీల్లో పాల్గొన్న సుందరీమణులపై జరిగిన అసభ్యకర విధానంపై న్యాయ విచారణ జరిపి దోషులను శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజ కృష్ణమూర్తి, జి.హైమావతి, మాధవి, ప్రమీల నర్సమ్మ, మహాలక్ష్మి , విజయలక్ష్మి పాల్గొన్నారు.

# హామీల అమలులో కేంద్రం విఫలం

పునర్విభజన హామీలపై పోరాడుతాం
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు
ముగిసిన సిపిఐ 4వ మహాసభలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పునర్విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చలేదు. వాటిపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ జనగామ జిల్లా నాల్గవ మహాసభల సందర్భంగా నర్మెట మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. వినాయక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మహాసభల ప్రాంగణంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ జెండావిష్కరణ చేశారు. అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి, పాతూరి సుగుణమ్మతో పాటు పలువురు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గుగులోతు సఖి, ఆది సాయన్న, మోతే శ్రీశైలం అధ్యక్షవర్గంగా వ్యవహరించగా తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో గత మూడు పర్యాయాలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. 2014 తెలంగాణ పునర్విభజన సందర్భంగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీ వంటి హామీలను సైతం పూర్తిగా నెరవేర్చలేదని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ మూలంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని, ఉత్తర, దక్షిణ భారతదేశానికి కూడలిగా ఉన్న ఖాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నుండి ఖాజీపేట వరకు ఇండస్ట్రీయల్ కారిడార్ ప్రకటించి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. అదేవిధంగా మినీ టెక్స్‌టైల్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్, పాడి పరిశ్రమ అభివృద్ధి వంటి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటన్నింటినీ పరిష్కరించి జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజల పార్టీగా సిపిఐ ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రైయివేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రైయివేట్ హాస్పటల్స్ దోపిడిని అరికట్టాలన్నారు. జిల్లాలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాల నివేదికను ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగాఆమోదించారు. మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆదిసాయన్న, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, జువారి రమేష్, పాతూరి రమేష్, జీడి ఎల్లయ్య, బోనగిరి కుమారస్వామి, నీలకనకయ్య, కామకూర యాకూబ్, మోటే శ్రీశైలం, గుగులోతు సఖి, ఎస్.రాజు పాల్గొన్నారు.

**ముగిసిన మహాసభలు :**
జనగామ జిల్లా మహాసభలు రెండు రోజుల పాటు నర్మెట మండల కేంద్రంలో జరగగా బుధవారం ముగిశాయి. శనివారం మహాసభల ప్రారంభం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బుధవారం ప్రతినిధుల సభ ప్రారంభం కాగా గుగులోతు సఖి, ఆది సాయన్న, మోటే శ్రీశైలం అధ్యక్షవర్గంగా ప్రిసీడియం సభ్యులుగా వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి నివేదిక ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్యలో పాల్గొని ఏకగ్రీవంగా ఆమోదించారు. సభలో పలు తీర్మానాలు చేశారు.

### సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శిగా సిహెచ్ రాజారెడ్డి



సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి ఎన్నికయ్యారు. రెండు రోజుల పాటు నర్మెట మండలంలో మహాసభలు జరగగా 25 మంది జిల్లా కమిటీ సభ్యులు, 9 మంది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా సిహెచ్ రాజారెడ్డి ఎన్నిక కాగా, సహాయ కార్యదర్శులుగా ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా ఉద్యమాలకు కేంద్రమన్నారు. వెనకబడిన జిల్లాగా ఉన్న జనగామను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తులోనూ అదే తరహాలో పోరాటాలు చేస్తామన్నారు. సిపిఐ నిర్వహించే పోరాటాలకు జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.

# రాజకీయ దురుద్దేశంతోనే కెసిఆర్‌కు నోటీసులు

ధర్నాచౌక్ వద్ద మహా ధర్నాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాజకీయ దురుద్దేశంతోనే కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎస్ఎల్ బిసి టన్నెల్ కూలిపోతే ఎన్‌డిఎస్ఎ ఏంచేస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని, ఈ విషయంలో కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కయ్యాయని మండిపడ్డారు. కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు, ధర్నాచౌక్ వద్ద బుధవారం మహా ధర్న జరిగింది. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాళేశ్వరం లేకపోతే 35 శాతం తెలంగాణ భూభాగం ఎడారిగా మారే ప్రమాదం ఉన్నదని, అందుకే తక్షణమే మేడిగడ్డ బ్యారేజీకి మరమత్తులు చేపట్టి, పొలాలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే 40 టిఎంసిలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు వస్తాయని వివరించారు. ఈ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఎపి ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడంలేదని ప్రశ్నించారు. తెలంగాణ నీళ్లను ఎపికి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయలేదని, గోదావరి పెన్నా అనుసంధానం పేరుతో నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని ఆమె డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎన్‌డిఎలో ఉండడంతోనే జలదోపిడి విషయంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, కేంద్ర మంత్రులు ప్రశ్నించడం లేదన్నారు. ఈ విషయంలో ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపాధ్యక్షులు దాస్యం విజయభాస్కర్, జాగృతి నాయకులు సంపత్ గౌడ్, మరిపెల్లిమాధవి, రాము యాదవ్, యుపిఎఫ్ కన్వీనర్ బొల్లా శివశంకర్, నాయకులు ఆలకుంట హరి,ఆర్ వి మహేందర్, కోల శ్రీనివాస్, నరహరి, విజయేంద్ర సాగర్, ఎ.దత్తాత్రేయ పాల్గొన్నారు.

### మహాధర్నాకు బిఆర్‌ఎస్ దూరం : ఒంటరైన కవిత..!

కెసిఆర్‌కు ‘కాళేశ్వరం కమిషన్ నోటీసులు’ జారీ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి చేపట్టిన ధర్నాకు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ హాజరుకాకుండా దూరంగా ఉన్నారు. కెసిఆర్‌కు నోటీసులు జారీ చేస్తే తెలంగాణ సమాజానికి నోటీసులు ఇచ్చినట్టేనని, నోటీసుల జారీకి నిరసనగా నిరసన కార్యక్రమాలను నిర్వహించలేదని కవిత అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించినప్పటికీ బిఆర్‌ఎస్ తరపున ఏ ఒక్కరూ రాలేదు. తెలంగాణ జాగృతి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని ప్రకటించిన తర్వాత కవిత చేపట్టిన మొదటి నిరసన ధర్నాకు ‘జన సమీకరణ’ చేపట్టడంలో జాగృతి కొంత వరకు సఫలీకృతం అయిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.


గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
చందానగర్ సర్కిల్-21, ఎస్ఎల్‌పి జోన్
NIT No. 06/EE/GHMC/DIV-21/2025-26 టెండర్ ప్రకటన (‘ఇ’ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా) తేదీ: 04.06.2025
నం. 06/EE/GFIMC/DIV-21/2025-26 (ఐటమ్ నం. 01 నుండి 06 వరకు) తేదీ: 04.06.2025 ప్రకారం టెండర్లను ‘ఇ’ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆహ్వానించడమైనది. (06) పనులకు అంచనా వ్యయం: రూ.15.32 లక్షలు. తేది: 05.06.2025న ఉదయం 11.00 గంటల నుండి ‘ఇ’ ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వెబ్‌సైట్‌లో బిడ్ల అమ్మకం తెరిచి ఉంటుంది. బిడ్ల సమర్పణకు చివరి తేదీ: 06.06.2025 ఉదయం 11.00 గంటలకు. బిడ్ల అమ్మకం సమర్పణ సమయానికి ఒక గంట ముందు ముగుస్తుంది. మరిన్ని వివరాలను https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, ఎస్ఎల్‌పి జోన్ :: జిహెచ్ఎంసి
DIPR R.O. No. : 3138-PP/CL/ADVT/1/2025-26, Date: 04-06-2025



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్
కొటేషన్ల ఆహ్వాన ప్రకటన
Roc No : కొటేషన్ నోటీసు నం.03/GWMC/National Flag/2025, తేదీ: 03.06.2025
**పని పేరు:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని భద్రకాళి కట్ట వద్ద జాతీయ జెండా నిర్వహణకు రేట్ల కోసం ప్రముఖ కాంట్రాక్టర్లు / ఏజెన్సీ నుండి సీల్డ్ కొటేషన్లను ఆహ్వానించడమైనది.
**పని యొక్క వివరణలు:** www.gwmc.gov.inలో అప్‌లోడ్ చేయబడిన పత్రంలో వివరించిన విధంగా.
**అర్హత:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని భద్రకాళి కట్ట వద్ద జాతీయ జెండా నిర్వహణకు రేట్ల కోసం ప్రముఖ ఏజెన్సీ / కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి.
**తేదీలు:** సీల్డ్ కొటేషన్లు పత్రం ప్రకారం నిర్దేశించిన ఫార్మాట్‌లో 12.06.2025న సాయంత్రం 4.30 గంటలకు లేదా అంతకు ముందు పోస్ట్ / హ్యాండ్ ద్వారా సంతకం చేయబడినవి చేరాలి.
**గమనిక:** తేదీ:04.06.2025 నుండి ఈ పత్రం జిడబ్ల్యుఎంసి వెబ్‌సైట్ అనగా www.gwmc.gov.inలో అందుబాటులో ఉండును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిడబ్ల్యుఎంసి.
DIPR R.O. No. : 3096-PP/CL/ADVT/1/2025-26, Date: 04-06-2025



తెలంగాణ ప్రభుత్వం
DPH & FW / SHTO కార్యాలయం, హైదరాబాద్.
RC నం. 152/SHTO/HYD/2024 తేది: 28.5.2025
ప్రభుత్వ వాహనాల అమ్మకానికి ఇ-వేలం టెండర్ ప్రకటన
DPH & FW/ SHTO నియంత్రణలో ఉన్న స్క్రాప్ వాహనాల కోసం RVSF కేంద్రాలు మరియు ఇతరుల నుండి కొటేషన్లు ఆహ్వానించడమైనది. ‘ఉన్న చోట ఉన్నది ఉన్నట్లుగానే’ ‘ఏది ఉందో అలాగే’ మరియు రికోర్స్ ప్రాతిపదిక లేదు. www.auction.telangana.gov.in వెబ్‌సైట్‌లో మరియు క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వీటిని ఆన్‌లైన్‌లో వేలం వేయబడుతోంది. ఇ-వేలం కోసం మొత్తం స్క్రాప్ వాహనాల సంఖ్య క్రింద ఇవ్వబడింది.
**1. తేలికపాటి మధ్యస్థ మోటారు వాహనాలు - 76**
**ఇ-వేలం షెడ్యూల్ క్రింద ఇవ్వబడిన విధముగా:**
**1.** నోటిఫికేషన్ తేదీ: 04.06 2025, **2.** సైట్లో తనిఖీ తేదీలు : 04.06.2025 వరకు 17.06.2025, **3.** KYC పత్రాలు మరియు ఇఎండి డిపాజిట్ రుజువుతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 20.06 2025, **4.** ఇ-వేలం తేదీ : 23.06.2025, **5.** బ్యాలెన్స్ డిపాజిట్ చివరి తేదీ: 28.06.2025, **6.** లాట్ల డెలివరీ: 30.06 2025 నుండి 10-07-2025 వరకు.

| క్ర. సం. | సైట్ యొక్క స్థానం & లాట్ నం | స్క్రాప్ వాహనాల సంఖ్య | వాహనాల తరగతి | మొత్తం లాట్లు | ప్రతి లాట్‌కి వాహనాలు |
|---|---|---|---|---|---|
| 1 | రాష్ట్ర ఆరోగ్య రవాణా సంస్థ హైదరాబాద్ (15) లాట్ | 75 | స్వరాజ్ మాజ్డా / ఐచర్ / టాటా సుమో, స్పెసియో / మారుతి / ఫోర్స్ / మహీంద్రా / బెడ్‌ఫోర్డ్ | 16 | 5 |
| 2 | లాట్ -16 ఇన్నోవా | 1 | | | |

ఏదైనా సమాచారం కోసం దయచేసి శ్రీ.బి.తిరుపయ్య SHTO, మొబైల్ నంబర్: 9848409847 మరియు సురేష్, ఐటీ మేనేజర్, మొబైల్ నంబర్: 9908556100 ను సంప్రదించండి.
సం/- డాక్టర్ బి. రవీందర్ నాయక్, MBBS, DCH డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్
DIPR R.O. No. : 3136-PP/CL/ADVT/1/2025-26, Date: 04-06-2025

ప్రజాపక్షం
గురువారం, 05 జూన్

# అభివృద్ధి నిర్వచనం ఏమిటి?

మన దేశం అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నదని, ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటున్నదని కేంద్ర ప్రభుత్వం పదేపదే చెప్పుకోవడం కేవలం ఆత్మస్తుతి మాత్రమే. అభివృద్ధికి సరైన నిర్వచనం లేని ప్రకటనల్లో అర్థం ఏముంది? ఒకప్పుడు వజ్ర వైఢూర్యాలు... బంగారం, వెండి నిల్వల ఆధారంగా ఒక దేశ అభివృద్ధిని, ఘనతను లెక్కించేవారు. ప్రజలతో ప్రమేయంగానీ, వాస్తవ పరిస్థితులతో సంబంధంగానీ లేని ఊహాలోకాన్ని సృష్టించేవారు. ఈ విధానాన్ని తప్పుపట్టిన ఆడమ్ స్మిత్, మూలధన నిల్వల మొత్తాన్ని ప్రామాణికంగా పేర్కొన్నాడు. కానీ, అక్కడ కూడా ప్రజల ఉనికి లేదు. వారి కష్ట సుఖాల ప్రస్తావన లేదు. ఒక రాజ్యంలో సంపద ఎంత ఉంది? అనే విషయం కంటే, ప్రజల జీవన ప్రమాణం ఏ విధంగా ఉంది అనేది కీలకం. కొద్దిమంది వ్యక్తులు, సంస్థల చేతిలో కేంద్రీకృతమైన సంపదను, ప్రజలందరికీ వర్తింప చేసి, గణాంకాలను ఘనంగా ప్రకటించడం అభివృద్ధి అనిపించుకోదు. ప్రజలకంటే దేశం ఉన్నతమైనదన్న అభిప్రాయాన్ని నరనరాల్లోకి ఇంకింప చేసిన రాజాధిపతులు, పాలకులు శతాబ్దాలుగా తప్పుడు లెక్కల గంతలు కడుతునే ఉన్నారు. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)... దాని ఆధారంగా తలసరి ఆదాయాన్ని గణించి, గణాంకాల జిమ్మిక్కులతో కాలం గడిపేస్తునే ఉన్నారు. జరిగిన అభివృద్ధి... పెరిగిన సంపదల వికేంద్రీకరణ కనిపించదు. దేశ ప్రజల నిజ పరిస్థితులపై పట్టింపు ఉండదు. కార్పొరేట్ కంపెనీలకు గుత్తాధిపత్య ప్రయోజనాలు కట్టబెట్టడాన్ని 'జాతీయ ప్రయోజనం'గా అభివర్ణించే దుర్మార్గపు పోకడలే నేడు రాజ్య విధానాలయ్యాయి. ప్రజా ప్రయోజనాలను ప్రోత్సహించాల్సిన కేంద్రం, అందుకు భిన్నంగా 'రాజ్య క్షేమం' అనే సెంటిమెంటును ముందుకునెట్టి ఆటలాడుతున్నది. ఆర్థిక పరిభాషలో 'అభివృద్ధి' పదానికి ఉన్న వాస్తవ అర్థాన్ని మరుగు పరచి, జిడిపి స్థాయిని దేశ శ్రేయస్సు సూచికగా మోదీ సర్కారు చేస్తున్న హడావుడికి నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటనే నిదర్శనం. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, జిడిపి పరిమాణం పరంగా జపాన్‌ను అధిగమించి, ఇప్పుడు 4 ట్రిలియన్ డాలర్లను దాటిందనేది ఆ ప్రకటన సారాంశం. జపాన్ కంటే మన దేశం విస్తీర్ణంలో 9.8 రెట్లు, జనాభాలో 11.6 నుంచి 12 రెట్లు పెద్దదనే వాస్తవాన్ని సుబ్రహ్మణ్యం ప్రస్తావించలేదు. భారతదేశం త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల జిడిపిని సాధిస్తుందని కొంతకాలం క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను పునరుద్ఘాటించడంలో అర్థం ఏమిటో? అభివృద్ధి అనే పదాన్ని కేవలం జిడిపికి ఆపాదించి, గణాంకాల గారడీతో పూర్తిగా తప్పుడు సమాచారాన్ని ఇవ్వడాన్ని మించిన దిగజారుడుతనం వేరే ఏముంటుంది? ఎప్పుడో కాలం చెల్లిన మాల్తస్ జనాభా సిద్ధాంతానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్తగా జీవంపోయడానికి ప్రయత్నిస్తున్నది. పాత దృక్పథమే నిజమని ప్రజలను నమ్మించడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నది. దేశాన్ని శర వేగంగా తిరోగమనంలో తీసుకెళుతున్నది. జిడిపి ఆధారంగా దేశ అభివృద్ధిని, ప్రజల శ్రేయస్సును కొలవడంలో హేతుబద్ధత లేదు. ఇది ప్రజాస్వామ్య సమాజానికి అన్వయించదు. ప్రజాస్వామ్యంలో ప్రజల జీవన పరిస్థితులు ముఖ్యం. ఈ పరిస్థితులు ఎంతవరకు మెరుగుపడుతున్నాయనే విషయం ఆధారంగానే పురోగతిని కొలవాలి. అప్పుడే దేశ నిజమైన అభివృద్ధి తెలుస్తుంది. అంతేగానీ, జపాన్‌ను జిడిపిలో అధిగమించిన దేశంగా భుజకీర్తులు తగిలించుకోవడం వల్ల కేంద్రానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప, ప్రజలకు ఒరిగేది శూన్యం. ప్రజలు లేకుండా దేశాన్ని ప్రస్తావించడం... జాతీయోత్పత్తిని అభివృద్ధికి గీటురాయిగా పేర్కోవడం ఆత్మవంచ. ఇలాంటి గణాంకాలు... జిడిపి పెరుగుదల లెక్కలతో ప్రజల జీవనస్థితికి ఎలాంటి సంబంధం లేదు. నిరంకుశపాలనలోకి దేశాన్ని నెట్టడం తప్ప 'అభివృద్ధి ప్రకటన'లతో మోదీ ప్రభుత్వం చేస్తున్నది ఏమీ లేదు.

# జపాన్‌తో పోల్చుకుంటే మనమెక్కడ?


సిఆర్ సుకుమార్

ఇటీవల కాలంలో భారత్, జపాన్ దేశాలు ప్రపంచ వార్తల్లో నిలిచాయి. 4.187 ట్రిలియన్ల డాలర్ల జిడిపితో ప్రపంచంలో నాలుగవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్‌ను అధిగమించి భారతదేశం ఒక అద్భుతమైన ఘనతను సాధించింది. జపాన్ జిడిపి4.186 ట్రిలియన్ల డాలర్లుగా ఉంది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం, జపాన్ రెండు ఆకర్షణీయమైన, విరుద్ధమైన ఆర్థిక కథనాలను సూచిస్తున్నాయి. ఒకటి వేగంగా అభివృద్ధి చెందుతున్న, అధిక జనాభా కలిగిన యువ జనాభాతో అభివృద్ధి చెందుతున్న మార్కెట్ కాగా, మరొకటి జనాభా సమస్యలతో సతమతమవుతున్న పరిణతి చెందిన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ. ఈ రెండు ఆర్థిక వ్యవస్థల కథ వాటి ప్రత్యేక బలాలు, సవాళ్ల, భవిష్యత్తు మార్గాలను ఎలుగెత్తి చూపిస్తున్నాయి.

తరచుగా 'ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ'గా కీర్తించబడే భారతదేశం అద్భుతమైన ప్రయాణం సాగిస్తున్నది. జపాన్‌ను అధిగమించడం అనేది యువ జనాభా, వృద్ధి చెందుతున్న టెక్నాలజీ, తయారీ రంగాలు, భారీ మౌలిక సదుపాయాల కార్యక్రమాలతో ప్రపంచ ఆర్థిక శక్తిగా దాని ఆరోహణను సూచిస్తుంది.

అయినప్పటికీ, బెంగళూరులోని టెక్ కార్మికుల నుండి బీహార్‌లోని రైతుల వరకు లక్షలాది మంది భారతీయులను ఈ వార్త ఒక లోతైన ప్రశ్న నుంచి దాచేస్తుంది: ఈ వృద్ధి రోజువారీ జీవితంలోకి ఎలా మారుతుంది? ఉన్నత జీవన ప్రమాణాలు, సమాన సంపద పంపిణీ, సమర్థవంతమైన సమాజానికి ప్రసిద్ధి చెందిన జపాన్‌తో ఇది ఎలా పోల్చబడుతుంది?

ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఆర్థిక ఆరోహణ జాతికి గర్వకారణం. అయినప్పటికీ, ఈ వార్త వెనుక ఒక ఇబ్బందికరమైన వాస్తవం ఉంది: ఇటీవలి నివేదికల ప్రకారం, ఒక శాతం భారతీయులు దేశ సంపదలో దాదాపు 40 శాతం నియంత్రిస్తున్నారు. ఈ విపరీతమైన సంపద కేంద్రీకరణ ధనవంతులు, పేదల మధ్య అంతరం ఆందోళనకరంగా పెరుగుతుండటాన్ని నొక్కి చెబుతుంది. ఇది సామాజిక సామరస్యం, స్థిరమైన వృద్ధికి ముప్పు కలిగిస్తుంది.

ఒక ఆర్థిక వ్యవస్థ పరిమాణం దాని స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) ద్వారా కొలవబడుతుంది. ఇది సంవత్సరానికి ఉత్పత్తి అయ్యే వస్తువులు, సేవల మొత్తం విలువ. 2025లో భారతదేశం జిడిపి 4.187 ట్రిలియన్ల డాలర్లు. ఇది మనను యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, చైనా, జర్మనీల తరువాత నిలుపుతుంది. ఇది 1.45 బిలియన్ల జనాభా ద్వారా ప్రేరేపితమయింది. అయితే, తలసరి జిడిపి ఒక తీవ్రమైన విభజనను వెల్లడిస్తుంది. **భారతదేశం తలసరి ఆదాయం సుమారు 2,900 డాలర్లు, జపాన్ తలసరి ఆదాయం 39,000 డాలర్లు,** అంటే మనకంటే 13 రెట్లు ఎక్కువ. జపాన్ జనాభా 125 మిలియన్లు కావడంతో, దాని సంపద మరింత సమానంగా పంపిణీ చేయబడి, మెరుగైన జీవన ప్రమాణాలను కల్పిస్తుంది. దీని అర్థం జాతీయ సంపద సగటు భారతీయుడికి ఇంకా వ్యక్తిగత సంపదగా మారడం లేదు. జపాన్ చిన్న ఆర్థిక వ్యవస్థ అయినప్పటికీ ఉన్నత జీవన ప్రమాణాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, సంపద సమాన పంపిణీలో అగ్రస్థానంలో ఉంది.



జపాన్ గిని గుణకం (అసమానతకు కొలమానం) ప్రపంచంలోనే అత్యల్పంగా ఉంది, అయితే భారతదేశం గిని గుణకం అధికంగా ఉంది. ఇది అధిక వ్యత్యాసాన్ని ప్రతిబింబిస్తుంది. దాని నమూనా సమానమైన వృద్ధి స్థిరత్వాన్ని పెంచుతుందని చూపిస్తుంది. ఇది భారతదేశం అనుసరించగల నమూనా.

భారతదేశం ఆర్థిక వృద్ధి జీవితాలను పునర్నిర్మిస్తోంది. కానీ, ప్రయోజనాలు అసమానంగా ఉన్నాయి. సవాళ్లు కొనసాగుతున్నాయి. దాని ఆర్థిక వృద్ధి అవకాశాలను తీసువస్తుంది, కానీ ఇది ప్రతి ఒక్కరికీ దానంతట అదే తక్షణ మెరుగుదలకు మారదు. మొత్తం ఆర్థిక పరిమాణంలో, భారతదేశం జపాన్‌ను అధిగమించింది. కానీ రోజువారీ జీవిత కొలమానాలలో, పైన పేర్కొన్న వివిధ కారణాల వల్ల జపాన్ చాలా ముందుంది.

ఏప్రిల్ 2025లో భారతదేశం నిరుద్యోగ రేటు 5.1 శాతం, మెచ్చదగిన జపాన్ నిరుద్యోగం 2.5 శాతం కంటే ఎక్కువ. పట్టణ యువత అధికంగా 17.2 శాతం నిరుద్యోగ రేటును ఎదుర్కొంటోంది. నైపుణ్యాల అసమర్థత– భారతదేశంలో నిరుద్యోగులలో 65.7 శాతం మంది విద్యావంతులు అయినప్పటికీ హైటెక్ స్థానాలకు శిక్షణ లేకపోవడం ఒక ఆటంకంగా ఉంటోంది. ఆదాయ అసమానత, ప్రాంతీయ వ్యత్యాసాలు కొనసాగుతున్నాయి, గ్రామీణ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు, సేవలు అందుబాటులో లేకపోవడంతో వెనుకబడి ఉన్నాయి. శ్రామికశక్తిలో ఎక్కువ భాగంగా ఉండే అసంఘటిత రంగం సామాజిక భద్రత, స్థిరత్వాన్ని కోల్పోయింది. భారతదేశం 250 మిలియన్ల బలమైన మధ్యతరగతి స్మార్ట్‌ఫోన్‌ల నుండి 5జి స్ట్రీమింగ్ వరకు వినియోగదారుల వృద్ధిని ప్రోత్సహిస్తోంది. గ్రామ దుకాణాలలో యుపిఐ వంటి డిజిటల్ చెల్లింపులు గ్రామీణ ప్రాంతాలను కూడా మారుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, జపాన్ 39,000 డాలర్ల తలసరి ఆదాయం చాలా మంది పౌరులు ఆధునిక గృహాలు, నమ్మకమైన ప్రజా రవాణా, బయట డిన్నర్ చేయడం లేదా బుల్లెట్ రైలు ప్రయాణం వంటి వినోదాలను అనుభవిస్తున్నారని నిర్ధారిస్తుంది. భారతదేశ మధ్యతరగతి విస్తరిస్తున్నప్పటికీ, **తలసరి ఆదాయంలో దాని 140వ ప్రపంచ ర్యాంక్** పేదలకు త్వరగా ప్రయోజనాలు లభించవని నొక్కి చెబుతుంది.

**భారతదేశం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ఇండెక్స్ (సార్వత్రిక ఆరోగ్య విస్తరణ సూచి) మెరుగుపడింది, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు లక్షలాది మందికి ఉచిత సంరక్షణను అందిస్తున్నాయి. అయినప్పటికీ, 5 సంవత్సరాలలోపు పిల్లలలో 35.5 శాతం మంది పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ అస్థిరంగా ఉంది. ఆర్థిక వృద్ధి ఆసుపత్రులను విస్తరిస్తోంది, కానీ అధిక జేబు ఖర్చులు కుటుంబాలపై భారం మోపుతున్నాయి. జపాన్ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ అధునాతన సౌకర్యాలతో దాదాపు మొత్తం కవరేజీని అందిస్తుంది. భారతదేశం తక్కువ తలసరి ఆదాయం అటువంటి సౌలభ్యాన్ని పరిమితం చేస్తుంది.**

భారతదేశం జనాభాలో ఒక శాతం మంది చేతిలో దాదాపు 40 శాతం సంపద కేంద్రీకరణ ఆర్థిక అస్థిరత, సామాజిక ఉద్రిక్తతలు, రాజకీయ ప్రభావాలు, యువత నిరాశతో సహా అనేక దీర్ఘకాలిక పరిణామాలను కలిగి ఉంది.

తీవ్రమైన అసమానత వృద్ధిని అడ్డుకుంటుంది. 2022లో ఆహారం కోసం అవస్థ పడిన 43 శాతం మంది అత్యంత పేదల్లో కొనుగోలు శక్తి తక్కువగా ఉంది. ఇది వినియోగదారుల ఆధారిత ఆర్థిక విస్తరణను మందగిస్తుంది. తలసరి ఆదాయంలో (2,900 డాలర్లు) భారతదేశ 140వ ప్రపంచ ర్యాంక్ ఈ విరుద్ధ పంపిణీని ప్రతిబింబిస్తుంది.

పెరుగుతున్న అసమానత నిరసనకు ఆజ్యం పోస్తుంది. పట్టణ గ్రామీణ విభజనలు, ఉద్యోగ కొరతపై నిరసనలలో దీన్ని చూస్తున్నాం. పట్టణ మధ్యతరగతి స్మార్ట్‌ఫోన్లు, 5జిని ఆస్వాదిస్తుండగా, గ్రామీణ కుటుంబాలు పోషకాహార లోపం (ఐదేళ్ల లోపు పిల్లలలో 35.5 శాతం), సరిపోని ఆరోగ్య సంరక్షణను ఎదుర్కొంటున్నాయి.

ధనవంతులైన ఒక శాతం మంది విపరీతమైన ప్రభావాన్ని చూపుతారు. ఇది వారి ప్రయోజనాలను శాశ్వతం చేసే విధానాల రూపకల్పనకు దారి తీస్తుంది. ఇవి ప్రజాస్వామ్య న్యాయం, ప్రజా విశ్వాసాన్ని బలహీనపరిచే ప్రమాదం ఉంది. పట్టణ యువత నిరుద్యోగం 17.2 శాతంతో, విద్యావంతులైన యువ భారతీయులు సంపద వృద్ధి నుండి తాము మినహాయించబడినట్లు భావిస్తారు. ఇది నిరాశ, అశాంతికి దారితీస్తుంది.

భారతదేశం తన సంపద అంతరాన్ని పరిష్కరించడానికి, దానికి సాహసోపేతమైన, సమ్మిళిత విధానాలు అవసరం క్రమానుగత పెంపుదలతో కూడిన పన్నులు, నైపుణ్య అభివృద్ధి, విద్య, గ్రామీణ పెట్టుబడులు, సామాజిక భద్రత రక్షణలతో కూడిన విధానాలు అవసరం.

సంపద, వారసత్వ పన్నులను బలోపేతం చేయడం వనరులను పునఃపంపిణీ చేయగలదు. పన్నుల వ్యవస్థలో లోపాలను సరిదిద్దటం, పన్నుల చెల్లింపును మెరుగుపరచడం ధనవంతులు తమ వంతు చెల్లించేటట్లు చేస్తుంది. నాణ్యమైన విద్య, వృత్తి శిక్షణలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉండేలా విస్తరించడం నైపుణ్యాల్లో వ్యత్యాసం పూడ్చగలదు. వ్యవసాయం, గ్రామీణ మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణను (ఆయుష్మాన్ భారత్‌ను విస్తరించడం వంటివి) ప్రోత్సహించడం ద్వారా అత్యంత పేదలను పైకి తీసుకురావచ్చు. పట్టణ–గ్రామీణ విభజనను తగ్గించవచ్చు. ఆహార సబ్సిడీలు, నిరుద్యోగ ప్రయోజనాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం ద్వారా లేనివారికి మద్దతు ఇవ్వవచ్చు. తద్వారా పేదరికం పట్టును తగ్గించవచ్చు.

భారతదేశం ఆర్థిక మైలురాయి గర్వించదగిన క్షణం. కానీ, నిజమైన విజయం రోజువారీ జీవితాన్ని మెరుగుపరచడంలో ఉంది. సవాలు ఏమిటంటే, ఆర్థిక వృద్ధి కేవలం ఉన్నత వర్గాల పడవలనే కాదు, అందరి నౌకలను ఒడ్డుకు చేర్చాలి. జపాన్ సమన్యాయ వ్యవస్థలను ఆదర్శంగా తీసుకోవడం, భారతదేశం తన యువ జనాభాను ప్రయోజనకరంగా ఉపయోగించుకోవటానికి ఉపకరిస్తుంది. అది ఈ అసమానత కథను సౌభాగ్య పంపిణీ కథగా మార్చగలదు. జపాన్ జీవన నాణ్యతతో పోటీ పడటానికి భారతదేశం సమన్యాయంతో కూడిన వృద్ధి, నైపుణ్య అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

ఆర్థిక పోటీ ఉండాలి.. అది కేవలం భారీగా పెరగడానికి కాదు, మెరుగుగా ఎదగడానికి.

*(రచయిత ఎకనామిక్ టైమ్స్ మాజీ సీనియర్ ఎడిటర్. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో న్యాయవాది)*

# వృద్ధిపై సుంకాల యుద్ధం, 'ఎఐ' విఘాతం ప్రభావం

2025 ప్రారంభం నుంచీ ప్రపంచ ఆర్థిక దృక్పథం క్షీణించింది. ఆర్థిక జాతీయవాదం పెరుగుదల, సుంకాల్లో అస్థిరత దీర్ఘకాలిక నిర్ణయాలు తీసుకోవటంలో అనిశ్చితికి హేతువైనట్లు బుధవారం జెనీవాలో విడుదల చేసిన ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) నివేదిక పేర్కొన్నది. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక పరిణామాలు తాత్కాలిక విఘా తం కాదని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన నిర్మాణాత్మక (స్ట్రక్చరల్) మలుపు అని సర్వే చేసిన మెజారిటీ ఆర్థిక వ్యవస్థల (79 శాతం) ఆర్థిక వేత్తలు వెల్లడించినట్లు ఛీఫ్ ఎకనామిస్ట్స్ తాజా ఔట్‌లుక్ తెలియజేస్తున్నది. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పరివర్తనాత్మక టెక్నాలజీల వృద్ధి సామర్థ్యం దృష్ట్యా పెరుగుతున్న అనిశ్చితి, వాణిజ్య ఉద్రిక్తతలను ఎదుర్కొనేందుకు విధాన రూపకర్తలు, వ్యాపార నాయకులు ఇతోధిక సమన్వయం, వ్యూహాత్మక నేర్పరితనం, పెట్టుబడులతో ప్రతిస్పందించాలి" అన్నారు వరల్డ్ ఎకనామిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ సాదియా జహిది. నేటి ఆర్థిక ఆటుపోట్లను అధిగమించటానికీ, దీర్ఘకాలం నిభాయింపుశక్తిని, వృద్ధిని సాధించటానికి ఈ చర్యలు అవసరమన్నారు.

ప్రపంచ అస్థిరత అసాధారణ స్థాయిలో ఉన్నట్లు ఛీఫ్ ఎకనామిక్స్‌లు (ముఖ్య ఆర్థిక వేత్తలు) చూస్తున్నారు. వచ్చే సంవత్సరంలో పరిస్థితులు మెరుగవుతాయని 56 శాతం భావిస్తున్నప్పటికీ, ఆందోళనలు విడిచిపెట్టటం లేదు. ముఖ్య ఆర్థికవేత్తల్లో దాదాపు అందరూ (97శాతం) అత్యధిక అనిశ్చితికి వాణిజ్య విధానం ముఖ్య కారకంగా పేర్కొంటున్నారు. దాని తర్వాత మానిటరీ విధానం (49 శాతం), ద్రవ్యవిధానం (35శాతం). ఈ అనిశ్చితి కీలకమైన ఆర్థిక సూచీలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆ సూచీల్లో వాణిజ్య పరిమాణాలు(70శాతం), జిడిపి వృద్ధి (68శాతం), విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (62 శాతం).

అనిశ్చితిపట్ల వ్యాపారవేత్తల ప్రతిస్పందన వ్యూహాత్మక నిర్ణయాలను జాప్యం చేయటంగా ఉంటుంది. అది మాంద్యం చిక్కులను పెంచుతుందని ఛీఫ్ ఎకనామిస్ట్‌ల్లో 87శాతం ఊహిస్తున్నారు. రుణం సమస్య కూడా ఆందోళనకరంగా కొనసాగుతుందని అభివృద్ధి చెందిన, వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లోని 74శాతం ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు. ప్రభుత్వాలు రక్షణ వ్యయం కోసం రుణాలపై ఆధారపడతాయని, ప్రభుత్వ సర్వీసులు, మౌలిక వసతుల కోసం కూడా రుణాలకై ఒత్తిడి పెరుగుతుందని అత్యధిక ఆర్థిక వేత్తలు (86 శాతం) ఊహిస్తున్నారు.

అమెరికాలో 2025లో వృద్ధిరేటు బహుబలహీనంగా ఉంటుందని, ద్రవ్యోల్బణం హెచ్చుగా ఉంటుందని, బలహీనపడుతుందని ఏప్రిల్ ప్రారంభంలో, అనిశ్చితి తారాస్థాయిలో ఉండగా ముఖ్య ఆర్థిక వేత్తల్లో అత్యధికులు (77శాతం) ఊహిస్తున్నారు. కాగా అనేక సంవత్సరాల్లో తొలిసారి యూరప్ గూర్చి కొంత ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జర్మనీలో ద్రవ్యపెట్టుబడి విస్తరణ ఈ ఆశాభావానికి ఆధారం. చైనా విషయంలో దృక్పథం మౌనంగా ఉంది. చైనా ఈ సంవత్సరం జిడిపి వృద్ధి లక్ష్యం 5 శాతాన్ని చేరుకోగలదా అన్న విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి. దక్షిణాసియా విషయంలో ఆశాభావం హెచ్చుగా ఉంది. ఈ సంవత్సరం వృద్ధి బలంగా, ఇంకా శక్తిమంతంగా ఉంటుందని 33 శాతం ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు.

ఆర్థిక పరివర్తన తదుపరి తరంగాన్ని కృత్రిమ మేధ (ఎఐ) నడిపిస్తుందని ఆ రిపోర్టు పేర్కొన్నది. అది వృద్ధి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. అయితే దానితోపాటు తీవ్రమైన ఇబ్బందులూ వస్తాయి. ఎఐ వల్ల వచ్చేదశాబ్దంలో వృద్ధి 0 నుంచి 5 శాతం వరకు ఉంటుందని 46శాతం మంది ఆర్థిక వేత్తలు, 5 నుంచి 10 శాతం వరకు ఉండవచ్చని 35 శాతం మంది భావిస్తున్నారు. దాని ప్రభావం ప్రధానంగా ఆటోమేషన్ (68 శాతం), అన్వేషణలు వేగవంతం (62 శాతం), కార్మిక సామర్థ్యం వృద్ధి (49 శాతం) రంగాల్లో కనిపిస్తుంది. ఈ శక్తి సామర్థ్యాలున్నప్పటికీ వచ్చే దశాబ్దంలో ఉద్యోగ నష్టం ఉంటుందని 47 శాతం, ఉద్యోగాలు లభిస్తాయని కేవలం 19శాతం అంచనా వేస్తున్నారు. అన్నిటికీ మించి, తప్పుడు సమాచారం వ్యాప్తి చేయటానికీ, సమాజ అస్థిరీకరణకు ఎఐ దుర్వినియోగం చేయబడుతుందని, ఇది ఆర్థిక వ్యవస్థకు అతి పెద్ద ఇబ్బంది అని 53 శాతం ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. మార్కెట్ అధికారం కేంద్రీకరణ పెరుగుదల (47శాతం), ప్రస్తుత వ్యాపార నమూనాలకు విఘాత మొనర్చటం (44శాతం) ఇతర ప్రధాన ఇబ్బందులని అభిప్రాయపడ్డారు.

ఎఐ సామర్థ్యాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవటానికి ప్రభుత్వాలు, వ్యాపారులూ ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్య ఆర్థిక వేత్తలు నొక్కి చెప్పారు. ప్రభుత్వాలకు ప్రధాన ప్రాధాన్యతల్లో ఎఐ మౌలిక వసతుల్లో పెట్టుబడి పెట్టటం (89శాతం), కీలకమైన రంగాలకు దాని అనువర్తింపును ప్రోత్సహించటం (86 శాతం), ఎఐ ప్రావీణ్యం చలనానికి దోహదం చేయటం (80 శాతం), నైపు ణ్యం నవీకరణ, పునర్నియామకం (75శాతం) ఉంటాయి. వ్యాపారాలకు సంబంధించి ముఖ్యమైన ప్రాసెస్‌లను ఎఐతో మిళితం చేయటం (95 శాతం), ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి శిక్షణ (91 శాతం), ఎఐ ప్రధానంగా పరివర్తనలోకి నడిపించేందుకు నాయకత్వానికి శిక్షణ ఇవ్వటం (83శాతం అంచనా) ప్రధాన కర్తవ్యాలుగా ఉంటాయి.

**– సాత్యకీ చక్రవర్తి**

# 80 ఏళ్ల స్వాతంత్ర్యమా.. క్షేమమా?


వై.కరుణాకర్‌రెడ్డి,
ఎస్‌టియుటిఎస్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్
9866103202

'తెలుగువీర లేవరా దీక్ష బూని సాగరా, దేశ మాత స్వేచ్ఛ కోరి తిరుగుబాటు చేయరా' అన్న... మన్యం వీరయోధుడు అల్లూరి మాటలు, 'చెరసాలలు ఉరి కొయ్యలు ఉద్యమాలను ఆపలేవు' అని నూనూగు మీసాల భగత్ సింగ్ ఉప్పుపై పన్ను విధిస్తారా అంటూ బ్రిటీషువారిపై ఉరిమిన గాంధీజీ ఈ దేశానికి స్వాతంత్ర్యం త్వరగా రావాలనే ఆకాంక్షతో సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉద్యమించిన సుభాష్‌చంద్రబోస్, పేదలకు భూమి పంచాలని, భూదానోద్యమాన్ని తీసుకొచ్చిన వినోభాభావే ఇలా ఒక్కరా, ఇద్దరా భారతదేశ స్వాతంత్ర్య సాధన కోసం సుమారు 100 సంవత్సరాలపాటు బ్రిటీషువారిపై పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్య సమర వీరులకు, అమరులకు వందనం, పాదాభివందనం, ఉద్యమ అభినందనం. దాదాపు 80ఏళ్ల స్వాతంత్ర్యంలో భారతావనిలో మనం అభివృద్ధి చేసుకొన్న కొన్నిరంగాలను పరిశీలిద్దాం.

**విద్యారంగం :** దేశ స్వాతంత్ర్యానికి ముందు మన అక్షరాస్యత 20శాతం మాత్రమే. ఇప్పుడు 29 రాష్ట్రాలలో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కోతీరు సగటుగా 60శాతం మించి అక్షరాస్యత లేదు. మన దేశ జనాభా ప్రపంచ దేశాలలోనే రెండవ స్థానానికి అతివేగంగా చేరుకుంది. కానీ అదేవేగం విద్యలో చూపలేకపోయాము. ఇప్పటికీ గిరిజనులు, ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు విద్యకు దూరంగానే ఉన్నారు. వారిని విద్యావంతులుగా మార్చే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేయడం లేదనే చెప్పాలి. ఎందుకంటే భారతదేశంలో విద్య పేద, మధ్యతరగతి వారికి అందని ద్రాక్షగానే ఉంది. ప్రభుత్వ విద్యారంగం చాలా వరకు కనుమరుగై అది ప్రైవేటు కార్పొరేటు వారి చేతుల్లోకి చేరిపోయింది. ఇప్పుడు పేద, మధ్యతరగతి వారి పిల్లల తల్లిదండ్రులు చదువును కొనడానికి తమ సంపాదనలో 30శాతం కేటాయిస్తున్నారు. ఇక దేశంలో అక్షరాస్యత శాతం ఎలా పెరుగుతుంది. అందుకే దేశంలో అందరికీ "సమానమైన ఉచిత విద్యను" ప్రభుత్వాలు కల్పించాలి. అలా కల్పించినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి సార్థకత.

**వైద్యం :** భారతదేశంలో మనిషి సగటు ఆయుష్షు గతంలో 60సంవత్సరాలు, కాని సాంకేతికత పెరిగిన తరువాత అది 70సంవత్సరాలు అయింది. కానీ ఇంకనూ మారుమూల గ్రామాలు, తండాలు, ఆదివాసి బిడ్డలు ప్రభుత్వ వైద్యానికి దూరంగానే ఉన్నారు. వారికి ఏ చిన్న జబ్బు వచ్చినా సుమారు 10 నుండి 20కి.మీ దూరం నడిచి వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. భారతదేశంలో ఇప్పుడు విద్యతోపాటు వైద్యం కూడా, ప్రైవేటు కార్పొరేట్లు చేతుల్లోకి చేరుతోంది. ప్రజలు తమ సంపాదనలో 30శాతం వైద్యానికి కేటాయిస్తున్నారు. అందుకే ఈ పేద దేశంలో విద్య–వైద్యం పూర్తి గా ఉచితంగా ప్రజలకు అందించే ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**వ్యవసాయరంగం :** భారతదేశం పూర్తిగా వ్యవసాయ ఆధారిత దేశం, నూటికి 70శాతం ప్రజలు గ్రామాలలో ఉండి వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. కానీ ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయం చేసే ప్రజలు, రైతులు అతివృష్టి, అనావృష్టికి గురవుతున్నారు. వర్షాలు కురిసి మంచి పంటలు పండించినా అవి మార్కెట్‌లో అమ్ముకోవాలంటే వారు దళారి వ్యవస్థ చేతుల్లో ఛిద్రమౌతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పులు చేసి, వ్యవసాయం చేయలేక, కొన్ని రాష్ట్రాలలో పరిశ్రమలకు సెజ్‌ల పేరుతో వ్యవసాయ భూములను రైతుల నుండి తీసుకోవడం వలన, ఇవాళ "గ్రామ స్వరాజ్యం" కాస్తా పట్టణాలకు వలస వచ్చి రైతులు ఎటిఎంల వద్ద, షాపింగ్ మాల్స్ వద్ద, సెక్యూరిటీ సిబ్బందిగా జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే ఒకప్పుడు గ్రామీణ జనాభా అధికం, కానీ నేడు వలసలతో పట్టణ జనాభా గరిష్ట స్థాయికి చేరింది.

**పరిశ్రమలు – ఉపాధి :** ఒకప్పుడు యువతకు ఉపాధి చూపడానికి హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు, బొంబాయి, పూణే, అహ్మదాబాద్, కాన్పూర్, కలకత్తా వంటి మహానగరాలలో అనేక పరిశ్రమలు ప్రభుత్వమే నెలకొల్పి యువతకు ఉపాధి చూపించారు. కానీ నేడు అవి ఆర్థిక ఇబ్బందుల పేరుతో మూసివేయడం, చివరకు పారిశ్రామికరంగాన్ని దేశంలో కేవలం 10మంది బడా పారిశ్రామికవేత్తల చేతుల్లో పెట్టి ప్రభుత్వాలు వారికి ప్రభుత్వ నిధులు కేటాయించి, సబ్సిడీలు ఇచ్చి, బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి సహజ వనరులు వారికి ధారాదత్తం చేసి ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటీకరించి, మేధావులను, యువతను కార్పొరేటు శక్తులకు ఊడిగం చేసేవిధంగా ప్రభుత్వాలు వారిని ఉసిగొల్పుతున్నారు. అందుకే యువత ఇవాళ విదేశాలకు ఎగుమతి అవుతుంది. సహజ వనరులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి. ప్రభుత్వాలే పరిశ్రమలు ఏర్పాటు చేయాలి, యువతకు ఉపాధి చూపినపుడే స్వాతంత్ర్యంపై ఆశలు చిగురిస్తాయి. పరిశ్రమలు అంటే కేవలం "సాఫ్ట్‌వేర్" అనే సంస్కృతిని మనదేశం విడనాడాలి.

**ఎన్నికలు :** మన దేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. ప్రజలచేత, ప్రజల కొరకు ఎన్నికల ద్వారా ప్రభుత్వాలు ఏర్పాటు అవుతున్నాయి. ప్రజలకు సిద్ధించిన స్వేచ్ఛాగాలులు, కనీస అవసరాలు, అందరికీ సమానంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత ప్రజలచేత ప్రభుత్వాలదే! కానీ ఈనాటి ఎన్నికల వ్యవస్థను చూస్తుంటే, దేశంలో అతి ఖరీదైనది ఏదైనా ఉంది అంటే అవి ఎన్నికలే! గ్రామ వార్డు మెంబర్‌కు 5లక్షలు, సర్పంచికి 20లక్షలు, మండలాధ్యక్షునికి 50లక్షలు, శాసనసభ్యునికి 20 కోట్లు, పార్లమెంటు సభ్యునికి 100కోట్లు ఇలా ఏ స్థాయిలో గెలవాలంటే ఆ స్థాయిలో డబ్బు ఖర్చుపెట్టి, ఓటర్లను మద్యం, డబ్బుతో ఎరవేసి, చివరికి కుల సం ఘాలను, మతాలను అడ్డుపెట్టుకొని గెలుస్తున్న ప్రస్తుత ఎన్నికల విధానం అపహాస్యంగా తయారైంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లకు, ఇప్పటికీ నింగికి–నేలకు ఉన్నంత భేదం గలదు. డబ్బులు పంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ తరువాత వారు పెట్టిన ఖర్చును అవినీతిగా దోచుకుంటూ ఉంటే ఇక భారతదేశ ప్రజలకు "నీతివంతమైన పాలన" ఎలా అందుతుంది. ప్రజల అవసరాలను ఎలా తీరుస్తారు. పేద, ధనికుల మధ్య అంతరం చాలా పెరిగిపోయింది. అందుకే దేశ ప్రజలారా ఇకనైనా మేలుకోండి, సమాజాన్ని మేల్కొలపండి. ప్రజల మధ్య అంతర యుద్ధం మొదలయ్యే అవకాశం ఈ దేశానికి రానివ్వకండి.

# మంచి ఆరోగ్యానికి మంచి పర్యావరణం

పర్యావరణం కేవలం 'ప్రకృతి' కాదు ఇది భూమిపై ఉన్న అన్ని జీవులకు, కార్యకలాపాలకు పునాది. దానిని రక్షించడం అంటే మన స్వంత భవిష్యత్తును కాపాడుకోవడం. ఆరోగ్యకరమైన వాతావరణం కాలుష్యం, విషపదార్థాలు, వ్యాధులకు గురికావడాన్ని తగ్గిస్తుంది. పేలవమైన పర్యావరణ పరిస్థితులు శ్వాసకోశ వ్యాధులు, నీటి ద్వారా వచ్చే వ్యాధులు మరియు ఆహార అభద్రతకు కారణమవుతాయి.

ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవం, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి మరియు చర్యలు తీసుకొని ఆరోగ్యకరమైన గ్రహం (భూమి) కోసం ప్రయత్నమే ఈ రోజు ప్రాముఖ్యత. ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి 1973 నుండి ప్రారంభించింది. పర్యావరణ పనితీరు సూచికను యేల్ విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయం ప్రపంచ ఆర్థిక వేదిక సహకారంతో అభివృద్ధి చేశాయి. పర్యావరణ పనితీరు సూచిక అనేది దేశాల పర్యావరణ ఆరోగ్యం మరియు స్థిరత్వాన్ని అంచనా వేసే ద్వైవార్షిక ర్యాంకింగ్ వ్యవస్థ. పర్యావరణ పనితీరు సూచిక 2024లో 180 దేశాలలో భారతదేశం 176వ స్థానంలో ఉంది. ఇది 2022లో 180వ స్థానం నుండి స్వల్ప మెరుగుదలను సూచిస్తుంది. పర్యావరణ పనితీరు సూచిక 2024లో గాలి నాణ్యతలో (తీవ్రమైన వాయు కాలుష్య సమస్య) మన దేశం 177వ స్థానంలోను, వాతావరణ మార్పులో 133వ స్థానంలో, జీవవైవిధ్యం మరియు ఆవాసాలు (పర్యావరణ వ్యవస్థ రక్షణలో) 178వ స్థానంలో, వ్యర్థాల నిర్వహణలో 86వ స్థానంలో, జల వనరులలో (నీటి నిర్వహణలో సమస్య) 104వ స్థానంలో వున్నాము. పునరుత్పాదక శక్తిలో, వ్యర్థాల నిర్వహణ పద్ధతుల్లో మెరుగుదల కొంత వరకు ఆశాజనకంగా ఉంది అయినప్పటికీ దీనిని ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా చూస్తే అత్యల్పంగా ఉంది.

ప్రపంచంలోనే అధిక జనాభా కలిగి ఉండడం ఒకవిధంగా భారమే అయినా మానవ వనరుల విషయంలో గొప్పదే, మన దేశంలో ప్రజా రవాణాను మరింతగా అభివృద్ధి చేసినట్లయితే గాలికాలుష్యన్ని తగ్గించవచ్చు, విదేశీ మారకద్రవ్యాన్ని పెంచుకోవచ్చు, దేశంలో బ్యాంకుల నెలవారీ చెల్లింపుల విధానంవల్ల ప్రజలలో వినియోగ, కొనుగోలు శక్తి పెరిగి కార్లు, ద్విచక్రవాహనాల అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం పెరగడంవలన విద్యుత్ వినియోగం పెరగడం వలన సాంప్రదాయ ఇంధనమైన బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తిపైన ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. అందువలన గాలికాలుష్యం పెరిగి, గాలినాణ్యత తగ్గుతోంది. ఎయిర్ కండిషన్స్ వలన దేశంలో భూమి వేడి (గ్లోబల్ వార్మింగ్) పెరిగిపోతోంది.

భారతదేశం అత్యంత అధ్వాన్నమైన గాలి నాణ్యత కలిగిన దేశాలలో ఒకటి. దేశంలోని నీటి వనరులలో దాదాపు అరవై శాతం (60%) కలుషితమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా 4 మరణాలలో 1 పర్యావరణ కారణాల వల్ల సంభవిస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది భారతదేశం కూడా ఇదే ధోరణిని అనుసరిస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వ్యాధుల భారానికి పర్యావరణ ప్రమాదాలే ప్రధాన కారణాలు.

అటవీ, రెవెన్యూ, అభివృద్ధి అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన మరింత అభివృద్ధి సాధించవచ్చు. ప్రత్యేకంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మరింత సమర్ధవంతంగా అటవీ, ప్రభుత్వ భూములలో ఎక్కువ సంఖ్యలో కార్యోన్ముఖంగా, దూరదృష్టితో నిర్వహించగలిగితే అటు అటవీ, ప్రభుత్వ భూములను ఆక్రమణ దారులనుంచి కాపాడుకోవచ్చు మరి యు పర్యావరణాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఫ్లెక్సీ బ్యానెర్లను, పునర్వినియోగించడానికి వీలులేని ప్లాస్టిక్ వాడకాన్ని మరి యు ఉత్పత్తిని పూర్తిగా ఆపివేయాలి, ఉత్పత్తి చేసిన వారిపైచట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలలో ప్రభావవంతంగా ప్లాస్టిక్ వాడకం, పర్యావసనాలను తెలియజేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, రాష్ట్ర రవాణా సంస్థల పరిధిలో, పార్కులో, ప్రదేశాల్లో కూర్చోవడానికి గ్రానైట్ (రాతి పలకలు) వాడకాన్ని నిషేధించాలి వాటికి బదులు ప్లాస్టిక్ ఉత్పత్తులను వాడుకోవచ్చు.

జీవవైవిధ్య పరిరక్షణ, నీటి వనరుల నిర్వహణలో కూడా దేశం సవాళ్లను ఎదుర్కొంటుంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రయత్నాలు ఉన్నప్పటికీ, ఈ పర్యావరణ సమస్యలు కొనసాగుతున్నాయి.

ప్రభుత్వాలకి అటవీ భూములను ప్రయివేటు కార్పొరేట్లకు దోచిపెట్టడంపై ఉన్న శ్రద్ధ వాటిని కాపాడడంపై, అభివృద్ధిపై లేదు. ఇందుకు కావలసింది ప్రజలలో పర్యావరణంపై అవగాహన, భవిష్యత్ తరాలకు మనం అందించే మహోత్తరమైన ఆస్తి అని తెలియజేయకలగాలి అప్పుడే మనం మన పర్యావరణాన్ని కాపాడుకోగలం.. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించగలం. పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలా మంచి రోజులలో ప్రతి ఒక్కరు ఒక మొక్కను పెంచినట్లయితే మన వంతు బాధ్యతగా ఈ భూమికి తోడ్పాటు అందించినవరమౌతాము. భవిష్యత్ తరాల కోసం గ్రహాన్ని రక్షించాల్సిన నైతిక బాధ్యత మనకు ఉంది.

**– డా.ఎ.భాగ్యరాజ్,**
**8019224208**

# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## కేంద్ర నిధి నుంచి పేద ఖైదీలకు సాయం

**న్యూఢిల్లీ :** ఆర్థిక పరిమితుల కారణంగా జరిమానా చెల్లించకపోవడంతో బెయిల్ పొందలేకపోతున్న లేదా జైలు నుండి విడుదల కాలేకపోతున్న పేద ఖైదీలకు కేంద్ర నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది. అర్హత గల ఖైదీలకు ప్రయోజనాలను అందించడానికి తగిన మొత్తాన్ని తీసుకోగలగ డానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఎ) అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అందుబాటులో ఉన్న నిధులను పొందాలని ఒక నోడల్ ఏజెన్సీ (సిఎన్ఎ) ద్వారా అందిస్తారు. ఈ పథకానికి జాతీయ నేర రికార్డుల బ్యూరోను సిఎన్ఎగా నియమించారు. ఆర్థిక పరిమితుల కారణంగా జరిమానా చెల్లించకపోవడంతో బెయిల్ పొందలేకపోతున్న లేదా జైలు నుండి విడుదల కాలేకపోతున్న పేద ఖైదీలకు ఉపశమనం కల్పించడానికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మే, 2023లో 'పేద ఖైదీలకు మద్దతు పథకం'ను ప్రవేశపెట్టింది' అని ఒక ప్రకటనలో తెలిపింది. ప్రకటనలో తెలిపింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులను కేంద్ర


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ భూసేకరణ) శాఖ
ఫారం-VII
(డిక్లరేషన్ / రూడి ప్రకటన)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్దమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూలు 25 (1) ను అనుసరించి)

కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నం.G1/877/2020 తేది: 28/05/2025

రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ ఫైల్ నం. D/434/2020 తేది: 19/05/2025

గెజిట్ నెంబరు. 64/2025 తేది: 28/05/2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట పరిచిన సిద్దిపేట జిల్లా కోహెడ మండలము బస్వాపూర్ గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 16.27 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో శ్రీ రంగనాయక సాగర్ కుడి కాలువ యొక్క LD-6 కాలువ నిర్మాణ నిమిత్తము కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున సేకరించుటకు నిర్ణయించినారు.

కావున సిద్దిపేట జిల్లా కోహెడ మండలము బస్వాపూర్ గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 16.27 గుంటలు గల భూమి ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో శ్రీ రంగనాయక సాగర్ కుడి కాలువ యొక్క LD-6 కాలువ నిర్మాణ నిమిత్తము కొరకు భూసేకరణ ప్రామాణిక కొలతలు గల భూమికి దిగువ వివరించిన విధముగా రూడి ప్రకటన(డిక్లరేషన్) చేయబడుచున్నాము.

షెడ్యూల్

గ్రామము : బస్వాపూర్ మండలము : కోహెడ జిల్లా : సిద్దిపేట్

| సర్వే నెం. | భూమి స్వభావం | విస్తీర్ణం | పట్టాదారు పేరు & అనుభవదారు పేరు | నిర్మాణాలు (చెట్లు, బోర్లు, బావులు, కట్టడములు మరియు ఇతరములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| LD6 DISTRIBUTORY CANAL | | | | |
| 1164 | మెట్ట / పట్టా | 1.05 | కేడిక విజయ W/O బాల్ రెడ్డి<br>కేడిక ప్రభాకర్ రెడ్డి S/o కిష్టారెడ్డి (0.15)<br>ధూశెట్టి ఆగమ్ రెడ్డి s/o వెంకటరెడ్డి (0.24)<br>చాడ లక్ష్మారెడ్డి S/O మల్లారెడ్డి (0.01)<br>తమడబోయిన నర్సయ్య S/O చిన్న మల్లయ్య (0.05) | మోతుగ-2<br>వేప-1 |
| 1153 | మెట్ట / పట్టా | 0.21 | అమరగాని రాజేందర్ S/o ఓదయ్య<br>కాల్వ బొందయ్య S/O నర్సయ్య<br>కాల్వ రాజయ్య S/o కొమురయ్య (0.19)<br>నక్ష రోడ్ (0.02) | |
| 1157 | మెట్ట / పట్టా | 1.36 | అమరగాని రాజేందర్ s/o ఓదయ్య<br>కాలువ బొందయ్య S/O నర్సయ్య<br>కాలువ రాజయ్య S/O కొమురయ్య<br>కాలువ హన్మంత్ S/O నర్సయ్య<br>తమడబోయిన ఐక్కయ్య S/o దమ్మయ్య<br>బాసబోయిన కొమురయ్య S/O నర్సయ్య (0.19)<br>చిట్టి మల్లవ్వ W/O నారాయణరెడ్డి (0.14)<br>కేడిక విజయ W/O బాలరెడ్డి (0.01)<br>కేడిక ప్రభాకర్ రెడ్డి కిష్టారెడ్డి (0.10)<br>కెడిక బుచ్చవ్వ W/O కిష్టారెడ్డి (0.10)<br>ఎడబోయిన రాజిరెడ్డి S/O నారాయణరెడ్డి (0.10)<br>చాడ లక్ష్మారెడ్డి S/O మల్లారెడ్డి (0.10)<br>కేడిక ప్రభాకర్ రెడ్డి S/O కిష్టారెడ్డి (0.02) | వేప-8<br>తుమ్మ-10 |
| 1142 | మెట్ట / పట్టా | 1.31 | కాలువ సరోజన W/O రాజయ్య (0.07)<br>అమరగాని రాజేందర్ S/O ఒదయ్య (0.10)<br>బాసబోయిన కొమురయ్య S/o మల్లయ్య (0.13)<br>కాలువ లచ్చవ్వ W/o బొందయ్య<br>కాలువ మల్లవ్వ W/O హన్మయ్య (0.09)<br>కాలువ సరోజన W/O రాజయ్య (0.01)<br>తమడబోయిన రాజయ్య, s/o దమ్మయ్య<br>తమడబోయిన ఐక్కయ్య, S/O దమ్మయ్య<br>తమడబోయిన నర్సయ్య S/o దమ్మయ్య (0.12)<br>గద్దెల సత్తయ్య S/o ఉప్పలయ్య (0.04)<br>తమడబోయిన కొమురవ్వ w/o గట్టయ్య (0.08)<br>కాల్వ అఖిలాష్ S/O రాజయ్య (0.07) | వేప-15<br>తుమ్మ-10<br>మోతుక-20 |
| 1139 | మెట్ట / పట్టా | 0.05 | కాలువ సరోజన w/o రాజయ్య (0.01)<br>గద్దెల సత్తయ్య S/o ఉప్పలయ్య (0.04) | వేప-2 |
| 1151 | ప్రభుత్వ / సీలింగ్ పట్టా | 4.39 | గుమ్మల వెంకటయ్య S/O నర్సయ్య (0.06)<br>తమడబోయిన ఎల్లయ్య S/o గట్టయ్య<br>తమడబోయిన రాజయ్య S/o గట్టయ్య<br>రేణుక W/o రాజయ్య (1.05)<br>గద్దల సిద్దయ్య S/o శివరాజయ్య (0.32)<br>గద్దల పెద్దమైసయ్య S/o వెంకటయ్య (0.28)<br>గద్దల యాదయ్య S/O కిష్టయ్య (0.27)<br>వేముల శశిధర్ రెడ్డి S/o రాంరెడ్డి (0.22)<br>బాసబోయిన కొమురయ్య S/o నర్సయ్య<br>అమరగోని అయిలయ్య S/o నర్సయ్య<br>కాలువ నర్సయ్య S/o బబొందయ్య<br>తమడబోయిన రాజయ్య S/o దామయ్య<br>తమడబోయిన ఐక్కయ్య S/o దామయ్య<br>అమరగోని రాజేందర్ S/o ఓదయ్య<br>తమడబోయిన గట్టయ్య S/o వీరమల్లు<br>తమడబోయిన వీరమల్లు S/o వీరమల్లు (0.05)<br>బానోతు కౌసల్య W/o లింగయ్య (0.06)<br>బాబోతు సుగుణ W/o రాజు (0.06)<br>రోడ్(0.06)<br>బానోతు మాచ్ నాయక్ S/o దసరా నాయక్ (0.0550)<br>బనోతు స్వామి నాయక్ S/o పాంద్యా నాయక్ (0.0525)<br>బానోతు బిక్యా నాయక్ S/o సంద్య నాయక్ (0.0525) | కనీలు-9<br>పామోయిల్-70<br>మామిడి-18<br>వేప-04<br>తుమ్మ-3 |
| 1146 | లావోని / పట్టా | 1.16 | తమడబోయిన ఎల్లయ్య S/o గట్టయ్య<br>తమడబోయిన రాజయ్య S/o గట్టయ్య<br>తమడబోయిన రేణుక W/O రాజయ్య (0.38)<br>గద్దెల సిద్దయ్య S/o సువా రాజయ్య (0.18) | మోతుక-10<br>వేప-8 |
| 1107 | మెట్ట / పట్టా | 1.00 | వేముల శశిధర్ రెడ్డి S/o రాంరెడ్డి (1.00) | పామోయిల్-52<br>వేప-1 |
| 1181 | మెట్ట / పట్టా | 0.16 | ధూశెట్టి ఆగమ్ రెడ్డి S/o వెంకట్ రెడ్డి<br>ధూశెట్టి రాజు S/o ఆగమ్ రెడ్డి (0.16) | |
| 1172 | మెట్ట / పట్టా | 1.29 | ధాడీ పోచయ్య S/o మల్లయ్య<br>ధాడీ నర్సయ్య S/o మల్లయ్య<br>ధాఢి కనకయ్య స/ఓ మల్లయ్య<br>ధాడీ ఓదయ్య S/o మల్లయ్య (0.08)<br>మౌటం మనవ్వ W/O కనకయ్య (0.29)<br>దూశెట్టి ఆగం రెడ్డి S/o వెంకట్ రెడ్డి (0.32) | వేప-04<br>మోతుగ-5<br>నర్రెంగ-10 |
| 1165 | మెట్ట / పట్టా | 0.36 | తమడబోయిన గట్టయ్య S/o చిన్న మల్లయ్య(0.26)<br>ధాడీ పోచయ్య స/ఓ మల్లయ్య<br>ధాడీ నర్సయ్య S/o మల్లయ్య<br>ధాడీ కనకయ్య S/o మల్లయ్య<br>ధాడీ ఓదయ్య S/o మల్లయ్య<br>మౌటం మనవ్వ W/o కనకయ్య (0.10) | వేప-05<br>మోతుగ-4<br>నర్రెంగ-12 |
| | Total | 15.34 | | |
| LD6-LM6 CANAL | | | | |
| 1107 | మెట్ట / పట్టా | 0.08 | వేముల శశిధర్ రెడ్డి S/o రాంరెడ్డి (0.08) | పామోయిల్-12<br>వేప-3<br>పైపులైన్లు-2 |
| 1151 | ప్రభుత్వ / సీలింగ్ పట్టా | 0.25 | వేముల శశిధర్ రెడ్డి S/o రాంరెడ్డి (0.25) | పామోయిల్-30<br>మోతుగ-5 |
| | Total | 0.33 | | |
| | Total | 16.27 | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ సంబంధించి గతములో జారీచేసిన ప్రాథమిక నోటిఫికేషన్ పై సెక్షన్ (15) క్రింద నిర్దేశ గడువులో ఎలాంటి అభ్యంతరాలను రానందున, ఇట్టి రూడి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయబడుచున్నది. ఈ భూసేకరణ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం లో శ్రీ రంగనాయక సాగర్ కుడి కాలువ యొక్క LD-6 కాలువ నిర్మాణ నిమిత్తము కొరకు మాత్రమే అయినందున గ్రామములో ఎవరు కూడా నిర్వాసితులు కానందున పునరావాస ప్రశ్న ఉత్పన్నము కాదు.

ప్రాజెక్ట్ కొరకు భూమి సేకరించబడుచున్నందున నిర్మాణ దశలో ఉన్న సదరు భూమి లేదా సదరు భూమి యొక్క ఏదేనిభాగం, ఇతర భాగాలలో ఉండే గనులు, ఖనిజాలను త్రవ్వ సమయములో బొగ్గు, ఇనుము రాయి, నాపరాయి లేదా ఇతర ఖనిజాల గనులను నుండి వచ్చే ఖనిజాలు అవసరం లేదు.

ఇట్టి భూమి యొక్క ప్లానును భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ గారి కార్యాలయములో ఏదేని పని దినమున పని వేళలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్.

సం/- అదనపు కలెక్టర్, సిద్దిపేట.

సం/- జిల్లా కలెక్టర్, సిద్దిపేట.

DIPR RO NO. 192/LA/PP/Advt/Pub/2025-26


# ఎంపిలో ఘోర ప్రమాదం

### సిమెంట్ ట్రక్కు అదుపుతప్పి వ్యాన్‌పై బోల్తా
### 9 మంది మృతి, మరో ఇద్దరికి గాయాలు



**ఝబువా :** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమా దం సంభవించింది. బుధవారం తెల్లవారుజామున ఝబువా జిల్లాలో సిమెంట్‌తో వెళ్తున్న ట్రైలర్ ట్రక్కు బోల్తా పడి వ్యాన్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మైనర్లు సహా తొ మ్మిది మంది మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. బాధితుల బంధువులకు ఆర్థిక సహాయం ప్రకటించారు. మేఘ్‌నగర్ తహసీల్ ప్రాంతంలో తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో బాధితులు వివాహ కార్యక్రమం నుండి వ్యాన్‌లో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. సంజెలి రైల్వే క్రాసింగ్ సమీపంలో తాత్కాలిక రహదారి ద్వారా నిర్మాణంలో ఉన్న రైలు ఓవర్‌బ్రిడ్జిని దాటుతుండగా ట్రయిలర్ వ్యాన్ మీద బోల్తా పడిందని ఝబువా పోలీసు సూపరింటెండెంట్ పద్మవిలోచన్ శుక్లా పిటిఐకి తెలిపారు. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఝబువాలో జరిగిన ప్రమాదంలో ప్రాణనష్టం తీవ్ర వేదనకు గురైందని, తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నానని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను అని ప్రధానమంత్రి కార్యాలయం ఎక్స్‌లో ప్రధానమంత్రిని ఉటంకిస్తూ పేర్కొంది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి ప్రతి మృతుడి బంధువులకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50,000 ఇవ్వనున్నట్లు పేర్కొంది. రెండు కుటుంబాలకు చెందిన బాధితులు భావ్‌పురాలో జరిగిన వివాహం నుండి వారి స్వస్థలమైన శివ్‌గఢ్ మహుదా గ్రామానికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ శుక్లా తెలిపారు. మరణించిన వారిని ముఖేష్ ఖాపేడ్ (40), సావ్లి ఖాపేడ్ (35), వినోద్ ఖాపేడ్ (16), పాయల్ ఖాపేడ్ (12), మధి బమానియా (38), విజయ్ బమానియా (14), కాంతా బమానియా (14), రాగిణి (9) మరియు అక్లి పర్మార్ (35) గా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం పంపామని, గాయపడిన వారిని చికిత్స కోసం తాండ్లా ఆసుపత్రికి తరలించామన్నారు. ప్రమాదం తర్వాత ట్రక్ డ్రైవర్ అక్కడి నుండి పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుగుతోందని అధికారి తెలిపారు. కాగా, ప్రమాదంపై విచారం వ్యక్తం చేస్తూ, మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 సహాయం ప్రకటించినట్లు ఒక అధికారి తెలిపారు.

### జస్టిస్ యశ్వంత్‌వర్మపై 'అభిశంసన' ప్రవేశపెట్టడంలో...

# అన్ని రాజకీయపార్టీలతో చర్చిస్తాం

### కేంద్ర మంత్రి కిరెణ్ రెజిజు స్పష్టీకరణన్యాయవ్యవస్థలో అవినీతిని 'రాజకీయ దృష్టికోణం'లో మాత్రమే చూడలేమని వెల్లడి



**న్యూఢిల్లీ :** జస్టిస్ యశ్వంత్‌వర్మకు వ్యతిరేకంగా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే విషయంలో అన్ని రాజకీయపార్టీలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని, న్యాయవ్యవస్థలో అవినీతిని కేవలం రాజకీయదృష్టికోణంలో మాత్రమే చూడకుండా అన్ని విధాలా అధ్యయనం చేస్తామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రెజిజు చెప్పారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు నియమించిన కమిటీ సూచించిన అవినీతి ఆరోపణల కేసులో చిక్కుకున్నజస్టిస్ యశ్వంత్‌వర్మను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ఈ కసరత్తును చేపట్టాలన్న ఉద్దేశంతో ఉన్నదని రెజిజు తెలియజేశారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు వ్యతిరేకంగా జులై 21న ప్రారంభంకానున్న వర్షాకాలపు పార్లమెంట్ సమావేశాలలో తీర్మానాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం ఇప్పటికే అనిన్ని రాజకీయ పార్టీలతో చర్చలు ప్రారంభించిందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జస్టిస్ వర్మను తొలగించే విషయంలో ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతో సమష్టిగా తీర్మా నాన్ని ప్రవేశపెట్టాలని ఆకాంక్షిస్తోంద న్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రెజిజు మాట్లాడుతూ తాను చిన్న రాజకీయ పార్టీలతో కూడా సంప్రదించనున్నానని, జస్టిస్ యశ్వంత్‌వర్మకు వ్యతిరేకంగా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే విషయంలో ఇప్పటికే తాను పెద్ద రాజకీయ పార్టీలను సంప్రదించడం జరిగిందన్నారు.'ప్రభుత్వం ఈ అవినీతికి సంబంధించిన విషయాన్ని కేవలం ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన అజెండాగా మాత్రమే భావించడం లేదని, న్యాయవ్యవస్థ అవినీతికి లేదా మరే ఇతర అంశానికి సంబంధించి వ్యతిరేకంగా నిర్వహించే పోరాటం అనేది అన్ని రాజకీయ పార్టీల విధానంగా ఉండాల్సిన అవసరం ఉన్నది' అని ఆయన చెప్పారు. ప్రభుత్వం న్యాయవ్యవస్థలోఅవినీతి అంశాన్ని కేవలం రాజకీయ దృష్టికోణంలో మాత్రమే చూడదల్చుకోలేదని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరించిన తర్వాతే పార్లమెంట్‌లో జస్టిస్ యశ్వంత్‌వర్మ అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడతామని మంత్రి స్పష్టం చేశారు. అనేక పార్టీలు ఈ విషయాన్ని అంతర్గతంగా చర్చించిన తర్వాత కూడా వెనక్కి తీసుకునే అవకాశం ఉందన్నారు.ఈ తీర్మానంలోక్‌సభలో వస్తుందా? లేదా, రాజ్యసభలో వస్తుందా? అని అడిగిన విలేకరుల ప్రశ్నకు మంత్రి కిరెణ్ రెజిజు సమాధానమిస్తూ నిర్ణయం సభ ఆధారంగా తీసుకోబడుతుందన్నారు. 1968 జడ్జీల (విచారణ) చట్టం ప్రకారం ఒక న్యాయమూర్తిని తొలగించేందుకు అనుమతి ఇచ్చిన తర్వాత స్పీకర్ లేదా త చైర్మన్ సందర్భాన్ని బట్టి తొలగింపు కోరిన కారణాలను పరిశోధించడానికి ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి, 25హైకోర్టులలో ఏదైనా ఒక హైకోర్టు ప్రధానన్యాయమూర్తి, ఒక ప్రముఖ న్యాయనిపుణుడు ఉంటారు. అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఏర్పాటు చేసిన హౌస్ కమిటీ ఇప్పటికే తన నివేదికను సమర్పించింద, ప్రస్తుత కేసు కొంచెం భిన్నంగా ఉందని రెజిజు చెప్పారు. కాబట్టి ఈ విషయంలో ఏమి చేయాలో మేం నిర్ణయం తీసుకుంటాం అని రెజిజు వివరించారు.జులై 21నుంచి ప్రారంభమై ఆగష్టు 12వరకు జరిగే వర్షాకాల సమావేశాల్లో తొలగింపు ప్రక్రియ రెండు సభల్లో ఆమోదం పొందుతుందన్న ఆశాభావాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రెజిజు వ్యక్తంచేశారు. జస్టిస్ వర్మ ఢిల్లీ హైకోర్ట్ న్యాయమూర్తిగా ఉన్నప్పుడు దేశరాజధాని ఢిల్లీలో మార్చిలో ఆయన నివాసంలో మంటలు చెలరేగిన సందర్భంలో అనేక కాలిపోయిన నగదు బస్తాలు బయటపడి చర్చనీయాంశమైన విషయం విదితమే.

### పాక్‌కు ఎడిబి 800 మిలియన్ డాలర్ల సాయం..

# భారత్ తీవ్ర అభ్యంతరం




**న్యూఢిల్లీ :** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ వంటి దేశాలకు సాయం చేస్తే ముప్పు కొని తెచ్చుకున్నట్టేనని భారత్ చేసిన అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ దాయాది దేశానికి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎడిపి) భారీ ఆర్థిక పా ్యకేజీని ప్రకటించింది. 800 మిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి సలహాదారు ఖుర్రం షా జాద్ సామాజిక మాధ్యమంలో ధ్రువీకరించా రు. పాలసీ ఆధారిత లోన్ (పిబిఎల్) కింది 30 0 మిలియన్ డాలర్లు, ప్రోగ్రాం ఆధారిత గ్యా రెంటీ (పిజిబి) కింద 500 మిలియన్ డాలర్ల ఆ ర్థిక సాయాన్ని ఎడిబి మంజూరు చేసినట్టు ఆయ న తెలిపారు. పాక్‌కు ఆర్థిక ప్యాకేజీ విషయాన్ని ఫిలిప్పీన్‌లోని ఎడిబి సైతం ఒక ప్రకటనలో ధ్రువీకరించింది. 'ఇంప్రూవ్డ్ రిసోర్స్ మొబిలైజేషన్ అండ్ యుటిలైజేషన్ రిఫార్మ్ ప్రోగ్రాం' లోని సబ్ ప్రోగ్రాం 2 కింద ఈ ఆర్థిక సాయం అందిస్తున్నట్టు చెప్పింది. పాకిస్థాన్ స్థూల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవడంలో గణనీయ ప్ర గతి సాధించిందని పాక్ ఎడిబి కంట్రీ డైరెక్టర్ ఎ మ్మా ఫ్యాన్ తెలిపారు. విధానపరమైన, వ్యవస్థాపరమైన సంస్కరణలతో పబ్లిక్ ఫైనాన్స్ పటిష్టత, స్థిరమైన వృద్ధి సాధించేందుకు పాక్ కట్టుబడి ఉందని, దానికి ఈ ఆర్థిక ప్యాకేజీ బలం చేకూరుస్తుందని చెప్పారు. ఇందువల్ల పన్నుల విధా నం మెరుగుపరచుకునేందుకు వీలుకలుగుతుందని, ఇన్వెస్టిమెంట్ ఫెసిలిటేషన్, ప్రైవేటు రంగ అభివృద్ధిని ప్రమోట్ చేయడ ం వల్ల ఆర్థికలోటు, ప్రభుత్వ రుణాల భారం తగ్గుతుందని అన్నారు.

**భారత్ తీవ్ర అభ్యంతరం**

కాగా, పాకిస్థాన్‌కు ఎడిబి భారీ ఆర్థిక సాయంపై ఇండియా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మిలటరీ అవసరాల పేరుతో అభివృద్ధి నిధులను పాక్ దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. పాకిస్థాన్ జిడిపి లో పన్నుల వసూళ్లు గత కొంతకాలంగా తగ్గిపోయాయని తెలిపింది. పన్నుల వసూళ్లు 2018 లో 13 శాతం ఉం డగా, 2023 ఆర్థిక సంవత్సరానికి 9.2 శాతానికి పడిపోయాయని, ఇదే కా లానికి రక్షణ వ్యయాన్ని పాకిస్థాన్ పెంచుకుంటోందని భారత్ వివరించింది.

### న్యాయ వ్యవస్థలో అవినీతి, దుష్ప్రవర్తన కేసులు...

# ప్రజల్లో విశ్వాసాన్ని క్షీణింపజేస్తాయి

### భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్
### 'న్యాయచట్టబద్ధత-ప్రజావిశ్వాసం కాపాడుకోవడం' అంశంపై
### యుకె సుప్రీంకోర్టు రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగం

**న్యూఢిల్లీ :** న్యాయవ్యవస్థలో అవినీతి, దుష్ప్రవర్తన సంఘటనలు ప్రజల విశ్వాసంపై ప్రభావం చూపుతాయని, అంతేకాకుండా మొత్తం సమగ్ర వ్యవస్థపై విశ్వాసం క్షీణింపజేస్తుందని భారత ప్రధా న న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్. గవాయ్ అన్నారు.యునైటెడ్ కింగ్‌డమ్‌లోని సుప్రీంకోర్టులో 'న్యాయ చట్టబద్ధత ప్రజా విశ్వాసాన్ని రక్షించుకోవడం'అనే అంశం పై జరిగిన రౌండ్ టేండ్ సమావేశంలో సిజెఐ బిఆర్.గవాయ్ ప్రసంగించారు. పదవీ విరమణ తర్వాత న్యాయమూర్తులు తీసుకునే ఉద్యోగాల గురించి కూడా బిఆర్.గవాయ్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఒక న్యాయమూర్తి పదవీవిరమణ చేపట్టిన వెంటనే ప్రభుత్వంలో మరొక నియామకాన్ని చేపడితే, లేదా ఎన్నికలలో పోటీచేయడానికి బెంచ్‌కు రాజీనామా చేస్తే, అది ముఖ్యమైన నైతిక ఆందోళనలను లేవనెత్తుతుందని, ప్రజల పరిశీలనలను ఆహ్వానిస్తుందని తెలియజేశారు. అవినీతి అంశంపై భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ మాట్లాడుతూ ఈ సంఘటనలు వెలుగులోకి ఎప్పుడైతే వస్తాయో అప్పుడు సుప్రీంకోర్టు స్పందిస్తుందన్నారు. దుష్ప్రవర్తనకు తక్షణమే తగిన చర్యలను తీసుకుంటుందని చెప్పారు. 'ప్రతీ వ్యవస్థ ఎంత బలంగా ఉన్నా వృత్తిపరమైన దుష్ప్రవర్తన సమస్యలకు లోనవుతుంది. విచారకరంగా, న్యాయవ్యవస్థలో కూడా అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించిన సందర్భాలు వెలుగుచూస్తాయి. ఇటువంటి సంఘటనలు అనివార్యంగా ప్రజావిశ్వాసంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయి. మొత్తం వ్యవస్థకు సంబంధించిన సమగ్రతపై విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తాయి. అయి తే ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడల్లా సుప్రీంకోర్టు నమ్మకాన్ని పునర్నిర్మించే మార్గాలను అనుసరిస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్ణయాత్మక, పారదర్శక చర్యలను తీసుకుంటుంది' అని సిజెఐ చెప్పారు. అలహాబాద్ హైకో ర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ తన అధికారిక నివాసం నుంచి పెద్ద మొ త్తంలో నగదును కనుగొన్న అనంతరం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్. గవాయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. బిఆర్. గవాయ్ మా ట్లాడుతూ ' ప్రతీ ప్రజాస్వామ్యంలో న్యా యవ్యవస్థ తప్పనిసరిగా న్యాయం అం దించడమే కాకుండా సత్యాన్ని అధికారంలో ఉంచే అర్హత కలిగిన సంస్థగా చూ డాలి. 'న్యాయవ్యవస్థ చట్టబద్ధత', 'ప్రజావిశ్వాసం' అనే పదాలు ఒకదానితో ఒక టి అనుసంధానించబడి ఉన్నాయి' అని చెప్పారు.


### కాంగ్రెస్ పునరుజ్జీవానికి

# హర్యానా నేతలతో రాహుల్ భేటీ




**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ సంస్థాగత పునరుజ్జీవ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ బుధవారం హర్యానాలో కాంగ్రెస్ సీనియర్ నేతలు, ఎఐసిసి, పిసిసి అబ్జర్వర్లతో భేటీ అయ్యారు. హర్యానాలో దశాబ్దకాలంగా కాంగ్రెస్ అధికారానికి దూరంగా ఉంది. అదే విధంగా 11 సంవత్సరాలుగా రాష్ట్రంలో జిల్లా స్థాయి కమిటీలు లేవు. ఈ ప్రక్రియను ప్రారంభించడానికే రాహుల్ గాంధీ హర్యానాలో పర్యటిస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విమానాశ్రయానికి చేరుకున్న అరగంట తర్వాత మధ్యాహ్నం హర్యానా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (హెచ్‌పిసిసి) ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. రెండున్నర గంటల పాటు జరిపిన పర్యటనలో రాహుల్ గాంధీ పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎఐసిసి, పిసిసి పరిశీలకులతో మరో సమావేశం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, పార్టీ రాష్ట్ర యూనిట్ చీఫ్ ఉదయ్ భాన్, బీరేందర్ సింగ్, జనరల్ సెక్రటరీ కుమారి సెల్జా, సీనియర్ నాయకులు రణదీప్ సింగ్ సుర్జేవాలా, అజయ్ సింగ్ యాదవ్, ఎంపి దీపేందర్ సింగ్ హుడా, అశోక్ తన్వర్ వంటి మాజీ హెచ్‌పిసిసి చీఫ్‌లు సీనియర్ నాయకులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీ యూనిట్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన సూచనలు, హర్యానాలో డిసిసి, కాంగ్రెస్‌ను ఎలా బలోపేతం చేయవచ్చో సూచించారని పార్టీ నాయకులు తెలిపారు. ఆ తరువాత పార్టీ హర్యానా యూనిట్ సంస్థాగత కేడర్‌ను ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించనున్నందున రాహుల్ గాంధీ ఎఐసిసి, పిసిసి పరిశీలకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశం తర్వాత సీనియర్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి బీరేందర్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా హర్యానాలో కాంగ్రెస్‌కు సంస్థాగత నిర్మాణం లేదని చెప్పారు. హర్యానాలో సంస్థాగత నిర్మాణం పూర్తయినప్పుడు పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. హర్యానాలో కాంగ్రెస్ గతంలో అంతర్గత కలహాలను చూసిందని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, 'అందరూ ఐక్యంగా ఉన్నారు' అని సింగ్ స్పష్టం చేశారు. పరిశీలకుల సమావేశంలో పాల్గొన్న అమిత్ సిహాగ్ తరువాత విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకత్వం శక్తివంతమైన సంస్థను నిర్మించడానికి ప్రయత్నిస్తోందని, పార్టీ సీనియర్ నాయకులు ఇందులో పాత్ర పోషిస్తారని అన్నారు. ఇక హర్యానాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులను నియమించడానికి పార్టీ పరిశీలకులను నియమించింది. 'సంఘతన్ సృజన్ అభియాన్' (సంస్థ పునరుజ్జీవన ప్రచారం)లో భాగంగా మంగళవారం రాహుల్ గాంధీ భోపాల్‌ను సందర్శించారు.

# మరో యూట్యూబర్ అరెస్టు




**రూపనగర్ :** పహల్గాంలో ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా పాక్‌కు గూఢచర్యం చేస్తున్న ఆరోపణలతో మరో యూట్యూబర్‌ను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రూపనగర్ జిల్లాలోని మహలాన్ గ్రామానికి చెందిన జస్బీర్ సింగ్ జాన్ మహల్ అనే పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తున్నాడు. ఇతడి ఛానెల్‌కు 1.1 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. నిందితుడికి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారి, ఐఎస్ఐకి పనిచేస్తున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న షకీర్ అలియాస్ జుట్ రాంధావాతో సంబంధాలు కొనసాగిస్తున్నాడు. పాక్ రాయబార కార్యాలయ అధికారి ఎహసాన్ ఉర్ రహీం అలియాస్ డానిష్‌తో కూడా టచ్‌లో ఉన్నాడు. ఇటీవల గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో ఇతడికి దగ్గరి సంబంధాలు ఉన్నట్లు తేలింది. డానిష్ ఆహ్వానం మేరకు ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలో జరిగిన జాతీయ దినోత్సవానికి కూడా సింగ్ హాజరయినట్లు గుర్తించారు. 2020, 21, 24లలో శత్రుదేశంలో ఇతడు పర్యటించాడు. నిందితుడికి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించగా.. దాయాది దేశానికి చెందిన అనేకమంది నంబర్లు బయటపడ్డాయి. జ్యోతి అరెస్టు నేపథ్యంలో వాటిని తొలగించేందుకు ప్రయత్నించాడనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నాం. కాగా.. పాక్‌కు గూఢచర్యం కేసులో పంజాబ్‌లో ఇప్పటివరకు ఏడుగురు అరెస్టు అయ్యారు. పాకిస్థాన్ నిఘా సంస్థలకు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా ఇటీవల అరెస్టయిన సంగతి తెలిసిందే. 2023లో పాక్‌కు వెళ్లిన సమయంలో ఆమెకు డానిష్‌తో పరిచయమైంది. అనంతరం ఆమె ఆ దేశ గూఢచర్య సంస్థ ప్రతినిధులతో టచ్‌లోకి వెళ్లినట్లు తెలిసింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో జ్యోతి మల్హోత్రాకు ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లు, ఉగ్ర కార్యకలాపాల్లో పాలుపంచుకున్నట్లు ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు పేర్కొన్నారు. అయితే, ఆమె పూర్తి స్పృహతోనే పాకిస్థానీ ఇంటెలిజెన్స్ అధికారులతో సంప్రదింపులు కొనసాగించిందని అన్నారు.

### ఆక్సిజన్, ఐసోలేషన్ బెడ్లు, వెంటిలేటర్లు

# అందుబాటులో ఉంచండి

### రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు జారీ



**న్యూఢిల్లీ :** దేశంలో రోజు రోజుకు కొవిడ్ విజృంభిస్తోంది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆక్సిజన్, ఐసోలేషన్ బెడ్లు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించుకోవాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసినట్లు అధికారిక వర్గాలు బుధవారం తెలిపాయి. ఈనెల 2,3న డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డిజిహెచ్ఎస్) డాక్టర్ సునీతా శర్మ అధ్యక్షతన వరుసగా సాంకేతిక సమీక్ష సమావేశాలు జరిగాయి. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ (ఇఎంఆర్) సెల్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్), ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడిఎస్‌పి), ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల ప్రతినిధులతో ప్రస్తుత కొవిడ్ పరిస్థితి, సంసిద్ధత చర్యలను అంచనా వేయడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఐడిఎస్‌పి పరిధిలో రాష్ట్ర, జిల్లా నిఘా విభాగాలు ఇన్‌ఫ్లూయెంజా లైక్ ఇల్నెస్ (ఐఎల్ఐ), తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ ఇల్నెస్ (ఎస్ఎఆర్ఐ)లను నిశితంగా పరిశీలిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. అడ్మిట్ అయిన అన్ని ఎస్ఎఆర్ఐ కేసులకు, మార్గదర్శకాల ప్రకారం 5 శాతం ఐఎల్ఐ కేసులకు పరీక్షలు సిఫార్సు చేయబడ్డాయి. పాజిటివ్ ఎస్ఎఆర్ఐ నమూనాలను ఐసిఎంఆర్ విఆర్‌డిఎల్ నెట్‌వర్క్ ద్వారా హోల్ జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపబడతాయని వర్గాలు పేర్కొన్నాయి. ఈనెల 4 నాటికి, భారతదేశంలో 4,302 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. గత 24 గంటల్లో 864 కేసులు పెరిగాయి. చాలా కేసులు తేలికపాటివివని, గృహ సంరక్షణలో నిర్వహించబడుతున్నాయని అధికారిక వర్గాలు తెలిపాయి. జనవరి 1 నుండి, 44 మరణాలు సంభవించాయి. కాగా, ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించాలని రాష్ట్రాలకు సూచించినట్లు వర్గాలు పేర్కొన్నాయి. ప్రజలు చేతి పరిశుభ్రత, దగ్గు మర్యాదలు పాటించాలని, అనారోగ్యంగా ఉన్నప్పుడు రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాలని, తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు లక్షణాలు తీవ్రమైతే స్వీయ పర్యవేక్షణ, వైద్య సంరక్షణ పొందాలని అధికారిక వర్గాలు సూచించాయి. తప్పుడు సమాచారం, పుకార్లను నివారించడానికి ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్, పిఐబి విడుదలలు వంటి విశ్వసనీయ సమాచారాన్ని అనుసరించాలని వారు అన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉందిదని, సకాలంలో జోక్యం చేసుకోవడం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ ద్వారా ప్రజారోగ్య భద్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## పెండ్లిపాకల రిజర్వాయర్‌కు నిధులు కేటాయించండి

ప్రజాపక్షం/దేవరకొండ: దేవరకొండ నియోజకవర్గంలోని పెండ్లీపాకల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించి సత్వరమే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, దేవరకొండ నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కోరారు. ఎంఎల్‌ఏ బాలునాయక్‌తో పాటు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.



## దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాపక్షం/డిండి: డిండి ప్రభుత్వ ఐటిఐ, ఏటిసిలో కోప, డ్రాట్స్‌మెన్, సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ(ఇంగ్లీష్), వెల్డర్ మరియు కొత్త అడ్వాన్స్ కోర్సులు మ్యాన్యుఫ్యాక్చరింగ్, ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమెషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్(మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్ సిఎన్‌సి మెసినింగ్ టెక్నిషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగ సంవత్సరాల వయస్సుపై బడిన విద్యార్థులు అడ్మిషన్ కొరకు 02062025 నుండి 21062025 లోగా ఆన్‌లైన్ https://iti.telangana.gov.in లో రిజిస్ట్రేషన్/ దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ వీరపల్లి రాధాకృష్ణ తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు ఎస్ఎస్‌సి మెమో, బోనోఫైడ్, కుల ధృవీకరణ పత్రం, ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్, ఫోటోతో ఇంటర్నెట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసే ముందు ఎస్ఎస్‌సి మెమోలో పేరు మరియు పుట్టినతేది ప్రకారం ఆధార్ కార్డులో ఉండాలని ఆన్‌లైన్ అప్లికేషన్ చేయడానికి రూ. 100 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని తెలిపారు.



## ఫీజులో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

డిఇఒకు టియుడబ్ల్యుజె (ఐజెయు) వినతి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లా పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారి పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జర్నలిస్టు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం డిఇఒ బిక్షపతికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన డిఇఒ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇప్పించేందుకు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలయ్యేందుకు కృషి చేస్తానని డిఇఒ హామీ ఇచ్చారు. ఏదైనా పాఠశాల యజమాన్యం వినకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.వెంటనే ప్రొసీడింగ్ ఇవ్వాలని అధికారులను వెంటనే ఆదేశించారు. డిఇఒకు వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా నాయకులు పులిమామిడి మహేంద్ర రెడ్డి, టౌన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, జర్నలిస్టులు జిల్లా యాదయ్య,తెల్గమళ్ళ దశరథ, గంగాధర్ వెంకటేశ్వర్లు,సోమ చంద్రశేఖర్, అంజయ్య, అశోక్, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

## 9న సిపిఐ మండల మహాసభ

మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



ప్రజాపక్షం/చింతపల్లి : ఈ నెల 9వ తేదీన మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లోని బిజె గార్డెన్‌లో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 15వ మహాసభను జయప్రదం చేయాలని మునుగోడు మాజీ ఎంఎల్‌ఏ ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సిపిఐ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. డిండి ఎత్తిపోతల పథకం ద్వారా మండలానికి సాగునీరందించాలని డిమాండ్ చేశారు. మాల్‌లో ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలని, తదితర ప్రజా సమస్యలను పరిష్కరించుటకు భవిష్యత్తులో సిపిఐ నిర్వహించే పోరాటాలకు ఈ మహాసభను వేదికగా చేసుకుని ముందుకు సాగడం జరుగుతుందన్నారు. పార్టీ శ్రేణులు సకాలంలో హాజరయి ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,


## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

ముందస్తు అడ్మీషన్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు : ఎఐఎస్ఎఫ్ డిమాండ్



ప్రజాపక్షం/దేవరకొండ: ఈనెల 12వ తేది నుండి పాఠశాలలు పునప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం దేవరకొండ ఎంఈవో కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్ మాట్లాడుతూ దేవరకొండ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, దుస్తులు, సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు, సరిపడా ఉపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు అనేక సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవరకొండ పట్టణంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఎలాంటి అనుమతులు లేనప్పటికి విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని, ఒక బ్రాంచ్ పర్మిషన్‌తో రెండు, మూడు బ్రాంచ్‌లు నడుపుతున్నారని, ఒలంపియాడ్, టెక్నో, సిబిఎస్ఈ తోక పేర్లు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూన్నారని అన్నారు. పర్మిషన్ లేని పాఠశాలలను వెంటనే సీజ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల సాయి, నాయకులు కిరణ్, ప్రశాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సిపి



ప్రజాపక్షం/తుర్కపల్లి : యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలంలోని తిర్మలాపురం గ్రామం వద్ద 6 తేదీన ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ భద్రతా ఏర్పాట్లను బుధవారం రాచకొండ సిపి సుధీర్ బాబు పరిశీలించారు. 6వ తేదీన ఆలేరు నియోజకవర్గ స్థాయిలో సుమారు 1500 వందల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి, శంకుస్థాపన చేయడానికి వస్తున్న సీఎం సభా ఏర్పాట్లు, శాంతి భద్రతల ఏర్పాట్లను పరిశీలించినట్లు, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలు, రూట్ బందోబస్తు, ఇతర భద్రత సౌకర్యాలను పర్యవేక్షించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రజలు సభకు చేరుకుని, తిరిగి మళ్ళీ ఇంటికి వెళ్లే ప్రతి బస్సులో ఒక పోలీసు అధికారిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పెద్ద ఎత్తున సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడం జరుగుతుందని, ప్రజలు కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సహకరించాలని, రెవెన్యూ శాఖకు, పోలీసు శాఖలకు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట గుట్ట సిఐ శంకర్ గౌడ్, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్, రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పిల్లర్లతోనే ఇంటి నిర్మాణం

ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వ నిబంధనలు సరికావు

జిల్లా కలెక్టర్లు నిర్మాణ ఖర్చులు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

మునుగోడు నియోజకవర్గంలో పదివేల ఇల్లు నిర్మించేందుకు కృషి

పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన కామెంట్స్



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ప్రభుత్వం పెట్టిన నిబంధనలు సరికావని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రస్తుతం 400 నుండి 600 స్క్వేర్ ఫీట్లలో మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనా మార్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇంటిని పిల్లర్లు ఏర్పాటు చేసుకొని నిర్మించాలని లబ్ధిదారులకు సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సంస్థ నారాయణపురం మండలాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించే కార్యక్రమాన్ని దామెర గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 కాకుండా మరో 10 వేల ఇండ్లను మంజూరు చేస్తామని ఇప్పటికే తాను జిల్లా మంత్రితో మాట్లాడానని చెప్పారు. 18 నెలల కాంగ్రెస్ పాలనలో మొదటగా పెద్ద ఎత్తున ఇండ్ల మంజూరు సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇప్పించే బాధ్యత తనదని ఎవరు అధైర్య పడవద్దని చెప్పారు. గత ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన అర్హులైన వారికే పథకాలు అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని,అనర్హులకు ఇండ్లు వస్తే రద్దు చేస్తామని హెచ్చరించారు.సంక్షేమ పథకాలకు దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం కుదరదని ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే డబ్బులు ఇండ్లకు సరిపోవని,సిమెంట్ కంపెనీలతో మాట్లాడి ధర తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు కట్టించి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పంపిణి చేస్తున్నారని అన్నారు. అత్యంత నిరుపేదలకు మొదటగా ప్రాధాన్యం ఇస్తూ,పార్టీ కార్యకర్తలకు కాకుండా నిరుపేదలకు లబ్ది చేకూరెలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభపరిణామం అన్నారు. గతంలో జరిగిన తప్పులను పునరావృతం కాకుండా పేదలకు లబ్ధి చేకూర్చేందుకు పని చేయడం సంతోషం అన్నారు. డబల్ బెడ్ రూమ్ పేర్లతో గత ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుతం నియోజకవర్గానికి 3500 కాకుండా మరి కొన్ని ఇండ్లు పెంచాలని కోరారు. ఇంటి స్థలాలు లేని వారికీ కూడా ఇండ్లు నిర్మించి ఆత్మ గౌరవంతో బతికేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సొంత ఇల్లు ఆత్మ గౌరవ ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, నారాయణపురం మండల స్పెషల్ ఆఫీసర్ జయశ్రీ, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



ప్రజాపక్షం/వలిగొండ : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి చట్టం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం వలిగొండ మండలం నాగారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని భూ సమస్యలపై దరఖాస్తులను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల తహసిల్దార్ దశరథ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

### భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : కలెక్టర్

ప్రజాపక్షం/నల్లగొండ : అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు .భూ భారతి చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవిన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని, రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ లో భాగంగా బుధవారం పెద్దవూర మండలం వెలమ గూడ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. సుమారు 70 వరకు దరఖాస్తులు సమర్పించగా, వీటిలో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్లు, సక్సేషన్ల కరెక్షన్ ,భాగ పంపిణీ, శివాయ్ జమేదార్, పట్టా పాస్ బుక్ లో తప్పుల సవరణకు సంబంధించి ఎక్కువగా వచ్చాయి. ఈ సదస్సులో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్,పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు ,ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,హాబీబ్ అలీ, తదితరులు ఉన్నారు.



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: భూ సమస్యలు పరిష్కరించడానికే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని మేళ్ళచెర్వు మండలం రేవూరు,హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో జరిగిన రెవిన్యూ సదస్సులలో ఆయన పాల్గొన్నారు. గరిడేపల్లి మండలంలో 11 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరాకస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. అలాగే రేవూరు,మేళ్ళచెర్వులలోని రేషన్ దుకాణాలు తనిఖీ చేసి ప్రజలు ఇబ్బందులు పడకుండా సన్నబియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. అనంతరం మేళ్ళచెర్వులోని శ్రీనివాససాయిశివయ్య రైస్‌మిల్ ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు,తహశీల్దార్లు రాజేందర్ రెడ్డి,నాగార్జున రెడ్డి,ఆర్ఐలు సుశీల,మోషిన్ బాబా,జానకి రాంరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ భూ భారతి సదస్సు

ప్రజాపక్షం/డిండి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో భూ భారతి చట్టాన్ని అమలు చేసేందుకు నిర్వహిస్తున్న సదస్సులు ప్రజలకు పరిష్కారం చూపే విధంగా రైతులు తమ భూ సమస్యలను గ్రామ సదస్సుల్లో ఆర్జీలు అందించే రెవెన్యూ సదస్సులో సమస్యలను వివరించి పరిష్కరించే విధంగా ఏర్పాటు చేస్తున్న సదస్సులను మండలంలో రెండవ రోజు ఖానాపూర్ గ్రామంలో జరిగిన సదస్సుకు అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ హాజరయ్యారు. సదస్సులో ప్రజల ఆర్జీలు రెవెన్యూ యంత్రాంగం తీసుకుంటున్న జాగ్రత్తలు పరిష్కారం చూపే విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో రమణా రెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్యాలను నిర్మూలిద్దాం

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/నల్లగొండ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. కాలుష్యం వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 5 న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ బుధవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.వివిధ రకాల కాలుష్యాల వల్ల ప్రతి నిత్యం సమాజం అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నదని, అందువల్ల అన్ని రకాల కాలుష్యాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ప్లాస్టిక్ స్థానంలో పేపర్ ,గుడ్డ కు సంబంధించిన పరికరాలు వాడాలని, స్టీల్ బాటిళ్లు, టిఫిన్ బాక్సులు, క్లాత్ బ్యాగుల వంటివి ఉపయోగించాలని కోరారు. కాలుష్య నియంత్రణ మండలి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న ,నాగరాజు,సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**చికిత్స చేసేందుకు ముందుకు రావాలి** : దివ్యాంగులు, మానసిక వికలత్వంతో బాధపడే చిన్నారులు, రక్తహీనత ,ఇతర నరాల వ్యాధులతో బాధపడేవారికి చికిత్స ద్వారా సహాయం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌తో కోరారు.బుధవారం ఈసీఐఎల్ కి చెందిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు,హెచ్ఆర్ మేనేజర్ దుర్గా ప్రసాద్‌లు జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో కలిసి సామాజిక బాధ్యత కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ సైకిళ్ళు,కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు,మూడు చక్రాల సైకిళ్ల వంటివి తాము పంపిణీ చేస్తున్నామని, జిల్లాకు 100 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో సుమారు 52 వేల మంది విభిన్న సామర్థ్యాలు (దివ్యాంగులు) కలిగిన వారు ఉన్నారని, ఇందులో గతంలో ఫ్లోరైడ్ వ్యాధికి గురైన వారితో పాటు,మానసిక వికలత్వం కలిగిన వారు,నరాల బలహీనత ఉన్న వారు,700 మంది చిన్నారులు మానసిక వికలత్వంతో బాధపడుతున్న వారు అలాగే కదలలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైన వారున్నారని తెలిపారు.ఈ సమావేశంలో సిడిపిఓ హరిత, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం ప్రోగ్రాం అధికారి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కామ్రేడ్ రావి నారాయణరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

నివాళులర్పించిన సిపిఐ నాయకులు

ప్రజాపక్షం/దేవరకొండ: తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపి అమరజీవి కామ్రేడ్ రావినారాయణ రెడ్డి 118వ జయంతిని పురస్కరించుకొని బుధవారం దేవరకొండలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్ (సిపిఐ కార్యాలయంలో ) రావి నారాయణరెడ్డి చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి అగ్రభాగాన ఉండి పోరాటం నిర్వహించాడన్నారు. రావి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, నేటియువత రావి నారాయణరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని నర్సింహారెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సినియర్ నాయకులు పాండురంగారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు, పట్టణ సహాయ కార్యదర్శి జ్యోతిబస్, నాయకులు మల్లేష్, అంజయ్య, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి శివకుమార్, సహాయ కార్యదర్శి సాయి, కేశవులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపి కామ్రెడ్ రావి నారాయణరెడ్డి ఆశయసాధన కోసం కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రెడ్ రావి నారాయణరెడ్డి 118వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తో కలిసి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పెంచ్రా కృష్ణ, రేగటి లింగయ్య, శ్రీనివాస్, హేమలత, కోటమ్మ, ఎండి పాషా పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ఆత్మకూర్(యం): సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి 118 జయంతిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి ఉప్పల ముత్యాలు, మారుపాక వెంకటేశం మాట్లాడుతూ 11 ఆంధ్ర మహాసభలో భువనగిరిలో నిర్వహించగా రావి నారాయణరెడ్డి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సిపిఐ సీనియర్ నాయకుడు సుల్తాన్ పురుషోత్తం, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, గుర్రం రాజమణి, కసరబోయిన సత్తయ్య, మారుపాక అంజయ్య, కలువల నరసయ్య, అంబోజు రాములు మరిపెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపక్షం/వలిగొండ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలోని స్వతంత్ర సమరయోధులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరజీవి కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 11వ జయంతి సందర్భంగా రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, పట్టణ కార్యదర్శి రవీందర్, మండల నాయకులు బొడిగె సుదర్శన్, మచ్చ లక్ష్మీ నారాయణ, కనకబోయిన ఆంజనేయులు, తాలూకా యాదగిరి, పారుపల్లి నరసింహ, సొప్పరి



వెంకటేశం ఎడవెల్లి వేమన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: స్వాతంత్ర సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సారధి కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 119వ జయంతిని పురస్కరించుకొని మంగళశారం యాదగిరిగుట్ట సిపిఐ పట్టణ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యవర్గసభ్యులు బంగారు నివాళులు అర్పించారు.

ప్రజాపక్షం/భువనగిరి : సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన విప్లవ సేనాని రావి నారాయణరెడ్డి 118వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ నిజాం సంస్థానంలో రాచరిక వ్యవస్థ పై తిరుగుబాటు చేసి భారత యూనియన్‌లో కలిపేటందుకు నైజామును గద్దె దించాలని సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ముద్దసాని రాములు తదితరులు పాల్గొన్నారు.



# దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/చందుర్తి :** అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా ఇందిరమ్మ ఇ ల్లు అందజేస్తూ పేదల స్వంత ఇంటి కలను ప్రభుత్వం సాకారం చేస్తుందని ప్రభుత్వ విప్ , స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సనుగుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశా రు.గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చౌడలమ్మ కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.రుద్రంగిఏఎంసి వైస్ చై ర్మన్ బొజ్జ మల్లేశం , మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్ , పొద్దుపొడుపు లింగారెడ్డి , మాజీ ఎంపిటిసి మ్యాకల గణేష్ , స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రాచపల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సులో 61 దరఖాస్తులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు బుధవారం నిర్వహించినట్లు తహసీల్దార్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 61 ధరఖాస్తులు వివిధ భూమ సమస్యలపై వచ్చాయని, మిగతా గ్రామాలలో జరిగే భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు, భూసమస్యలున్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్ఐ నాగరాజుతో పాటు రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## 6,7,8, తేదీలో రైతు మహోత్సవ సదస్సు

జిల్లా వ్యవసాయ అధికారిణి రాధిక



**ప్రజాపక్షం /హుస్నాబాద్:**హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ఈ నెల 6 ,7, 8, తేదీల్లో సిద్దిపేట జిల్లా కలెక్టర్, మరియు రాష్ట్ర వ్యవసాయశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న రైతు మహోత్సవ ( నూతన వ్యవసాయవిధానం మరియు నూతన ఉత్పత్తుల పంటల సాగు , మరియు యాంత్రాల వాడం తక్కువ ఎరువుల వాడకం పై ) రైతులకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి రాధిక తెలిపారు. బుధవారం అమె హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న ఏర్పాట్లును వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వారరావు, బి సి మరియు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభకర్ లు రైతు మహోత్సవ కార్యకమాలను ( స్టాళ్లను) ప్రారంబిస్తారని అమె అన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులు నిర్వహించనున్నట్లు , వ్యవసాయ, పశుసంవర్ధక,మత్స్యశాఖల అధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ స్టాళ్లు ఏర్పాటు చేసున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్టికల్చర్ జె డి సువర్ణ, వెటర్నరీ జెడి కొండాల్‌రెడ్డి, హుస్నాబాద్ ఏడిఏ శ్రీనివాస్, స్టాల్ ఇంచార్చి డిడి ఏ హుస్సెన్‌బాబు, ఎడిఎ వినోద్, ఎవివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి

జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్లను జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని, తద్వార పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ఆరసిపురం సహాయ పర్యావరణశాస్త్రవేత్త తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ అర్బన్ తహసీల్ ఆఫీస్‌లో జవాబుదారీ ఏదీ?

ఆర్‌టిఐ రాష్ట్ర అధ్యక్షుడు దొగ్గలి శ్రీధర్




**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:**కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రజలకు కనీస జవాబుదారీ లేకుండా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని ఆర్‌టిఐ రాష్ట్ర అధ్యక్షుడు దొగ్గలి శ్రీధర్ అన్నారు. గత 29 డిసెంబర్ 2023లో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం కోసం కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు ఇచ్చి 17 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు సర్టిఫికెట్ ఇవ్వలేదని వాపోయారు. ఇవ్వకపోగా తాము అందుకు సంబంధించి ఇచ్చిన ఒరిజినల్ పేపర్స్ ఇవ్వాలని కోరితే తమకు తెలియదంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. ఎవరికైనా చెప్పుకోవాలంటూ ఇష్టారీతిన సమాధానం ఇస్తున్నారని పేర్కొన్నారు. సర్టిఫికెట్లను పోగొట్టినప్పటికీ తిరిగి రీప్రింట్ తీసుకువచ్చామని, నెలలు గడిచినా సర్టిఫికెట్ ఇష్యూ చేయడం లేదన్నారు. ఇదేమిటంటే సరైన సమాధానం ఇవ్వకుండా దాటేస్తున్నారన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఉద్యోగులు తోడయ్యారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో తనిఖీలు చేసి ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.

## ముద్ర మూడుసార్లు వేస్తేనే ‘మూడు నెలల సరుకులా’....!

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి సునీల్ సూటి ప్రశ్న...?

**ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** రాష్ట్రంలో పేదలకు ఇచ్చే ప్రజా పంపిణీ సరుకులు మూడు నెలలవీ ఒకేసారి ఇస్తాం అని ప్రభుత్వం ప్రచారం చేసుకున్న ఆచరణలో పేద ప్రజలకు కష్టతరంగా మారిందని పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు కడారి సునీల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇది న్యాయమేనా అని ప్రభుత్వానికి సూటిగా ప్రశ్నించారు. ప్రజా పంపిణీ రేషన్ షాపుల దగ్గర మూడు నెలల సరుకుల కోసం ప్రజలు క్యూలు కట్టి రోజు కూలి నాలి చేసుకుని ఉపాధి హామీ 100 రోజుల పనికి వెళ్లే కూలీలు షాపుల ముందు పడికాపులు పడాల్సిన దుర్మార్గ పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల సరుకులు కావాలంటే మూడు తంబులు అంటే వేలిముద్రలు మూడుసార్లు వేయాలి అని వేలిముద్రలు మూడు సార్లు కంప్యూటర్ సర్వర్ ప్రాబ్లమ్స్ ఆన్‌లైన్ టెక్నికల్ ప్రాబ్లం వల్ల మూడు తంబులు పడక పడిగాపులు పడాల్సిన దుర్మార్గపు స్థితి పేదలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే మూడు తంబు లు మూడు వేలిముద్రలు రద్దు చేసి ఒకే వేలిముద్రతో మూడు నెలల సరుకులు ప్రజలకు అందించే మార్గం చూడాలని సర్కులర్ జీవో జారీ చేయాలని ప్రభుత్వానికి కడారి సునీల్ విజ్ఞప్తి చేశారు.

## విత్తన దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ టీం ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/వేములవాడ:** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో విత్తనాల, ఎరువుల, పురుగుమందుల వినియోగంలో రైతులకు నాణ్యత కల్గిన ఉత్పత్తులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో వేములవాడ పట్టణంలో బుధవారం టాస్క్‌ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా అధికారులు డీలర్లను ఒప్పించి, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలని సూచించారు. కల్తీ విత్తనాల అమ్మకాలు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, అలాంటి చర్యలు తక్షణమే ఆపాలని వార్నింగ్ ఇచ్చారు. అలాగే, ప్రతి వ్యాపారి తన వద్ద రికార్డులను సమగ్రంగా నిర్వహించాలనీ, లైసెన్స్, ఇన్‌వాయిస్, స్టాక్ రిజిస్టర్ లాంటి విషయాలను నవీకరించుకుని ఉంచాలన్న సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్, ముస్తాబాద్ ఎఓ దుర్గారాజు, వేములవాడ ఏఓ సాయి కిరణ్, కోనరావుపేట ఎఓ సందీప్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి
టీఫా స్కాన్ మిషన్ కొనుగోలు అంశాన్ని పరిశీలించాలి
హుజురాబాద్ ఆసుపత్రిలో ‘ఆరోగ్య మహిళ’
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శన



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. దయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, ఓపి విభాగం సందర్శించారు. నవజాత శిశువుల వార్డు సందర్శించి పిల్లలకి వచ్చిన సమస్యల గురించి తెలుసుకున్నారు. లేబర్ రూమ్, వార్డులు పరిశీలించి గర్భిణీ బాలింతలతో మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవం ప్రాధాన్యతను అక్కడి మహిళలకు వివరించారు. ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ఆప్తమాలజిస్ట్, రేడియాలజిస్ట్, డెంటిస్ట్ వంటి విభాగాల వారీగా ఒపి సంఖ్యను పరిశీలించారు. నెలవారి నివేదికలను సమీక్షించారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ దుకాణాల్లో వేల రూపాయలు ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బిపి, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. నవజాత శిశువులు, పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్యాంపును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మెప్మా, ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల పట్ల మహిళలకు అవగాహన కల్పించి క్యాంపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 50 వేల రూపాయల ఖరీదు చేసే 47 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం మహిళల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బిపి షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. 108 సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అవసరమైన సౌకర్యాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిసిహెచ్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, ఆర్ఎంవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌వో చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు.జూన్ 20 వరకు నిర్వహించే రెవిన్యూ సదస్సులలో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దట్నూర్ గ్రామంలో బుధవారం నిర్వహిస్తున్న భూభారతి లో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు.వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు ,భూమి విస్తీర్ణం హెచ్చుతగ్గులు ,వారసత్వ భూములు ,సర్వే నెంబర్ మిస్సింగ్ ,పట్టా పాస్ బుక్కులు లేకపోవడం,సాదా బైనామా కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం 2025 ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు .అదేవిధంగా నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు .భూభారతి రెవిన్యూ సదస్సులు జిల్లాలోని రెవిన్యూ డివిజన్ లోని అన్ని మండలాల రెవెన్యూ గ్రామాలలో ఈనెల 3 ,నుంచి 20 వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించబడతాయని ఈ సదస్సులో అధికారులు గ్రామాల వారిగా సందర్శించి రైతుల సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు .రైతులు తమ భూ సమస్యల దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు . అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహశీల్దార్ ను దేశించారు .ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ ,తహశీల్దార్ వరందన్ , ఆర్ ఐ జీవన్ , రెవిన్యూ సిబ్బంది,సంబంధిత అధికారులు.తదితరులు పాల్గొన్నారు .

## భూ భారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం



ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

**ప్రజాపక్షం/ధర్మపురి:**భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో విప్ అడ్లూరి ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామని క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యలు పరిష్కరిస్తామని విప్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని, భూ సమస్యలున్న ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మ ణ్, వైస్ చైర్మన్ , ఇన్‌చార్జ్ తహశీల్దార్ , అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు సన్నద్ధం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ పాఠశాలల, కేజీబీవి ల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 10 తర్వాత రెసిడెన్షియల్ పాఠశాలలకు పిల్లలు వస్తారని, అప్పటి వరకు హాస్టల్స్ విద్యా సంస్థల వద్ద పారిశుధ్య పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వర్షాకాలం లో హాస్టల్స్ వద్ద నీటి నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.హాస్టల్స్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ గా అన్ని రూమ్ లలో ఫాగ్గింగ్ జరిగేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ పరిసరాలు పిచ్చి మొక్కలు పూర్తి స్థాయిలో తొలగించాలని,పాములు, తేలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.హాస్టల్స్ బౌండరీ వాల్ వరకు పారిశుధ్య పనులు చేయాలని అన్నారు.సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు . హాస్టల్ కిటికిల మెష్ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గోడలకు ఎక్కడైనా వాటర్ లీక్ అవుతుందో పరిశీలించాలని అన్నారు.హాస్టల్స్ సంప్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్, ఫిల్టర్ లేదా మిషన్ భగీరథ నీరు నాణ్యతతో వస్తుందో లేదో పరిశీలించాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఈ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి లలో త్రాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు.హాస్టల్స్ లో విద్యార్థులు చేరే ముందు అవసరమైన చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒక చెక్ లిస్ట్ తయారు చేసి ప్రతి అంశం పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల సర్వే

రాష్ట్ర కో- ఆర్డినేటర్ కొండల్ రెడ్డి



**ప్రజాపక్షం/జమ్మికుంట:**ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో రైతు స్వరాజ్య వేదిక సంస్థ ఆధ్వర్యంలో కౌలు రైతులపై సర్వే చేయడం జరిగిందని రాష్ట్ర కో ఆర్డినేటర్ కొండాల్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో వ్యవసాయం చేస్తున్న వారిలో 36 శాతం కౌలు రైతులే ఉన్నారని, వారికి సరైన గుర్తింపు లేక ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారం అందక అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వం 2011 సంవత్సరంలో కౌలు రైతుల ఆధీకృత సాగుదారుల చట్టం తెచ్చి కౌలు రైతుల గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ చట్టం అమలు చేయకపోవడంతో కౌలు రైతు గుర్తింపుకు నోచుకోవడం లేదని వాపోయారు. పండించిన పంటను అమ్ముకోవడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కౌలు ధరలు సైతం పెరిగాయని సర్వేలో తేలిందన్నారు. సామాజిక కార్యకర్త వంగ రామకృష్ణ, రైతు స్వరాజ్య వేదిక సభ్యులు రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య, సాకర్ వెంకటేష్, ముక్క శశికుమార్, కొమ్మరాజుల అనూష, కాయిత అన్నపూర్ణ, హైదరాబాద్ సెంట్రల్ విద్యార్థిని శ్రీహిత, గ్రామస్తులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ‘స్కావెంజర్స్’ స్వీపర్ల వేతనాలు నేరుగా ఖాతాలోనే జమ


మీసం లక్ష్మ ణ్ ప్రభుత్వాన్ని డిమాండ్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్స్ అండ్ స్లీపర్స్ యొక్క వేతనాలు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కాకుండా నేరుగా కార్మికుల ఖాతాలోనే జమ చేయాలని ప్రభుత్వ పాఠశాలల స్లీపర్స్ అండ్ స్కావెంజర్స్ వర్కర్స్ యూనియన్‌ఎఐటియుసి అనుబంధ సంస్థ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మ ణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాల స్వీపర్, స్కావెంజర్స్ ఏడు నెలల పెండింగ్ జీతాలు రిలీజ్ చేయాలని కోరారు. పలుమార్లు కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరిన ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల స్లీపర్ అండ్ స్కావెంజర్స్ గత పది మాసాల నుండి ప్రభుత్వ పాఠశాలలో శుభ్రపరుస్తూ టాయిలెట్లు చెట్లు వరండా శుభ్రపరుస్తున్న మా యొక్క సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ 32 జిల్లాలలో 10 నెలల జీతాలు చెల్లించారని, కాని రెండు నెలలు కావస్తున్నా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు కేవలం మూడు నెలల జీతాలు మాత్రమే చెల్లించడం జరిగిందన్నారు. మిగతా 7 నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే జీతాలు చెల్లించాలన్నారు. చెల్లించకుంటే జూన్ 16వ తారీకు నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని ప్రభుత్వ అధికారులకు తెలిపారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా కార్మికులను శ్రమదోపిడి గురి చేస్తున్నారనీ మండి పడ్డారు. కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మికులందరికీ విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా ఒకే రకమైన వేతనం నెలకు 15వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా యొక్క సమస్యలను శాంతియుతంగా చర్చల రూపంలో పరిష్కరించాలని పరిష్కరించని ఎడల జరగబోయే పరిణామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రాజశేఖర్, డి వెంకటేష్, దేవయ్య, రాజు, మహేష్, పరశురాములు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు.. అధికారులే అండదండ..?

మున్సిపల్ లో నివాస, వాణిజ్య, నిర్మాణాలకు వెనక్కి తగ్గేదే లేదు....!




**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మున్సిపల్ పరిధిలో వ్యాపా ర, వాణిజ్య నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి, వీటిలో ఎన్నింటికి అనుమతులు ఉన్నాయని చెప్పడం ఎవరికి సాధ్యం కావడం లేదు.. శాఖా పరమైన పర్యవేక్షణ కొరవడటమే అందుకు కారణం.....? మెట్ పల్లి మున్సిపల్‌లో మసుల్ రాజులు పెరిగిపోయారు. నివాస, వాణిజ్య, నిర్మాణాలకు బిల్డర్లు , మున్సిపల్ లైసెన్స్ సివిల్ ఇంజినీర్లు, ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించుకున్నారు. మెట్ పల్లి మున్సిపల్ లో ఇంత జరుగుతున్న జిల్లా, అధికారులు పట్టించుకోవడం లేదని పలు వార్డు లో ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు.....!**

పట్టణంలోని గతంలో బడాబాబులు బహుళ అంతస్తు నిర్మాణం కొనసాగించాడు. ఆ నిర్మాణానికి అనుమతి లేకపోవడం దీని వెనుక ఎవరి హస్తం ఉందో, ఆ బడబాబు లకు రాజకీయ నాయకుల, లేద పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల, ఈ అక్రమ నిర్మాణాలకు ఎవరు మద్దతు తెలుతున్నారు అని స్థానిక వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అని ఎవరైనా ఫిర్యాదు చేస్తే మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పేరుకే నిర్మాణదారునికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది, భారీగా ముడుపులు అందుతున్నాయి ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులే ఇలా ముడుపులకు అలవాటు పడితే వాటికి అడ్డుకట్టు వేసేది ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కాగితాలకే పరిమితమైన టాస్క్ ఫోర్స్ కమిటీ....?**

టిఎస్ బిపాస్‌లో సూచించినట్లు నిబంధనలకు లోబడి నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా అనే దానిపై విచారించి చర్యలు తీసుకునే అధికారం టాస్క్ ఫోర్స్ కమిటికి ఉంది. ఇందులో ఆర్‌డిఒ నేతృత్వంలో ఎమ్మార్వో , నీటిపారుదల , అగ్నిమాపక, పోలీస్ , మున్సిపల్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలి.ఆ అక్రమ నిర్మాణాలపై జిల్లా, కలెక్టర్ కు సిఫార్సు చేసే అధికారం టాస్క్ ఫోర్స్ కమిటీలకు ఉంది. కానిఇక్కడ ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు నివేదిక పంపించి ఇప్పటి వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు....? ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ప్రపంచాన్ని మార్చడానికి విద్యే ఆయుధం

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి :** తెలంగాణ గవర్నమెంట్ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో ఉన్న ముస్లీం మత పెద్దలు ,ఇమామ్‌లు, ముజాన్‌లు ,కమ్యూనిటీ నాయకులతో కలసి టీజి ఎంఆర్ఈఐఎస్ విద్యా సంస్థలలో ఆడ్మిషన్ ప్రచారాన్ని సమర్థంగా నిర్వహించడం, అలాగే 2024/25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్.ఎస్.సి ఇంటర్మీడియట్ విద్యార్థులను సత్కరించడం జరిగింది. ఈ సంవత్సరం ఎస్ఎస్‌సి ,ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందజేయడం జరిగింది. వారిని తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. విద్య వలన వ్యక్తిగతంగా సామూహికంగా ఎదుగుదల సాద్యం అవుతుందనీ ప్రభుత్వంగా సమాజంగా మైనార్టీల విద్యాభివృద్ధికి పటిష్టంగా కృషి చేస్తున్నామన్నారు. యువతలో విద్యపై అవగాహన పంపోందిచడమే కాక వాటికి ఆర్థిక సహాయాలు స్కాలర్‌షిఫ్‌లు శిక్షణ కేంద్రాలు డిజిటల్ విద్యా వనరులు అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు.

## సింగరేణి ఆసుపత్రుల్లో మందుల కొరత

**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి కాలరీస్‌లో పని చేస్తున్న కార్మికులకు వైద్య సేవలు అందించాల్సిన సంస్థే నిర్లక్ష్యం వహించడం బాధాకరమని, మందుల కొరత వల్ల కార్మికుల ఆరోగ్యం మాత్రమే కాదు, ఆర్థిక భద్రత కూడా ప్రమాదంలో పడుతోందని ఎఐటియుసి మండల కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మందమర్రి ఏరియా పరిధిలోని ఆసుపత్రి, కెకె డిస్పెన్సరీలో వస్తున్న సమస్యలపై ఆయన కార్మికులతో కలిసి మాట్లాడారు. గుండె, కిడ్నీ, బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం, కాల్షియం, విటమిన్ డి టాబ్లెట్లు వంటి ఆరోగ్యపరమైన ప్రాథమిక అవసరాలు కూడా లేకపోవడం తీవ్రంగా చింతించదగిన అంశమని మండిపడ్డారు. రిఫరల్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన తర్వాత డాక్టర్లు సూచించిన మందులు స్థానిక ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాల్సి ఉంటుందని, కానీ అవి లేకపోవడం వల్ల కార్మికులు మరోసారి బయటకు వెళ్లి కొనాల్సిన పరిస్థితి నెలకొందని, ఇది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మరింత భారంగా ఉంటుదని తెలిపారు. ఈ సమావేశంలో ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ భీమనాదుని సుదర్శన్, పెద్దపల్లి బానయ్య, ఆంటోనీ దినేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పరికిబండ గ్రామంలో దళిత కుటుంబం పై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిబిఎఫ్ నాయకులు మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ కు విన్నవించారు. బుధవారం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో డిబిఎఫ్ బృందం,బాధితులతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ మహేందర్ ను కలిసి అట్రాసిటీ సంఘటనపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూన్ ఒకటిన తమ ఇంటి మరమ్మత్తుల పనికి వచ్చిన మేస్త్ర బాబును బండి పై దించడానికి వచ్చిన ఉదయ్ ను మనోహరబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద మనోహరబాద్ కు చెందిన నిందితులు సింగం మహేష్, గంట స్వామి, కిట్టు లు అడ్డుకొని బూతులు తిట్టారన్నారు. తమ కొడుకును తిడుతున్నారని తెలుసుకొని ఘటన స్థలానికి వచ్చిన ఉదయ్ తండ్రి బుర్రి నర్సింలు, బాబాయ్ రమేష్ లను సైతం కులం పేరుతో దూషించి మూకుమ్మడి దాడి చేశారన్నారు. దాడి చేసిన నిందితులను క్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ ఎస్పీ సానుకూలంగా స్పందించారన్నారు. నింధితుల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తూప్రాన్ డిఎస్పి కి ఫోన్ లో ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మనోహరబాద్ మండల నాయకులు గౌతోజిగూడ పంచమి చంద్రం, హ్యూమనిస్ట్ లక్ష్మణ్, సిపిఎం నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుల్కల్ పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ



జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి :** జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ పుల్కల్ పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్బంగా పోలీసు స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేధనకు ప్రత్యేక ప్లాన్ ఆప్ యాక్షన్ ఉండాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. సిబ్బంది అధికారులు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని 24 ''7 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. హిస్టరీ పీటర్స్ సస్పెక్ట్స్ ,పాత నేరస్తులపై నిఘా ఉంచాలని నైట్ బీట్ పెట్రోల్లింగ్ అధికారులు వీది నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సివిల్ భూ సంబదిత కేసులలో తలదూర్చకూడదని అదికారులకు సిబ్బందికి సూచనలు చేశారు. మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు బిట్టింగ్స్ బెట్టింగ్ యాప్స్ రోడ్డు ప్రమాదాల గురించి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రొగ్రామ్స్ ద్వారా జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్‌లు గుర్తించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయించాలన్నారు. అనంతరం సింగూరు ప్రాజెక్టు ను సందర్శించి రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రాజెక్ట్ కు రోజు వచ్చే ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, ప్రస్తుత నీటి మట్టం వివరాలను అడగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రాజెక్టు వచ్చే సందర్శకులకు ఏలాంటి భద్రత పరమైన సమస్యలు కలగకుండా తగిన భద్రత ఏర్పాట్లను చూడాలని ఎస్.హెఛ్. ఓకు సూచనలు చేశారు. ఈ సందర్శనలో ఎస్పీ వెంబడి జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ పుల్కల్ ఎస్ఐలు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయాలి : కలెక్టర్ అభిలాష

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మారే దిశగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలు మరింత ప్రభావంతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలన,బాల కార్మిక నిర్మూలన,బాల్య వివాహాల నియంత్రణ,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం,సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఏర్పాటు చేసిన ప్రగతిరథంప్రజా చైతన్యం,ప్రచార రథయాత్ర వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మాదకద్రవ్యాల కారణంగా యువత భవిష్యత్తు అంధకారంలో నిత్యం నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.జూన్ 2న మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా స్థాపన కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్థాయిలో నూ స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం,వయోవృద్ధుల హక్కులు,బాల్యవివాహాల నివారణ,బాల కార్మిక నిషేధం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కళాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఇ.విష్ణువర్ధన్, కళాకారులు సుదర్శన్, నాగరాజు, రఘునాథ్, లక్ష్మణ్, సుదర్శన్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/ నస్పూర్ :** భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం మిట్టపల్లి, నర్సింగాపూర్ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణలతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అధికారుల సాక్షిగా రైతుపై ఎస్ఐ దాడి..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో భాగంగా అధికారుల వద్దకు తనకు జరిగిన అన్యాయాన్ని అధికారులకు చెప్పుకునేందుకు వచ్చిన రైతును ఏఎస్ఐ రామచందర్ అత్యుత్సాహంతో మెడపట్టుకొని ఈడ్చుకుంటూ బయటకు గెంటివేస్తూ,బెదిరింపులకు గురి చేసిన సంఘటన బుధవారం రోజు జరిగింది.ఏ చట్టంలో అయినా రైతును కొట్టడం గానీ తీట్టడం గానీ ఉందా అంటూ పలువురు రైతులు కూడా తిరగబడిన సందర్భం లేకపోలేదు.కళ్ళ ముందు అంత జరుగుతున్న అధికారులు నోరు మోదపకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది.పోలీసుల జులుం ఏంటని రైతులు ఆందోళనకు దిగారు.ఎన్నో సంవత్సరల నుండి సమస్యలు పేరుక పోతున్నాయని.అధికారులకు చెప్పుకోవడమే తప్పుగా భావిస్తారా అని ప్రశ్నించారు.పోలీసులు ప్రజలకు రక్షణ గా ఉండాల్సింది పోయి దౌర్జన్యంగా దాడులు చేయడమేంటని ప్రశ్నించారు.జరిగిన సంఘటన సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో స్థానిక మంత్రులు స్పందించి జిల్లా ఎస్పీకి సమాచారాన్ని తీసుకొని సస్పెండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

### వేతనాలు చెల్లించకుంటే
## డిఎఫ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** రెబ్బెన ఫారెస్ట్ నర్సరీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం రెబ్బెన మండల కేంద్రంలో కార్మికుల సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ రెబ్బెన నర్సరీలో పని చేసిన కార్మికులకు సంవత్సర కాలంగా వేతనాలు చెల్లించకపోవడం దారుణం అని అన్నారు. గతంలో పనిచేసిన ఎఫ్ఎస్ఓ సమయంలో వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ విషయాన్ని పలుమార్లు ఫారెస్ట్ అధికారులకు, డిఎఫ్ఓకి తెలియజేశామని, అయినప్పటికీ అధికారులు రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. చాలా మంది కార్మికులు అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నారని, కొంత మంది పస్తులకే పరిమితమవుతున్నారని, వెంటనే స్పందించి వేతనాలు చెల్లించకుంటే కార్మికులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో డిఎఫ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దశరథ్, సరితా, సుమలత పాల్గొన్నారు.

# న్యాయం జరిగే వరకూ మీ వెంటే

మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ గుమ్మడిదల :** గుమ్మడిదల మండలానికి చెందిన రైతులు తమ భూముల విషయంలో అన్యాయం జరిగిందని ,బుదవారం మాజీ మంత్రి తన్నీరు. హరీస్ రావు ,నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డిని మండల కేంద్రంలో 109 సర్వేనెంబర్ సంబందిత రైతులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో కలిశారు. చట్టప్రకారం అందాల్సిన నష్టపరిహారాన్ని తక్షణమే ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు . గుమ్మడిదల మున్సిపాలిటీ పరిదిలోని సర్వే నంబర్ 109లో ఉన్న అసైన్ భూములను ప్రభుత్వం ఐటి ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు కేటాయించడంతో రైతులు తమ జీవనాదారం కోల్పోతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు హరీస్‌రావు, సునీత లక్ష్మి రెడ్డి ని కలసి తమ సమస్యను వివరించారు . రైతు సమస్యను తెలుసుకున్న హరీష్‌రావు కలెక్టర్ వల్లూరు క్రాంతిని పోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుందామని రైతులకు న్యాయం జరిగేంత వరకు మేము మీ వెంట ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. చట్టప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని తమ భూములు జీవనాధారమని ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించాలని కోరారు. రైతుల వినతులను గమనించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, వారి సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాదిత రైతులకు తెలిపారు . ప్రభుత్వం ఈవిషయంపై సానుకూలంగా స్పందించాలని, రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి, ప్రభాకర్, రెడ్డి, మంద బాస్కర్ రెడ్డి, నక్క వెంకటేశం,గౌడ్, మల్లేష్‌గౌడ్, సూర్యనారాయణ ,అంజనేయులు యాదవ్, చంద్రారెడ్డి, రైతులు నారాయణ యాదవ్ మల్లేష్ బీరప్ప బాషయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారయత్నం

ఫోక్సో కేసు నమోదు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటన మోపాల్ మండలంలోని ఓ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. 15 సంవత్సరాల బాలికపై 17 సంవత్సరాల బాలుడు మంగళవారం అర్ధరాత్రి అత్యాచార యత్నానికి పాల్పడుతుండగా బాలిక కేకలు వేయగా పక్కనే నిద్రిస్తున్న తల్లి నిద్ర లేవటంతో బాలుడు పారిపోయాడు. వెంటనే మోపాల్ పోలీసులకు సమాచారమందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాలికను వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారని సమాచారం. బాలికపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన వ్యక్తిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

## ఎస్‌సి, ఎస్‌టి, కేసులోని నిందితులకు జైలుశిక్ష



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం కొలిప్యాక గ్రామం ఎస్సీ కులానికి చెందిన ఎర్రోళ్ల హన్మాండ్లు అతని కుటుంబ సభ్యులకు 2020లో పొలం విషయంలో కొలిప్యాక వీడీసీ సభ్యులు కుల బహిష్కరణ చేశారని అప్పటి వీడీసీ సభ్యులు 16 మందిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ సంఘ బహిష్కరణ కింద కేసు నమోదు చేయడమైనది. అట్టి కేసులో తుది తీర్పు మంగళవారం వెలువడింది. జిల్లా సెషన్స్ జడ్జీ (ఎస్సీ, ఎస్టీ) నిజామాబాద్ కోర్టు టి. శ్రీనివాస్ నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష విధించారు.

## ఇవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపర్చిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్, సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు పాల్గోన్నారు.

## అశోక్‌నగర్‌లో లైబ్రరీని ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** అశోక్‌నగర్‌లో లైబ్రరీని ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. బుధవారం నగరంలో సీపీఐ 33వ డివిజన్ శాఖ మహాసభ అశోక్‌నగర్‌లో జరగగా ఈ సందర్భంగా ఓమయ్యతో కలిసి మాట్లాడారు. ప్రజలు కార్మికులు అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మురికివాడ అభివృద్ధి కై పాలకులు ప్రత్యేక దృష్టి కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. 33 వ డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో విద్యార్థుల, యువకుల కోరిక మేరకు లైబ్రరీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలలో సీపీఐ జిల్లా నాయకులు రాజన్న, అలీ, ఇమ్రాన్, ఫిరోజ్, మహిళ నాయకులు మంజుల, రఘురాం మాట్లాడారు.

## 50శాతం రిజర్వేషన్ సాధించింది ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల్లో 50శాతం మహిళలకు రిజర్వేషన్ కావాలని పోరాడి సాధించిన ఘనత బారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యూ)దేనని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముడుపు నలిని రెడ్డి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో 71వ భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో అమలు చేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో మహిళల భాగస్వామ్యం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమీనా ఖాన్, సీనియర్ నాయకురాలువైరాగడ కాంతాబాయ్, కే వెంకటమ్మ, షహీన్, ఖండాల పాల్గొన్నారు.

## దురుసుగా ప్రవర్తించిన ఎఎస్ఐ సస్పెన్షన్


**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులో వృద్ధ రైతుపై ఏఎస్సై రామ్ చందర్ చేసిన చర్య పై మంత్రి సీతక్క జిల్లా ఎస్పీని ఆరా తీశారని,వెంటనే సస్పెన్స్ చేయాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు.దీంతో ఈ ఘటనపై విచారించిన జిల్లా ఎస్పీ డా.జి జానకి షర్మిల ఐపీఎస్ సంఘటన పూర్తివివరాలు తెలుసుకుని ఏస్సై రామ్ చందర్ ను సస్పెండ్ చేయాలని ఉన్న తాధికారులకు సిఫారసు చేశారు.బాసర జోన్ డీఐజీ ,ఏఎస్ఐ నీ సస్పెండ్ చేయటం జరిగిందని అన్నారు.వెంటనే జిల్లా లోని అందరి పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది తో set conference నిర్వహించారు.ఇలాంటి చర్యను ఎట్టి పరిస్థితులల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ప్రజలపై ఎప్పికప్పుడు మమేకమవుతూ ప్రజల పట్ల చాలా వినయంగా ఉండాలని,ప్రజలకు ఎట్లాంటి సమస్యలు రాకుండా చూడాలని ఒకవేళ సమస్యలు వచ్చినా విటిని వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి వారి సూచనల మేరకు తగిన చర్య తీసుకోవాలని తెలిపారు.

## రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు : కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** గ్రామ రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని,రైతులు సమన్వయం పాటించాలని,అనవసర గొడవలు చేయొద్దని,చేస్తే కట్టిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారిన గ్రామ రెవెన్యూ సదస్సులకు సంబంధించిన వీడియో జిల్లా యంత్రాంగం సీరియస్‌గా తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ సదస్సులో రైతుపై దురుసుగా ప్రవర్తించిన ఏఎస్సైను పోలీస్ శాఖ తరపున సస్పెండ్ జరిగింది.తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు.రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు అధికారులంతా సహకారం అందించాలని సూచించారు.భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టందని తెలిపారు.భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు రెండో దశలో భాగంగా ఈ నెల 03 నుంచి 20వ తేదీ వరకు అన్ని మండలాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలంతా రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యల దరఖాస్తులను సమర్పించి,పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం..




**ప్రజాపక్షం/నర్సాపూర్ జి :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.బుధవారం రోజున లోకేశ్వరం మండలంలోని పొట్టపల్లి(బి),నర్సాపూర్(జి),మండలంలోని బూరుగుపల్లి(కె),గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.గ్రామస్తులు అందరూ రెవెన్యూ సదుస్సల్లో పాల్గొని తమ భూ సమస్యల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు.పొట్టపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రత్యక్షంగా రైతులను కలసి వారి భూ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.దరఖాస్తుల వివరాలు పరిశీలించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు.ఆనంతరం బూరుగుపల్లి(కె) గ్రామానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ,ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం పొందనున్నాయి తెలిపారు.జూన్ 3 నుండి 20వ తేదీ వరకు రెండో విడత భూ భారతి సదస్సులు జరుగనున్నాయని తెలిపారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అవసరమైన అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తాహసిల్దార్లు సర్పరాజ్, శ్రీకాంత్, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కళారంగం

ఫోకస్

## కాలానుగుణ మార్పులతో కరేబియన్ డాన్స్ కనువిందు



ఇటీవల కాలంలో అత్యంత ప్రాచుర్యం పొందిన నృత్యంగా కరేబియన్ డాన్స్‌ను పేర్కోవాలి. కాలానుగుణంగా మార్పులను సంతరించుకుంటూ ఈ ఆఫ్రికన్ నృత్యరీతులు ప్రేక్షకులకు కనువిందు చేస్తున్నాయి. ఉల్లాసభరితమైన పండుగలను జరుపుకోవడమేకాదు... రకరకాల సంస్కృతులు, వాటి మధ్య ఐక్యతను చాటిపెట్టే నృత్య కళారూపాలుగా కరేబియన్ డాన్స్‌ను ఉదహరిస్తారు. శరీర అభివ్యక్తికి సంబంధించిన సామూహిక ఉత్సాహాన్ని ప్రతిబింబించే ఒక ప్రాచీన నృత్యరూపం. ఇది ప్రధానంగా క్యూబా, జమైకా, హైటీ, ట్రినిడాడ్ అండ్ టొబాగో, డొమినికన్ రిపబ్లిక్ వంటి దేశాలలో అభివృద్ధి చెందింది. ఇది ఆఫ్రికన్, యూరోపియన్‌తోపాటు,స్థానిక అమెరికన్ సంస్కృతుల కలయికగా అభివృద్ధి చెందిన నృత్యరూపం. కరేబియన్ డాన్స్ రకాల్లో సల్సా ప్రధానమైనది. ఈ నృత్య మూలాలు క్యూబా, పోర్టోరికోకు సంబంధించినవి. అత్యంత వేగంగా కదలడం, దృఢమైన పదవిన్యాసం, భాగస్వామ్య ప్రదర్శన అనేవి సల్సాలో కీలకం. ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన నృత్యాల్లో సల్సా ఒకటి. ఆఫ్రికన్ మూలాలున్న రుంబా డాన్స్‌ను ప్రేమ, ఆకర్షణను ప్రతిబింబించే నృత్య విధానంగా పేర్కోవచ్చు. ఇందులో డ్రమ్స్ పాత్ర ఎక్కువ. డ్రమ్స్‌తో పోటీపడుతూ, లయబద్ధంగా కొనసాగే నృత్యం ఎవరినైనా ఇట్టే ఆకట్టుకుంటుంది. కాగా, శాంతి, ప్రేమ, సామాజిక న్యాయం వంటి అంశాలపై కేంద్రీకృతమైన నృత్యం రెగ్గే. జమైకా నుంచి ఇది ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బాబ్ మార్లే వంటి గాయకుల ప్రభావంతో విశ్వవ్యాప్తమైంది. జమైకా నుంచే వెలసిన ఆధునిక శైలి డాన్స్‌హాల్. దీనికి యువతలో విపరీతమైన క్రేజ్ ఉంది. శరీరానికి సవాలుగా నిలిచే ముద్రలు, శక్తివంతమైన కదలికలు ఈ డాన్స్ ప్రత్యేకతలు. డొమినిక్ రిపబ్లిక్ మూలాలున్న బచాటా డాన్స్ అనేది ప్రేమ కథల ఆధారంగా ఉండే రొమాంటిక్ నృత్యం. ఇందులో నృత్యకారుల కదలికలు చాలా నెమ్మదిగా ఉంటాయి. రొమాంటిక్ కదలికలు దీని స్పెషాలిటీ. కలిప్సో, సోకా అనేవి ట్రినిడాడ్ అండ్ టొబాగో కేంద్రంగా విస్తరించాయి. సంగీతపరమైన ఉత్సవాలు, పండుగల్లో వీటి ప్రదర్శనలు ఎక్కువ. ఉల్లాసభరితమైన సంగీతానికి సామాజిక వ్యాఖ్యలు జోడుకావడం దీని ప్రత్యేకత.

కరేబియన్ నృత్య రీతలకు సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. కార్నివాల్ వేడుకల్లో ఈ నృత్యాలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. స్వేచ్ఛను, నిరసనను, ఆనందాన్ని వ్యక్తపరిచే నృత్య రూపాలుగా వీటికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆఫ్రికన్ జానపద భక్తి నృత్యాలు అభివృద్ధి చెంది, నేడు ఆధునిక డాన్స్ క్లబ్‌లను అలరిస్తున్న కరేబియన్ డాన్స్ ఎన్నో రకాలుగా విశిష్టతను పదిలపరచుకుంటున్నాయి. నడుము, భుజాలు వంటి శరీర భాగాల వివిధ కోణాల్లో తిరగడం అనుకున్నంత సులభం కాదు. పాద కదలికలు శీఘ్రంగా, ఆధునిక సంగీతంతో పోటీపడుతూ ఉండాలి. అందుకే ఇవి ఆకర్షణీయంగానూ, ఆకట్టుకునే విగానూ ఉంటాయి. కరేబియన్ డాన్స్ డాన్స్ అనేది శక్తివంతమైన శరీర ఆవిష్కరణ మాత్రమే కాదు, అనేక తరాలుగా సంక్రమిస్తూ వచ్చిన ఒక ఆత్మీయ సంస్కృతిక ఉద్యమం. ఇది సాంప్రదాయాన్ని, ఆధునికతను కలిపి ఒక ప్రాణవంతమైన రూపంలో ప్రపంచాన్ని అలరిస్తోంది.




## గోడరాతలకు కొత్త రూపం గ్రాఫిటీ ఆర్ట్








గోడరాతలు ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో కనిపిస్తుంటాయి. ఒకప్పుడు ఇవి రాజకీయ పార్టీల ప్రచారాలకు, ప్రజాసంఘాల నినాదాలకు మాత్రమే పరిమితమై ఉండేవి. క్రమంగా రూపు మార్చుకొని, ప్రకటనలకు కూడా గోడలు నెలవులయ్యాయి. ఇప్పుడు మరింతగా రూపాంతరం చెంది, గ్రాఫిటీ ఆర్ట్‌గా మారాయి. ఇప్పుడు గ్రాఫిటీ లేదా వాల్ ఆర్ట్ అనేది ఒక శక్తివంతమైన ప్రత్యామ్నాయ కళారూపం. ఇది ప్రజల భావోద్వేగాలను, నిరసనలను, సామాజిక సందేశాలను నేరుగా పబ్లిక్ స్పేస్‌లలో వ్యక్తీకరించే మాధ్యమం. గోడలపై ఉచితంగా వ్యక్తీకరించబడే ఈ కళ రూపం, శిల్పకళ, రచన, రాజకీయ స్పందన, సంఘటిత వాదనలు వంటి అంశాలను కలగలిపి ఒక బలమైన సందేశాన్ని ఇస్తుంది. గ్రాఫిటీకి మూలాలు రోమన్లు, ఈజిప్టు పిరమిడ్లు, గుహా చిత్రాల వరకు వెనక్కి వెళ్ల వచ్చు. ఆధునిక గ్రాఫిటీ 1960, 70 దశకాల్లో, అమెరికాలో పుట్టింది. ముఖ్యంగా న్యూయార్క్ నగర రైలు గోడలపై ఎక్కువగా కనిపించేది. ఇది ప్రారంభంలో 'ట్యాగింగ్' (పేర్లను గోడలపై రాయడం)గా మొదలై, తర్వాత రాజకీయ, సామాజిక సందేశాలుగా మారింది. పబ్లిక్ ప్లేస్‌లలో గోడలపై సాధారణంగా అనధికారిక ప్రదేశాలలో కనిపిస్తుంది. దీని కోసం పెయింట్లు, స్ప్రేలు, స్టెన్సిళ్లు ఉపయోగిస్తారు. విప్లవాత్మక భావాలు రాజకీయం, కులవ్యవస్థ, లింగ వివక్ష, వర్గ పోరాటం మొదలైన వాటిపై స్పందన ఎక్కువగా గ్రాఫిటీ ఆర్ట్‌లో దర్శనమిస్తుంది. గుర్తించదగిన శైలి రంగుల వాడకం, పెద్ద అక్షరాలు, అందమైన రాత, ఆకట్టుకునే డిజైన్ గ్రాఫిటీ ఆర్ట్‌కు కీలకం. బ్రిన్స్కీని ప్రపంచ ప్రసిద్ధ గ్రాఫిటీ కళాకారుడిగా పేర్కొంటారు. అయితే, అది మారుపేరు మాత్రమే. అతని నిజమైన పేరు వెలుగులోకి రాలేదు. అతని కళలు సామాజిక వ్యంగ్యానికి నిలువెత్తు నిదర్శనాలు. యుద్ధం, వలసవాదం, శాసనాల విమర్శ ఇతని గ్రాఫిటీ ఆర్ట్‌లో ప్రధానాంశాలు. మన దేశంలో 'ఢిల్లీ స్ట్రీట్ ఆర్ట్' వంటి సంస్థలు ఈ కళను ప్రోత్సహిస్తున్నాయి. ముంబయి, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో చాలా చోట్ల గోడలపై సామాజిక, క్రీడా అంశాలను, స్ఫూర్తిదాయకమైన దృశ్యాలను చిత్రీకరించడాన్ని చూడవచ్చు. స్వచ్ఛ భారత్, విద్యాబోధ, మహిళల భద్రత వంటి అంశాలపై గోడ చిత్రాలు కనిపిస్తాయి. ఉమ్మడి కళా పథకాల్లో గ్రామస్తులు కూడా భాగస్వామ్యులవుతున్నారు. కుల వివక్ష, మూఢనమ్మకాలు, లింగ అన్యాయాలపై నిరసనాత్మక చిత్రాలు... వ్యక్తుల స్వేచ్ఛను ప్రతిబింబించే కళారూపాలు... ప్రజా ఉద్యమాలు... రైతుల నిరసనలు వంటి అనేకానేక అంశాలు గ్రాఫిటీ ఆర్ట్స్ రూపంలోనే బహుముఖంగా ప్రచారమయ్యాయి. ఈ కళపై విమర్శలు లేకపోలేదు. ప్రజలకు సంబంధించిన స్థలాల్లో చేసిన గ్రాఫిటీని అనధికార కళగా కొంత మంది పేర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో అశ్లీలత, అసందర్భ నినాదాలతో అర్థరహిత కళారూపంగా మారే ప్రమాదం ఉందని కొంత మంది అనుమానం. అయితే, స్థూలంగా చూస్తే మాత్రం, సామాజిక స్పృహను పాదుకొల్పే గ్రాఫిటీ ఆర్ట్ వల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉన్నాయి.



## సమకాలీన కళలకు సిసలైన వేదిక 'వెనిస్'

ఇటలీలోని చారిత్రక వెనిస్ నగరం సమకాలీన కళలకు సిసలైన వేదికగా నిలుస్తోంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే వెనిస్ బియన్నాలే (Venice Biennale) సంప్రదాయ కళలతో పాటు ఆధునిక కళలకు సంబంధించి ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రదర్శనగా పేరు గడించింది. బై యాన్యువల్ (రెండేళ్లకోసారి) అనే పదానికి ఇటాలియన్ సంక్షిప్త పదమే 'బియన్నాలే'. వెనిస్‌లో రెండేళ్లకోసారి జరిగే కళాప్రదర్శన కాబట్టి దీనిని 'వెనిస్ బియన్నాలే' అంటున్నారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన కళా ప్రదర్శన కూడా ఇదే. దీనిని 1895లో. అంటే 130 సంవత్సరాల క్రితం మొదలు పెట్టారు. అంతటి సుదీర్ఘ చరిత్ర ఈ ఉత్సవానికి ఉంది. ప్రారంభంలో ఇది ఎక్కువగా ఇటాలియన్ కళాకారులను ప్రోత్సహించడానికి ఉద్దేశించినప్పటికీ, తర్వాత ఇది అంతర్జాతీయ కళా రంగంగా ఎదిగింది. గియార్డిని (గార్డెన్స్), అర్సనేల్ అనే రెండు ప్రదేశాల్లో జరిగే ఈ ప్రదర్శనలో ప్రపంచంలోని 80కి పైగా దేశాలు పెవిలియన్ (Pavilion)ల రూపంలో పాల్గొంటాయి. ఆ ప్రత్యేక ప్రదేశంలో ఆయా దేశాలు తమతమ కళలను ప్రదర్శిస్తాయి. భారతదేశం కూడా కొన్ని సంవత్సరాలుగా ఇందులో పాల్గొంటోంది. వెనిస్ బియన్నాలేలో కళ మాత్రమే కాదు, సినిమా, ఆర్కిటెక్చర్, డాన్స్, మ్యూజిక్, థియేటర్ కూడా భాగమే. దీనికి అనుబంధంగా నిర్వహించే వెనిస్ ఫిల్మ్ ఫెస్టివల్ 1932లో ప్రారంభమైంది. ప్రపంచంలోనే మొదటి ఫిల్మ్ ఫెస్టివల్ ఇదే. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'గోల్డెన్ లయన్' అవార్డును వ్యక్తిగతంగా కళాకారులకుగానీ, మొత్తం పెవిలియన్‌కు లేదా దేశానికిగానీ అందచేస్తారు. మరియా అబ్రమొవి, బ్రూస్ నౌమన్, ఎయ్ వెయ్‌వెయ్ వంటి ప్రఖ్యాత కళాకారులు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. 2019లో మన దేశం తరఫున ఎన్ఎస్ హర్ష, జితిష్ కల్లాట్, శిల్పా గుప్త, సుబోధ్ గుప్తా వంటి మేటి కళాకారులు వెనిస్ బియాన్నాలేలో భాగస్వాములయ్యారు. కాగా, 2024లో 'ఫారినర్స్ ఎవ్రివేర్' అనే థీమ్‌తో ఈ కళా వేడుకను నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా తత్వశాస్త్రం, రాజకీయాలు, పరాయితనం, గ్లోబలైజేషన్ వంటి అంశాలపై ఈ వేదిక దృష్టి పెట్టింది. ఇందులో చాలా మంది శరణార్థ కళాకారులు కూడా పాల్గొనడం విశేషం. వెనిస్ బియన్నాలే ఒక స్వేచ్ఛా వేదిక. పొలిటికల్ ఆర్ట్, ఫెమినిజం, వాతావరణ మార్పు, లింగవివక్ష, శారీరక వికలాంగత వంటి సమస్యలపై కళాకారులు తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తారు.









## మోదీ హయాంలో నిరుద్యోగం, ఆకలి, ఆర్థిక అసమానతలు పెరిగాయ్

జూలై 5న మహబూబాబాద్ జిల్లా సిపిఐ మహాసభలు : విజయసారథి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** జూలై 5,6 తేదీల్లో రెండు రోజులు పాటు కురవి మండల కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి కరణం రాజన్న అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాల్గవ అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని గొప్పలు చెపుతున్న మోదీ హయాంలో మునుపెన్నడూలేని విధంగా నిరుద్యోగం, ఆకలి, ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయన్నారు. తలసరి ఆదాయం పెరగడంతో పాటు పేదరికం పెరిగి కార్పొరేట్‌ల దగ్గర లక్షలకోట్ల రూపాలయలు పోగుపడ్డాయని విజయసారథి విమర్శించారు. జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్, అధ్యక్షులుగా బి.విజయసారథి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా నలు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తమ్మెర విశ్వేశ్వరావు, ప్రధానకార్యదర్శిగా బి.అజయసారథిరెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శిగా కట్టబోయిన శ్రీనివాస్, కోశాధికారిగా కరణం రాజన్నతో ఆహ్వాన సంఘం ఏర్పాటుచేశారు. కురవిలో జరిగే మహాసభలు రాబోయే మూడు సంవత్సరాలకు ప్రజాసమస్యలపై పోరాటాలకు పార్టీ పటిష్టతకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలవడానికి కార్యచరణ సిద్ధం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిలా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరావు, పెరుగు కుమార్, మామిండ్ల సాంబలక్ష్మి , చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, వరిపల్లి వెంకన్న, పాండురంగాచారి, బిక్షపతి, సమ్మయ్య, తదితరలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం పేదలకు శాపం : కర్రే భిక్షపతి

**ప్రజాపక్షం/హనుమకొండ:** హనుమకొండ అంబేద్కర్ కాలనీలో ఉంటున్న పేదలకు గత ప్రభుత్వం డబల్ బెడ్‌రూమ్ నిర్మించి అర్హులైన పేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం అర్హులైన పేదలకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ కాలనీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్‌రూమ్ నిర్మించి వదిలేసిన ఇండ్లను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో 592 డబల్ బెడ్‌రూమ్ నిర్మించి అంబేద్కర్ కాలనీలో ఉంటున్న అర్హులైన పేదలకు బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా ఇస్తామని చెప్పి వారిలో కేవలం 6 కుటుంబాలకు మాత్రమే ఇంటి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో పేదలు అధికారుల చుట్టూ తిరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల స్వయంగా వారే ఖాళీగా ఉన్న డబల్ బెడ్‌రూమ్‌లో నివాసముంటామని వంటావార్పు చేసుకుంటూ ఉంటున్నారని, స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో అర్హులైన పేదలను గుర్తించి సర్వే చేసి డబల్ బెడ్‌రూమ్‌లో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూం పంపిణీ చేయని యెడల దశలవారీగా అర్హులైన పేదలకు దక్కేంత వరకు సిపిఐ జిల్లా సమితి వారికి అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, నాయకులు మునగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక దోపిడీ అంతం కోసం సిపిఐ పోరాటం

● అసమానతలు లేని వ్యవస్థ వచ్చే వరకూ ఉద్యమం ఆగదు ● సమసమాజ స్థాపనే ధ్యేయంగా ముందుకు ● ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ /నల్లగొండ టౌన్ (మాడ్గులపల్లి):** ఎర్రజెండా ద్వారానే అసమానతలు లేని సమసమాజ వ్యవస్థ సాధ్యమని ఎమ్మె ల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండల సిపిఐ 10వ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సమానత్వం కోసం ఒక మనిషిని ఇంకొక మనిషి దోపిడి చేయని సమసమాజ స్థాపన కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పెట్టుబడిదారుల, దోపిడిదారుల సమాజంలో అసమానతలు విపరీతంగా పెరిగి ధనికులు మరింత ధనికులుగా పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా మారారని, ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయ తాండవం చేస్తుందని, పెట్టుబడిదారి వ్యవస్థ లక్షణం అసమానతలను పెంచి పోషిస్తుందని, ఈ విధానాలకు ప్రత్యామ్నాయంగా ఈ సమాజంలో అసమానతలు, దోపిడి పోవాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అసమానతలు లేని సమసమాజ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం పోరాటం తప్పదని సోషలిజం సమసమాజం కోసం అవిశ్రాంత పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తుందన్నారు. పేదల తరుపున కష్టజీవుల తరుపున నిరంతరం ఉద్యమాలు నిర్వహించి అసమానతలు లేని సమాజం కోసం పేదల పక్షాన నిలబడి విప్లవ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని, నిరంతం ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు ఉద్యమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో మరింత చైతన్యవంతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిసుతన్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. అదేవిధంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చే యాలని కోరారు. అంతకుముందు పార్టీ జెండాను పల్లా దేవేందర్‌రెడ్డి ఎగురవేశారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మండల కార్యదర్శి ఎండి.సయీద్, దామరచర్ల మండల కార్యదర్శి డి.లింగా నాయక్, వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదయ్య, నాయకులు బిల్లా కనక య్య, బంటు రాజేశ్వరి, రామలింగం, జి.యాదగిరి, పద్మ, శాంత, వల్లంపట్ల వెంకన్న, జి.మట్టయ్య, ముత్తు, జగన్, సైదమ్మ, రమేష్, రాములు, మర్తమ్మ, అనిత, ఇద్ద య్య, సీహెచ్.రాములు, లక్ష్మి , ధనమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి : నెల్లికంటి సత్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి పుల్లెంల అబ్రహం అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి మండల పరిధిలోని చెరువులను నింపే వరద కాలువ, డి 40 కాలువలకు లైనింగ్ పనులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాలన్నారు. వానాకాలం సీజన్‌లో నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలన్నారు. కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరున్న తోపుచర్ల, ఫిర్కాలో సిపిఐ బలోపేతానికి మండల నాయకులు మరింతగా కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కేవలం పెట్టు బడి వర్గానికి వత్తాసుగా ఉంటూ శ్రామిక వర్గాల ను అనుగదొక్కే కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, నల్లగొండ పట్టణ కార్యదర్శి కెవిస్ రెడ్డి, ఏఐపిఎస్ఓ నాయకులు జల్లోజు రఘునాథచారి,నాయకులు కంకణాల శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల లెనిన్, పుష్పలత,శిరీష, యాదమ్మ, లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్సీగా ఎన్నికై మొట్ట మొదటి సారి మండల మహాసభకు విచ్చేసిన ఎమ్మెల్సీ సత్యంను సిపిఐ నాయకులు శాలువా కప్పి సన్మానించారు.

## అంతరాలు లేని సమాజమే లక్ష్యం

కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలి : మంద పవన్




**ప్రజాపక్షం/గజ్వేల్ :** భూమికోసం, భుక్తి కోసం, శ్రామిక జన విముక్తి కోసం, సమ సమాజ స్థాపన ధ్యేయంగా అంతరాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా సిపిఐ 100 ఏండ్లుగా పోరాటం చేస్తున్నట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పేర్కొన్నారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గజ్వేల్ మండల 17వ మహాసభ నిర్వహించిన సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్కు నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా కోలా అభిరామ్ గార్డెన్ వరకు పార్టీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ సీనియర్ నేత బట్టు దయానందరెడ్డి పార్టీ పతాక ఆవిష్కరణ చేసి మహాసభలను ప్రారంభించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ, దేశంలో పీడితుల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులు, మేధావులపై అక్రమ కేసులు పెడుతూ జైలులో నిర్బంధిస్తుండగా, సమాజంలోని అసమానతలు రూపుమాపడడానికి పాలక ప్రభుత్వాలను ప్రశ్నిస్తే దేశ వ్యతిరేక ముద్ర వేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు నిరంతరం దళితులు, ఆదివాసీలు, ఈ దేశ ప్రజలపై దాడి చేస్తూ మతం, కులం పేరుతో కుట్రలు చేస్తూ మసీదులు, చర్చిలను కూల్చాలని నినాదాలిచ్చి కల్లోలం సృష్టిస్తున్నట్లు విమర్శించారు. మధ్య భారతంలో ఛత్తీస్‌గడ్ ఎబ బిలోని అపార ఖనిజ సంపదలను కార్పొరేట్, పెట్టుబడిదారి వర్గాలకు అప్పజెప్పడం కోసం ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ కగార్ పే రుతో అమాయక ఆదివాసీలు, గిరిజనులను నక్సలైట్ల పేర్లతో భయభ్రాంతులకు గురిచేస్తూ ఎన్‌కౌంటర్లు చేస్తున్నట్లు తెలిపారు. పొరుగు దేశమైన పాకిస్థాన్‌తో యుద్ధం చేసే సందర్భంలో అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాళ్ళ కింద దేశ ఆత్మగౌరవాన్ని నరేంద్ర మోడీ తాకట్టు పెట్టినట్లు చెప్పారు. ఉగ్రవాదులతో, పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకున్న ప్రభుత్వం 50 ఏళ్ల నుండి ఈ దేశంలో అంతరాలు లేని సమాజం కోసం ఆదివాసుల పక్షాన పోరాడుతున్న మావోయిస్టులతో శాంతి చర్చలు చేయకుండా ఆ పార్టీ కేంద్ర కార్యదర్శిని ఎన్కౌంటర్ పేరుతో హత్య చేయడం సిగ్గుచేటని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి గజ్వేల్ ప్రాంతంలో ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలు ప్రజలలోకి తీసుకెళ్లి పరిష్కారం కోసం సిపిఐ ఉద్యమాలు చేస్తుందని పేర్కొన్నారు. సిపిఐ సీనియర్ నేత, జిల్లా కార్యవ ర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ పోరాటాలతో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాగా, పార్టీ నిర్మాణం కోసం గ్రామా ల్లో కార్యకర్తలు అహర్నిశలు పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల నిర్మాణం చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టాపురం లక్ష్మణ్, ఎడల వనేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, శివలింగు కృష్ణ, జేరిపోతుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టడంలో మహిళా సమాక్య ముఖ్యపాత్ర

భారత జాతీయ మహిళా సమాక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** భారతదేశం నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టి ప్రజలను విముక్తి పోరాటంలో భారత జాతీయ మహిళ సమాఖ్య ముందు ఉండి నడిపించిందని, భారత మహిళ సమాఖ్య 1954 జూన్ 4న కలకత్తా నగరంలో స్థాపించబడి నేటికి 71 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘమని ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మబిక్షం భవన్‌లో భారత జాతీయ మహిళ సమాఖ్య 71వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అరుణ అసఫాలి, రేణు చక్రవర్తి, అజారాబేగం, విమల ఫరుఖి, గీతాముఖర్జి లాంటి మహిళ ఉద్యమ నేతల సారధ్యంలో మహిళ సమాఖ్య నిర్మాణం చేయబడి మహిల విముక్తి కోసం నిరంతరం క్రియశీల పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సనాతన భావాలకు నిరసనగా ఉద్యమించి అనేక విజయాలు సాధించడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలియజేసే హక్కు ఉంటుందని, శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్దంగా నిరసన తెలిపిన మహిళ ఉద్యమకారులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు డిలిమిటేషన్‌తో సంబంధం లేకుండా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షురాలు అనంతుల మల్లేశ్వరి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోటమ్మ, దేవరం మల్లేశ్వరి, హేమలత, పొదిలి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం

REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గత కొన్నేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలో ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. వారసత్వం, సాదా బైనామా దరఖాస్తులు ఎక్కువగా వచ్చినట్లు తహశీల్దార్ మహ్మద్ మొసిన్ కలెక్టర్‌కు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణపై కలెక్టర్ తహశీల్దార్‌ను వివరణ కోరగా 59 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్‌కు వివరించారు. భూ భారతి రెవిన్యూ సదస్సు యొక్క విశిష్టత గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా మొర్తాల మహేందర్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు అతని తల్లి రాధమ్మను రప్పించి కుటుంబంలో నెలకొన్న వివాదం త్వరగా పరిష్కరించుకోగలిగితే భూ సమస్య కూడా త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ వెంట రెవెన్యూ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండలో బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 50 వ డివిజన్ హంటర్ రోడ్డు,విష్ణు ప్రియ గార్డెన్స్ విద్యుత్ నగర్ లో రూ.15 లక్షలతో కాలనీలో అంతర్గత రోడ్డు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను శంకుస్థాపన, నీలిమ జంక్షన్ నుంచి తెలంగాణ జంక్షన్ వరకు రూ.43.00 లక్షలతో నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు.

అంతక ముందు స్థానికంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన పనులను సత్వరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక కాలనీ వాసులు జంక్షన్ వెడల్పు చేయాలని కోరగా అధికారులు వాటిని పరిశీలించి కావాల్సిన అనుమతులు,విధి విధానాలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంప్చిదారుల జీవనోపాధికి సహకరించాలి: సిపిఐ




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గుంప్చిదారులకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నోటీసులు ఇవ్వడంపై సిపిఐ ఆధ్వర్యంలోనిరసన ఆందోళన చేపట్టి మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా కేంద్రంలోని కొత్తబజారులో కన్యకాపరమేశ్వరి దేవాలయం ప్రక్కన వీధి వ్యాపారస్థులు, కురవి రోడ్ బంధం దగ్గర గుంప్చిదారులకు అక్రమంగా మున్సిపాలిటీ సిబ్బంది నోటీసులు ఇచ్చారు. దీంతో గుంప్చిదారులతో కలిసి సిపిఐ ఆధ్యవంలో నిరసన ఆందోళన చేపట్టి కమీషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ ఆందోళనను ఉద్దేశించి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథి రెడ్డి మ్టాడుతూ గత ఎన్నో ఏళ్లుగా చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వీధి వ్యాపారస్తులకు అక్రమంగా ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాడు ఇంటిగ్రేట్ మార్కెట్ నిర్మాణ కోసం అక్కడ నుంచి వివిధ ప్రాంతాల్లోకి వెళ్ళి మున్సిపాలిటీకి పన్నులు కడుతూ చిరువ్యాపారాలతో జీవనోపాది సాగిస్తున్న చిరువ్యాపారులకు ఇచ్చిన అక్రమ నోటీసులు వెన్నక్కి తీసుకోవాలన్నారు.నాడు మున్సిపల్ చైర్మన్ కమీసనర్,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, అప్పటి కౌన్సిలర్లు మున్సిపల్ నిధులతో గుంప్చీలు తయారు చేసి స్వయంగా చైర్మన్, కమీషనర్, వార్డు కౌన్సిలర్లు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిన విషయమేనని, ఇప్పుడు వచ్చి జీవనోపాధి దెబ్బతీసే విధంగా అక్రమంగా నోటీసులు ఇవ్వడం సబబు కాదరి ఆయన అన్నారు. ఈ విషయంపై స్పందించిన కమీషనర్ పూర్వాపరాలు తెలుసుకుని వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలతో సిపిఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, జలగం ప్రవీణ్, కవిత, బోల భద్రయ్య, పాషా, మహేష్, బిచ్చు సురేష్, సుమన్, రఫీ, యాలాద్రి, సత్తెమ్మ, కిరణ్, యూసుఫ్, అహ్మద్ వీరన్న, పాల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయాలకు ప్రభుత్వం పెద్దపీట: యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** సంక్షేమ వసతి గృహాలకు, గురుకుల విద్యాలయాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థి ఈగ నందీష్ సిద్దార్థ విద్యాలయంలో పదవ తరగతి చదివి పరీక్ష ఫలితాలలో 557 మార్కులు సాధించి ప్రతిభా పురస్కారానికి ఎంపికైన నందీష్‌ను బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అధిక మార్కులు సాధించేందుకు కృషి చేసిన సిద్దార్థ విద్యాలయం ప్రిన్సిపల్ జక్కుల రవీందర్, కరెస్పాండెంట్ ఊర్మిళతోపాటు ఉపాధ్యాయులను అభినందించారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు విద్యలో రాణించాలని, వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాలయం ప్రిన్సిపల్ జక్కుల రవీందర్, కరెస్పాండెంట్ ఊర్మిళ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్‌పై గొడ్డలితో దాడి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కేంద్రం లోని మెకానిక్ షెడ్‌లో లారీ బ్యాటరీ దొంగిలిస్తున్న దొంగను పట్టుకునే ప్రయత్నం లారీ డ్రైవర్‌కు గాయాలైన సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మంగళవారం రాత్రి షెడ్‌లో నిలిపి ఉంచిన లారీలో ఉన్న డ్రైవర్ కళ్యాణ్, ఒక అనుమానాస్పద వ్యక్తి లారీ బ్యాటరీను దొంగిలించేందుకు ప్రయత్నిస్తున్నాడని గుర్తించాడు. దొంగను పట్టుకునేందుకు కళ్యాణ్ ప్రయత్నించగా, ఆ దొంగ ఘర్షణకు దిగుతూ అతనిపై గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన కళ్యాణ్‌ను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి

సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించిన అగ్ర నాయకులు రావి నారాయణ రెడ్డి అని, వారి జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. బుధవారం బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ రావి నారాయణ రెడ్డి 1908 జూన్ 4వ తేదీన నేటి యాదాద్రి భువనగిరి జిల్లా బొల్లేపల్లి గ్రామంలో జన్మించాడని, చిన్ననాటి నుంచి అభ్యుదయ భావాలతో పెరిగి అస్పృశ్యత నివారణ ఉద్యమం ప్రారంభించి కులం పేరుతో అస్పృశ్యతకు గురవుతున్న వారితో కలసి సహపంక్తి భోజనాలు పెట్టించాడు. నాడు రష్యా సాధిస్తున్న ప్రగతికి ముగ్ధుడై కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షతుడైయారని అన్నారు. దేశమంతటా స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం పోరాటం కొనసాగుతుంటే నిజాం రాష్ట్రంలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండేదని, నిరంకుశ, నియంతృత్వ విధానాలతో సామాన్య ప్రజలు అనేక కష్టాలు పడేవారని, హైదరాబాద్ సంస్థానంలో భూస్వాములు, పెత్తందారులు దోపిడీవర్గాల, నిజాం పోలీసుల దాష్టీకానికి, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలకు అల్లాడిపోతున్న జనసామాన్యాన్ని ఆదుకునేందుకు రావి నారాయణరెడ్డి ఆంధ్రా జన సంఘం ఏర్పాటుతో తెలంగాణ పల్లెలు చైతన్యవంతమై క్రమంగా నిజం వ్యతిరేక ఉద్యమ బాట పట్టాయని, అజ్ఞాతవాసం గడుపుతూ ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసి సాయుధ పోరాటం ప్రారంభించి పోరాటాన్ని ఉధృతం చేశాడని అన్నారు. 1946–48 మధ్యకాలంలో నిజాం సైనికులకు, గెరిల్లా దళాలకు మధ్య తీవ్ర పోరాటం నడిచిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి రావినారాయణరెడ్డి నాయకత్వం వహించి ముందుకు నడిపించాడని, తెలంగాణ చరిత్రలో సాయుధ పోరాటం ఒక మహోజ్వల ఘట్టమని తెలిపారు. 1952లో భారత దేశంలో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్గొండ లోక్‌సభ స్థానంలో కమ్యూనిస్టు పార్టీ తరఫున పోటీ చేసి ఆ ఎన్నికల్లో నెహ్రూ కన్నా అధిక ఓట్లతో గెలిచి చరిత్ర సృష్టించాడని కొనియాడారు. ఏ పదవిలో ఉన్న నిరాడంబరంగా ఉండడం, ప్రజా సమస్యలను ప్రస్తావించి వాటిని పరిష్కరింపజేయడం వంటివి నారాయణరెడ్డి వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మంద సదాలక్ష్మి , ఎన్ ఎ స్టాలిన్, జిల్లా నాయకులు నకీర్త ఓదెలు, జక్కు రాజు గౌడ్, మునిగాల బిక్షపతి, మంచాల రమాదేవి, ఎశబోయిన శ్రీనివాస్, రాసమల్లి దీన, లకవత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ తనిఖీ



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని, ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళ్తున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీ నగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండా కాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు.

## కెజిబివిలలో బాలికల నమోదును పెంచాలి: అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యను బలోపేతం చేయడంలో బాగంగా విద్యార్థినీల నమోదు సంఖ్యకు పెంచాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి 12 మంది స్పెషల్ ఆఫీసర్లతో జూమ్ మీటింగ్ నిర్వయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ బాలికల విద్యను బలోపేతం చేయవలసిని అవసరం ఉందన్నారు. అందు కొరకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు భద్రతతో కూడిన విద్య లభిస్తున్నందున బాలికలను అత్యధికంగా నమోదు చేయవలసిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందన్నారు. ఇంటర్ ఫలితాలను అడిగి తెలుసుకుంటూ పదవ తరగతి పాసైన విద్యార్థినీలు కేజీబీవీలోనే ఇంటర్‌లోని వివిధ కోర్సులలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నాను.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిసిడిఓ గౌసియా బేగం పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు

కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సమస్త విత్తన ఎరువుల, పురుగుమందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ కూడా ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయశాఖ సూచనల మేరకు విత్తన కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్ ఇవ్వాల్సిందిగా అట్టి బిల్లు మీద లాట్ నెంబర్ ఎంక్వైరీ డేట్ రైతు యొక్క పూర్తి వివరాలు రాయాలని దాని మీద తప్పకుండా విత్తన షాప్ యజమాని, రైతు సంతకం తీసుకోవాలని ఆదేశించారు. ఇట్టి బిల్లును పంట కాలువ అయ్యే వరకు కూడా భద్రపరచుకోవాలని ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా వరి పంటకు సంబంధించి కెఎన్ఎం 1638, ఎంటియూ 1224 రకాల అవుట్‌టన్ను సరిగా రావడం లేదని, నూకశాతం ఎక్కువగా వస్తున్న వలన అట్టి రకాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే విధంగా చూడాల్సిందిగా కోరారు. పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని, విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, డిఎస్పి ఎన్ రవీందర్, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరునాగారం, టాస్క్‌ఫోర్స్ సిఐ రమేష్, సమస్త మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ సీడ్, పెస్టిసైడ్ దుకాణ యజమానులు తదితరలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

ఎఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, విద్యారంగాన్ని విస్మరించడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ లకు తేడా లేదని ఎఐఎస్ఎఫ్ వరంగల్‌జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ మండల విద్యాధికారి అధికారి అశోక్ కుమార్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్లా శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయలేదని విమర్శించారు. జూన్ 12న ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కానునందున సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలో కొట్టుమిట్టాడుతున్నాయని, విద్యార్థులను వంచించడంలో టిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు పెద్ద తేడా లేదని విమర్శించారు. రానున్నది వర్షాకాలమని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్ని బిల్డింగ్స్ శిథిలావస్థలో ఉన్నాయని, అలాంటి పాఠశాలల బిల్డింగ్‌లను గుర్తించి, తక్షణమే తొలగించి నూతన భవనాల నిర్మించాలన్నారు. అదేవిధంగా తరగతులకు అనుగుణంగా టీచర్స్ ను నియమించాలని, పాఠశాలలో పరిశుభ్రత కోసం స్కావెంజర్స్ లను నియమించాలన్నారు. కొన్ని పాఠశాలలకు ప్రహరి గోడలు, కిటికీలకు జాలీలు, కరెంటు సదుపాయం, లేదా వాటర్ సదుపాయం, మరుగుదొడ్ల సౌకర్యాలు లేని పాఠశాలలు కూడా జిల్లా కేంద్రంలో ఉన్నాయని, తక్షణ వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సమస్యలు పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న రియంబర్స్‌మెంట్ , స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ హారీష్, వంశీ, రాకేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. బుధవారం కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ అతిథి గృహంలో ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్, దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై అధికారులు, గుత్తేదార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, గణపురం మండలం బుద్దారం నుండి రేగొండ మండలంలోని కొడవటంచ వరకు జరుగుతున్న రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భాగిర్దిపేట స్టేజీ, రేగొండ పోలీస్ స్టేషన్, లింగాల క్రాస్ వద్ద జరుగుతున్న ఆర్చి పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆలయ గర్భ గుడి పనులు, కాంపౌండ్ వాల్, ఆలయ మాడ వీధుల్లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. అన్ని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంకు ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే బాలాలయంలో ప్రత్యేక పూజలు చేసి, గర్భగుడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలు ఎస్ఎస్ఆర్ విద్య సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, ఆలయ చైర్మన్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి : కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్:** భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ నాయబ్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో దళిత, బలహీన వర్గాలకు చెందిన కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బుధవారం హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అనుబంధ సంస్థ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి ఏల్పుల ధర్మరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో ఎక్కువ శాతం నిరుపేదలైన దళిత బలహీన వర్గాలకు చెందిన కార్మికులు ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని, వీరు నగరాన్ని శుభ్రంగా చేసి నగరంలోని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే పాత్రను పోసిస్తున్నారని, ఇలాంటి వారికి ఇందిరమ్మ ఇండ్లను మొదటి ప్రాధాన్యత వీరికే ఇవ్వాలని కోరారు. అదేవిధంగా వీరికి రేషన్ కార్డులు, వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య రక్షణ కల్పించాలని వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కు వారు విజ్ఞప్తి చేశారు.ఈ వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో బొక్క ఏలియా, ఎం శ్రీనివాస్, ఎం శంకర్, ఏ ఎల్ల స్వామి ప్రదీప్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరదలపై ముందస్తు రక్షణ చర్యలపై సమావేశం

కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** నేడు ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాల్లో వర్షా కాలం వరదలపై ముందస్తు చర్యల పై నిర్వహించే సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన లో తెలిపారు. వర్షాకాలంలో రానున్న వరదలపై ముందస్తు రక్షణ చర్యలు తీసుకునే ఉద్దేశంతో 5న మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని లైన్ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. వరదల పట్ల సకాలంలో స్పందించే విధంగా సంబంధిత శాఖల మధ్య సమన్వయం కోసం ఈ సమావేశం నిర్వహించబడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## శ్రీ చైతన్య విద్యార్థిని అయేషాకు బంగారు పతకం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు పంచాయతీ పరిధిలోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్న షేక్ అయేషా బేగం బంగారు పతకాన్ని సాధించింది. 2020–24 విద్య సంవత్సరానికి గాను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యునివర్సిటీ 13వ వార్షికోత్సవంలో అందజేశారు. మంగళవారం రాష్ట్ర గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ హైదరాబాద్‌లోని యూనివర్శిటీలో విద్యార్థినికి పతకాన్ని అందజేశారు. ఎలక్ట్రికల్ విభాగంలో జెఎన్‌టీయూ స్థాయిలో 8.79 గ్రేడింగ్ పాయింట్లతో టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్‌రావు, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక, ఫ్యాకల్టీ అయేషాను అభినందించారు.

## పేదలను వంచిస్తున్న పాలకులు

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు జానిమియా



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన పాలకులు ప్రజలను వంచించి పాలన సాగిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా ఆరోపించారు. బుధవారం ఖమ్మం నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో రఘునాథపాలెం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పల్లెపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జానిమియా మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల ను అమలు చేస్తామని గద్దెనెక్కి రెండేళ్లు కావస్తున్నా ఒక గ్యారెంటీ కూడా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందని అందుకే బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గిస్తూ వస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి బాగం ప్రసాద్, నాయకులు జూల వెంకటేశ్వర్లు, బోడ చిన, రావెళ్ల సురేష్, నాగ, గరిడ రాంబాబు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత సాధించాలి

మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ



**ప్రజాపక్షం/ఇల్లెందు :** దేశంలో మహిళాసాధికారిత సాధించాలని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ పేర్కొన్నారు. స్థానిక సిపిఐ విఠల్‌రావు రాజ్‌భవన్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ ఆవిర్భావ వేడుకల్లో ఆమె మాట్లాడారు. ముందుగా సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కనకతార, మేరి పద్మ, దేవరకొండ సుమతి, గుగులోత్ సోని, చంద్రావతి,బంధం లక్ష్మి ,ఈ.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలి



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపునకు తక్షణమే నిర్ణయం తీసుకొని వేతనాలను పెంచాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కేడబ్ల్యూ కృష్ణఫర్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెం కార్పోరేట్‌లోని ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను సవరించి అమలు చేయడంలో, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడంలో, కనీస వేతనాలు సలహా మండలి నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వా ఆమోదానికి సిఫారసు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి,చుక్కయ్య, రాజేష్,ఆదిలక్ష్మి, మణెమ్మ, రాజేశ్వరి, లక్ పతి, రాజు, సుశీల, వెంకటేశ్వర్లు, రాము, విష్ణు, సాగర్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి : తహసీల్దార్ శ్వేత



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** భూభారతి చట్టానికి సంబంధించి గ్రామా ల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రఘునాథపాలెం తహసీల్దార్ ఎస్.శ్వేత తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో తహసీల్దార్ శ్వేత ఆధ్వర్యంలో, శివాయిగూడెంలో నయాబ్ తహసీల్దార్ మురళీధర్ ఆధ్వర్యంలో భూ సమస్యలకు సంబంధించి రైతులు, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్వేత మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు దరఖాస్తుల స్వీకరణకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని గొల్లగూడెంలో అర్బన్ తహసీల్దార్ సైదులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, లకావత్ సైదులు, ఆర్ఐ వహీద్ పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి

అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్డుదారులకు సమయానికి సన్నబియ్యం అందించాలన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ఖమ్మం నగరంలోని జూబ్లీపురలో గల రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈపాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని సూచించారు. నిర్ణీత సమయంలో షాపు తెరిచి ఉంచాలని రేషన్ పంపిణీలో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని టిసివి రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన 530 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందన్నారు గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందన్నారు. మొదట విడతగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.22వేల500కోట్ల రూపాయలతో 4లక్షల50వేల ఇండ్ల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందన్నారు. ఎన్ని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఆయన ఆదేశాలతో పాలన కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3వేల500ఇండ్లు, చెంచులకు కూడా పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింక్ చొక్క వేసుకున్న వారికి మాత్రమే పథకాలు ఇచ్చారని, తమ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేదకు ఇళ్లు నిర్మాణాలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలనే 20లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం రామన్నపేట, దారేడు, పోలిశెట్టిగూడెం, తీర్థాలలో సిసి, బిటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, ఆర్‌డిఒ నరసింహారావు, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎసిపి తిరుపతిరెడ్డి, ఎడిఎ సరిత, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, సిపిఐ నాయకులు లింగా వెంకటనారాయణ, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, ధరావత్ రామ్మూర్తినాయక్, అజ్మీరా అశోక్‌నాయక్, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, భూక్య సురేష్‌నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకట్‌రెడ్డి, బానోత్ భాస్కర్, బోడ వెంకన్న, బానోత్ కిషోర్, కందుకూరి వెంకటనారాయణ, హరి, చింతమళ్ల రవికుమార్, నెల్లూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు చుట్టం.. భూభారతి

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం పేద ప్రజలకు చుట్టంగా మారిందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శీతాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ జూన్ 3 నుండి 20వ తారీకు వరకు ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయంలో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ సదస్సులో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధి విధానాలుగా వివరించబడతాయన్నారు. భూ భారతి రెవెన్యూ చట్టం యొక్క విధి విధానాలను ప్రజలకు వివరించాలని అధికారులను ఆదేశించారు. రేపల్లెవాడ గ్రామంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్ధార్ సంధ్యారాణి, డిప్యూటీ తహసీల్ధార్ ప్రసన్న, ఆర్ఐ ఆంగోతు తారాచంద్, రెవెన్యూ సిబ్బంది రామారావు, రోజా, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, బోజ్యానాయక్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, ఫజల్ బక్ష, తదితరులు పాల్గొన్నారు.



అలుగు నిర్మాణ పనులకు భూమి పూజ

మండలంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్ట్ సీతాయిగూడెంలోని వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ అలుగు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 33 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఇ ఎస్.శ్రీనివాసరెడ్డి, ఇఇ సురేష్‌కుమార్, డిఇ క్రిష్ణ శంకర్, ఎఇ నరసింహారావు, తహసీల్ధార్ సంధ్యానాణి, ఎంపిడిఒ అశోక్, డిప్యూటీ తహసీల్ధార్ ఎల్.ప్రసన్న, పంచాయితీ శాఖ డిఇ సైదుల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/మణుగూరు :** నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని గుట్టమల్లారం రైతువేదికలో బుధవారం ఎమ్మెల్యే పాయం ప్రతి గ్రామానికి విత్తనోత్పతి పథకం ద్వారా రాయితీపై వరిలో డబ్ల్యూజిఎల్44(సిద్ధి) రకం, పెసరలో ఎంజిజి295 రకం పంట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఈ నాణ్యమైన విత్తనాలతో పంట పండించి వానాకాలం సీజన్‌లో మంచి దిగుబడి సాధించాలని కోరారు. వీటినుంచి వచ్చిన విత్తనాలను ఆగ్రామాల్లోని మిగతా రైతులు వచ్చే సీజన్లో ఈ విత్తనాలను వాడాలన్నారు, రైతులు ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నరావిగూడెం, మణుగూరు, సమితిసింగారం, అన్నారం గ్రామాల రైతులకు ఈ విత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో మణుగూరు మండల వ్యవసాయ అధికారీ వి.రాహుల్‌రెడ్డి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు, మణుగూరు డిప్యూటీ తహసీల్దార్ రామారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపి, ఆయా గ్రామాల రైతులు కొమరం వెంకటమ్మ, తెల్లం రమణ, నాదెండ్ల సతీశ్, కలెబోయిన ప్రసాద్, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ పిరినాకి నవీన్, కాంగ్రెస్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే రాగమయి



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదలకు సంక్షేమం పథకాలు అందిస్తూ, పల్లెలను, పట్టణాలను అభివృద్ధి పదం వైపు నడిపించేది ఒక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. అందుకు అందరు కలిసి కట్టుగాపార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని, ప్రజలు కష్ట సుఖాల్లో తోడు, నీడగా ఉంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్, కుమారి, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ గాదే చెన్నకేశవరావు, చలగుళ్ళ నర్సింహారావు, కమల్ పాషా, సుజలరాణి, పింగుల సామ్యేల్, మున్సిపల్ కమీషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 'భూ భారతి'ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కనకయ్య

**ప్రజాపక్షం/ఇల్లెందు :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య రైతులకు సూచించారు. మండల పరిధిలోని బేతంపూడి గ్రామంలో మండల రెవెన్యూ అధికారుల అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. భూ భారతి చట్టంతో భూవివాదాలకు పరిష్కారం చూపుతుందన్నారు. భూ రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు, అప్పీల్ వ్యవస్థ, ఆర్వోఆర్ సవరణలకు ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## వెంకట కృష్ణప్రసాద్ మృతికి కలెక్టర్ సంతాపం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న నల్లగట్ల వెంకటకృష్ణప్రసాద్ మృతికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంలో గల వారి స్వగృహంలో ఉంచిన వెంకటకృష్ణప్రసాద్ భౌతికాయాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటకృష్ణప్రసాద్ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి


జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** భూ సమస్యలున్న వారు జూన్ 20వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచెలక గ్రామంలో నిర్వహించిన భూభారతిలో భూ సమస్యలపై రైతులిచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భాగంగా రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం, హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు నిషేదిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనెంబర్ లేకుండా ఉండటం, పట్టాపాస్ పుస్తకం లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్టీ బిలో చేర్చిన భూ సమస్యలు, భూ సేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్వోఎఫ్ఐర్ చట్టం ప్రకారంఅధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడతారన్నారు. నిర్దేశించిన గడువులోపు పరిష్కరిస్తారని చెప్పారు. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్లను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్‌డిఓ మధు, లక్ష్మీదేవిపల్లి తహశిల్దార్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఇవిఎం గోడౌన్ తనిఖీ...** ఆర్‌డిఒ కార్యాలయ ఆవరణలోని ఇవిఎం గోడౌన్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఇవిఎం భద్రతకు సంబంధించి ప్రతీ నెలా తనికీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం తనిఖీ రికార్డులో సంతకం చేశారు. కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ ఎండి ముజాహీద్, రంగప్రసాద్, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి బడిబాట




విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యం
ఈనెల 6 నుంచి 19 వరకూ నిర్వహణ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా రేపటి నుంచి జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నెల ఆరు నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విద్యాశాఖాధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 1214 పాఠశాలల్లో 69వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. అంతకు ముందు సంవత్సరం కంటే గతేడాది ఆరువేల మంది విద్యార్థులు తగ్గినట్లు సమాచారం. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య తగ్గకుండా పెరిగేలా అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ విద్యార్థులను చేర్పించాలని ప్రచారం చేపట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వసతుల కల్పనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. గతంలో జరిగిన పొరపాట్లను సరి చేసుకుంటూ ఈ ఏడాది బడిబాటను పకడ్బందీగా నిర్వహించేలా జిల్లా విద్యాశాఖాధికారులు దృష్టి సారించారు. ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో ఉన్న వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, డిజిటల్ బోధన, ఇంగ్లీష్ బోధన ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. ఈ ఏడాది బడిబాట కార్యక్రమాన్ని ముందుగానే నిర్వహిస్తుండడంతో మంచి ఫలితాలు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరున గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఏడున ఇంటింటికి వెళ్లి బడిఈడు పిల్లలను గుర్తించనున్నారు. ఈ నెల ఎనిమిది నుంచి 10 వరకు కరపత్రాలతో ప్రచారం నిర్వహించనున్నారు. డ్రాపౌట్ పిల్లలను బడిలో చేర్పించడం, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించేలా చర్యలు చేపట్టనున్నారు. 11న ఆయా కార్యక్రమాలపై సమీక్షించనున్నారు. ఈనెల 12న అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలను ప్రారంభించనున్నారు. తొలి రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం ను అందించేలా కార్యాచరణ చేపట్టారు. ఈనెల 13న సామూహిక అక్షరాభ్యాసం బాలల సభ నిర్వహించనున్నారు. ఈనెల 16న ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), లెర్నింగ్ ఇంప్రూమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 17న విలీన విద్య, బాలికల విద్యా దినోత్సవాన్ని జరపనున్నారు. 18న తరగతి పాఠశాలల్లో డిజిటలీకరణపై అవగాహన, మొక్కల పెంపకం ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించనున్నారు. 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నారు.

# క్రీడ

## ఇంగ్లాండ్‌ను వెంటాడుతున్న బౌలింగ్ కష్టాలు..!



ఇంగ్లాండ్ జట్టును వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టీమిండియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను విజయంతో ఆరంభించాలని కసితో ఉన్న ఆతిథ్య జట్టుకు బౌలింగ్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పేసర్ మార్క్‌వుడ్ జోఫ్రా ఆర్చర్ గాయపడ్డారు. క్రిస్ వోక్స్ సైతం ఫిట్‌నెస్ కోసం నానా పాట్లు పడుతున్నాడు. అంతలోనే యువ పేసర్ గస్ అట్కిన్సన్ సైతం గాయం పడ్డాడు. దాంతో.. ఇండియాతో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. కండరాల గాయంతో బాధపడతున్న ఈ స్పీడ్‌స్టర్ కోలుకునేందుకు సమయం పట్టడనుంది. సో.. జూన్ 20 మొదలయ్యే మొదటి టెస్టులో అతడు ఆడడం దాదాపు అసాధ్యమే. 'యువ పేసర్ గస్ అట్కిన్సన్ కుడి కాలి తొడకండరాల గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. అతడు ఇండియాతో జూన్ 20న జరుగబోయే తొలి టెస్టుకు దూరమయ్యే అవకాశముంద'ని ఇంగ్లాండ్ బోర్డు తెలిపింది. స్వదేశంలో జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్టులో అట్కిన్సన్ గాయపడ్డాడు. దాంతో.. అతడు వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌లో భాగంగా టీమిండియాతో సిరీస్‌కు అతడు అందుబాటులో ఉండకపోవచ్చు. ఒకవేళ తొలి టెస్టులోపు అట్కిన్సన్ కోలుకొని, ఫిట్‌నెస్ సాధించకుంటే ఇంగ్లాండ్‌కు వైవిధ్యమైన పేస్ బౌలర్ కొరత ఏర్పడనుంది. నిరుడు వేసవిలో అరంగేట్రం చేసిన అట్కిన్సన్ 12 మ్యాచుల్లోనే 55 వికెట్లు పడగొట్టాడు.

**గిల్ సారథ్యంలో..** శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు జూన్‌లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో జూన్ 20న ఇరుజట్ల మధ్య తొలి టెస్టుతో సిరీస్ మొదలవ్వనుంది. జూలై 2న రెండో టెస్టు, జూలై 10న మూడోది, జూలై 23న నాలుగో మ్యాచ్, జూలై 31న ఐదో టెస్టులో భారత్, ఇంగ్లాండ్ తలపడుతాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025–27 సైకిల్‌లో ఇరుజట్లకు ఇదే మొదటి సిరీస్. కాబట్టి.. ఇరుజట్లు విజయం కోసం తమ అస్త్రాలను ఉపయోగించనున్నాయి. సిరీస్ కొల్లగొట్టేందుకు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. కోహ్లీ, రోహిత్, అశ్విన్ వంటి సీనియర్లు వీడ్కోలు పలికిన నేపథ్యంలో.. కుర్రాళ్లతో నిండిన జట్టును గిల్ ఎలా నడిపిస్తాడు అనేది ఆసక్తికరంగా మారనుంది.

## చైనాలో ఆసియా కప్..



## ట్రోఫీ విజేతకే వరల్డ్ కప్ బెర్తు!

మహిళల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ షురూ కానుంది. 10 రోజుల పాటు జరుగనున్న ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్ బీలో చోటు దక్కించుకున్న భారత జట్టు తొలి పోరులో థాయ్‌లాండ్‌ను ఢీ కొట్టనుందని బుధవారం హాకీ ఇండియా వెల్లడించింది. గత ఎడిషన్‌లో కాంస్యం కొల్లగొట్టిన టీమిండియా ఈసారి పసిడిపై గురి పెట్టింది. మరో విషయం ఏంటంటే.. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన జట్టు 2026 మహిళల ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ పోటీలకు నేరుగా అర్హత సాధించనుంది. సో.. భారత జట్టు ఈ ఈవెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే కసితో ఉంది.

**సెప్టెంబర్ 6న జపాన్‌తో..**

ఆసియా కప్ పోటీలకు అర్హత సాధించిన జట్లను గ్రూప్ ఏ, గ్రూప్ బీలుగా విభజించారు నిర్వాహకులు. పూల్ – ఏలో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ జట్లకు చోటు దక్కింది. పూల్ – బీలో భారత్, జపాన్, సింగపూర్, థాయ్‌లాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థాయ్‌లాండ్‌తో తలపడనుంది. సెప్టెంబర్ 6న డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్, సెప్టెంబర్ 8న సింగపూర్‌తో అమీతుమీ తేల్చుకోనుంది టీమిండియా. 'పూల్ బీలో డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్‌తో మ్యాచ్ మాకు పెద్ద సవాలే. కానీ, ఆరంభంలోనే కఠిన ప్రత్యర్థిని ఎదుర్కోవడం ద్వారా మా క్రీడాకారిణుల నైపుణ్యాలు మెరుగుపడతాయి. ప్రస్తుతానికి బాగా ఆడడంపైనా, క్రమశిక్షణతో ఉండడం మీద మాత్రమే మేము దృష్టి పెడుతున్నాం. ఒక్కో మ్యాచ్ గెలుస్తూ ముందుకు సాగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఫైనల్‌కు చేరడంతో పాటు ట్రోఫీ గెలవాలనే కసితో ఉన్నాం. తద్వారా 2026 మహిళల ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధించాలనేది మా ప్రధాన ఉద్దేశం' అని భారత సారథి సలీమా టెటే వెల్లడించింది. 2017లో చివరిసారిగా భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచింది.

## స్టార్ జోడీకి చుక్కెదురు..

### కరుణాకరన్, ఆద్య ముందంజ

ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు సత్తా చాటుతున్నారు. సింగిల్స్‌లో సింధు, డబుల్స్‌లో సాత్విక్ జోడీలు ముందంజ వేయగా.. మిక్స్‌డ డబుల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్ – ఆద్యా వరియత్ ద్వయం సైతం అదరగొట్టింది. అలవోకగా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. అయితే.. ఇదే విభాగంలో పోటీపడిన భారత క్రీడాకారులు తొలి రౌండ్‌లోనే ఓటమితో ఇంటి దారి పట్టారు. ఇండోనేషియా ఓపెన్‌లో కరుణాకరన్ – ఆద్యా వరియత్ జోడీకి తొలి రౌండ్‌లో కఠిన ప్రత్యర్థి ఎదురైంది. అయినా సరే పట్టుదలగా ఆడిన భారత మిక్స్‌డ జంట చైనీస్ తైపీకి చెందిన యె హాంగ్ వీ, నికొలె గొంజలెస్ చాన్ ద్వయాన్ని మట్టికరిపించింది.



ఉత్కంఠగా సాగిన పోరులో 1521తో తొలి సెట్‌లో ఓడినా ఒత్తిడికి లోనవ్వలేదు కరుణాకరన్, ఆద్యా. 45 నిమిషాల పాటు నువ్వానేనా అన్నట్టు జరిగిన మ్యాచ్‌లో భారత రాకెట్ ద్వయం 2116, 2117తో చివరి రెండు సెట్లలో ప్రత్యర్థి ఆట కట్టించింది.

**ఫేవరెట్ ద్వయం ఓటమి**

మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్ – రుత్విక శివానీ గద్దె జోడీకి మాత్రం నిరాశే మిగిలింది. యుచీ షిమొగమీ, సయక హొబర(జపాన్) చేతిలో భారత ద్వయం 1421, 921 చిత్తుగా ఓడిపోయింది. అశిత్ సూర్య – అమృత ప్రముఖేశ్ జోడీకి సైతం మొదటి రౌండ్‌లోనే చుక్కెదురైంది. ఫేవరెట్ అయిన ధ్రువ్ కపిల – తనీషా క్రాస్టో ద్వయం కూడా ముందంజ వేయలేకపోయింది. సెకండ సీడ్ టాంగ్ జీ చెన్, ఈ వీ తోహ్(మలేషియా)లకు కనీసం పోటీ ఇవ్వలేక మ్యాచ్‌ను చేజార్చుకుంది.



అక్కినేని అఖిల్ వివాహ ఆహ్వాన పత్రికను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లుకు సినీ నటుడు అక్కినేని నాగార్జున అందించారు. ఈనెల 6వ తేదిన అన్నపూర్ణ స్టూడియోలో వివాహం జరుగనుంది. వ్యాపారవేత్త కుమార్తె జైనాబ్‌ను అఖిల్ వివాహం చేసుకుంటున్నారు.

## కుబేర సెన్సార్ పూర్తి



తమిళ నటుడు ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా కుబేర. అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషించిన ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ప్యాన్ ఇండియా సినిమాగా తెరకెక్కిన ఈ సినిమా తమిళ ఆడియోను ఇటీవలే విడుదల చేశారు. తెలుగు, హిందీ ఆడియోను కూడా త్వరలోనే ఆవిష్కరించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని నిర్మాతల్లో ఒకరైన పుష్కర్ రామ్మోహన్ రావు తెలిపారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఈనెల 20న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ధనుష్ సరసన రష్మిక మందాన హీరోయిన్‌గా నటించింది. దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందించారు.

## 'దేవిక అండ్ డానీ' వెబ్ సిరీస్

6 నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్



దేవిక అండ్ డానీ వెబ్ సిరీస్ జూన్ 6 నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ వెబ్ సిరీస్‌లో రీతూ వర్మ, సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, కోవై సరళ, సోనియా సింగ్, గోకరాజు రమణ, శివన్నారాయణ, వివాహర్ష, షణ్ముఖ్, అభినయశ్రీ, మౌనికా రెడ్డి, ఈశ్వర్య వుల్లింగల తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. బి.కిషోర్ దర్శకత్వంలో సుధాకర్ చాగంటి దీన్ని నిర్మించారు. హీరోయిన్ రీతూ వర్మ మాట్లాడుతూ ''వెబ్ సిరీస్ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నాను. ఔట్ ఆఫ్ ది బాక్స్ కాన్సెప్ట్ వస్తే చేద్దామనుకున్నాను. ఆ సమయంలో 'దేవిక అండ్ డానీ' వంటి నిజాయతీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇది నా అదృష్టంగా భావిస్తున్నానని ఆమె అన్నారు. సూర్యవశిష్ట్ మాట్లాడుతూ ''సాధారణంగా ఊర్లలో ఉండే అమ్మాయిలకు చాలా ఇబ్బందులుంటాయి. ఈ పని చేయాలని, ఆ పని చేయకూడదని అంటుంటారు. అలాంటివాళ్లు బయటకు వెళితే ఎలా మారుతారనే ఓ విషయాన్ని చక్కగా 'దేవిక అండ్ డానీ'లో చూపించారు. దేవిక అనే అమ్మాయి జీవితాన్ని డానీ, సుబ్బు లాంటి పాత్రలు ఎలా మార్చాయనేది కూడా ఇందులో చూడొచ్చు. తప్పకుండా ఈ సిరీస్ అందరికీ నచ్చుతుంది. నిర్మాత సుధాకర్ చాగంటి మాట్లాడుతూ '''దేవిక అ‌ండ డానీ' వంటి సిరీస్‌తో మీ ముందుకు రానుండటం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఏడు ఎపిసోడ్స్ ఉన్న సిరీస్. జియో హాట్‌స్టార్ వారు ఎంతగానో సపోర్ట్ చేశారు. జూన్6న స్ట్రీమింగ్ కానున్న ఈ సిరీస్‌ను ఎంతగానో ఎంజాయ్ చేస్తారు అని చెప్పారు. డైరెక్టర్ బి.కిషోర్ మాట్లాడుతూ 'శ్రీకారం' తర్వాత ఈ సిరీస్ చేయటం చాలా ఆనందంగా ఉంది. టీజర్, ట్రైలర్, ఇప్పుడు చూసిన రెండు ఎపిసోడ్స్ అందరికీ నచ్చే ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌనిక, నందిని, సినిమాటోగ్రాఫర్ వెంకట్ సి.దిలీప్, మ్యూజిక్ డైరెక్టర్ జై క్రిష్, ఎడిటర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రీల్

## హరిహర వీరమల్లు విడుదల వాయిదా!



పవన్ కళ్యాణ్ హీరోగా ఏ ఎం రత్నం నిర్మించిన 'హరిహర వీరమల్లు' సినిమా విడుదల వాయిదా పడుతోందా? అంటే అవుననే ఫిలిం నగర్ వర్గాలు అంటున్నాయి. నిజానికి ఈనెల 12న విడుదల కావాల్సి ఉంది. కానీ సాంకేతిక కారణాల వల్ల ఈ సినిమా విడుదల వాయిదా వేస్తున్నారు. అయిదేళ్ళ క్రితం ఈ సినిమా క్రిష్ (జాగర్లమూడి రాధాకృష్ణ) దర్శకత్వంలో హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ప్రారంభం అయింది. అనేక కారణాల వల్ల ఈ సినిమా షూటింగ్ ఆలస్యమైంది. మధ్యలో దర్శకుడు క్రిష్ ఈ సినిమా నుంచి బయటికి వెళ్లిపోయారు. దీంతో ఈసినిమా బాధ్యతలు ఏ ఎం రత్నం కొడుకు జ్యోతి క్రిష్ణ దర్శకత్వం వహించారు. పవన్ కళ్యాణ్ ఏపి ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తరువాత కూడా షూటింగ్ చేసి సినిమా పూర్తి చేశారు. ఎట్టకేలకు ఈనెల 12న వి దుదల చేయాలనుకున్నారు. ఆ దిశగా ప్రయత్నాలు వేగవంతం చేశారు. కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది.

## మ్యాడ్ నెస్ షురూ!

బన్నీ వాస్ వర్క్స్‌తో కలిసి నవతరం నిర్మాణ సంస్థలు సప్త అశ్వ క్రియేటివ్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ ఒక ఆసక్తికర చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కట్టిపడేసే ప్రీలుక్ పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి, ట్రేడ్‌తో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ తొలిసారిగా సినిమాను సమర్పిస్తుండటం.. ఈ ప్రాజెక్ట్‌పై నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ఈ చిత్రంతో విజయేంద్ర ఎస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమాకి సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, ఆర్ట్ డైరెక్టర్‌గా గాంధీ నడికుడికర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరి వ్యవహరిస్తున్నారు.



## మాజీ సిఎస్ సోమేష్‌కుమార్‌కు

# బిగిస్తున్న ఉచ్చు

### తెరపైకి జిఎస్‌టి కుంభకోణం కేసు



ప్రజాపక్షం/హైదరాబాద్ : బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేష్‌కుమార్‌కు సిఐడి ఉచ్చు భిగిస్తుంది. 202022 మధ్య తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ.1,400 కోట్ల విలువైన జిఎస్‌టి కుంభకోణం గత ఏడాది జూలైలో వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై ముందుగా హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ కేసును ప్రభుత్వం రాష్ట్ర నేర పరిశోధక విభాగం (సిఐడి)కి బదిలీ చేశారు. సిఐడిలో ఈ కేసు సుమారు ఏడు నెలల నుంచి పెండింగ్‌లో ఉంది. తాజాగా సిఐడి అధికారులు ఈ కేసుపై దృష్టి సారించినట్లు తెలిసింది. ఈ కేసులో నిందితులుగా మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్, వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్.వి. కాశీ విశ్వేశ్వర రావు,వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ ఏ. శివరామ ప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వంటి సంస్థలు ప్రధాన నిందితులుగా ఉన్నారు.ప్రస్తుతం సిఐడి ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తోంది. ముఖ్య నిందితులను విచారణకు పిలవాలని యోచిస్తోంది. వాణిజ్య పన్నుల శాఖ, జిఎస్‌టి కమిషనరేట్ నుండి అవసరమైన డేటాను సేకరిస్తోంది. త్వరలో సోమేష్‌కుమార్‌తో పాటు నిందితులను సిఐడి విచారించనుంది. విచారణ ప్రారంభమైతే పలువురి అరెస్టులు కూడా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. ఈ మోసానికి సహకరించేందుకు 'Special Initiatives' అనే వాట్సాప్ గ్రూప్‌ను ఉపయోగించినట్లు సమాచారం.

**కేసు నేపథ్యం..**

ఈ కుంభకోణం 2020 నుండి 2022 మధ్యకాలంలో జరిగింది. బిగ్ లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ అనే సంస్థ మానవ వనరుల సరఫరాదారుగా నమోదు చేసుకుని, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా రూ.25.51 కోట్ల విలువైన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటిసి) క్లెయిమ్ చేసింది. ఈ విధంగా, మొత్తం సుమారు రూ1,400 కోట్ల విలువైన ఐటిసి అక్రమంగా క్లెయిమ్ చేయబడినట్లు గుర్తించారు.

**స్కామ్ విధానం..**

వాణిజ్య పన్నుల శాఖ, ఐఐటిహైదరాబాద్ సహకారంతో, పన్ను రిటర్‌లను పరిశీలించడానికి స్క్రూటినీ మాడ్యూల్స్‌లు అభివృద్ధి చేసింది. అయితే, ఈ మాడ్యూల్స్‌లో మార్పులు చేసి, కొన్ని రిటర్లను గుర్తించకుండా చేశారు. దీంతో, 75 సంస్థలు అక్రమంగా ఐటిసి క్లెయిమ్ చేయగలిగాయి. ఉదాహరణకు, తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఒక్కటే రూ.1,000 కోట్ల వరకు ఐటిసి క్లెయిమ్ చేసినట్లు గుర్తించారు.

## 'రావి'కి ఘన నివాళి



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రైతాంగ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, పద్మవిభూషణ్ రావి నారాయణరెడ్డికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు ఘనంగా నివాళ్లు అర్పించారు. దివంగత కమ్యూనిస్టులు నాయకులు రావి నారాయణరెడ్డి 118 జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో ఆయన చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జ్యోతి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతరాజు ఉప్పలయ్య, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి శ్రీమాన్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి గోవిందు, బోయ శ్రీరాములు, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 'ఫాల్కన్ స్కామ్' కేసులో ప్రధాన నిందితుల అరెస్ట్

### పరారీలో కీలక నిందితుడు

### సిఐడి డిజి శిఖాగోయల్ ప్రకటన



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ కుంభకోణం కేసులో ఇద్దరు ప్రధాన నిందితులను అరెస్టు చేసినట్లు సిఐడి డిజి శిఖాగోయల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే కేసులో గతంలో ఏడుగురు నిందితులకు అరెస్టు చేయగా పరారీలో కీలక నిందితుడు కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్‌తో పాటు అతని సహచరుడు రవి కుమార్‌ను సిఐడి పోలీసులు చాకచక్యగా అరెస్టు చేశారు. నిందితుల నుండి రూ.2.5కోట్ల విలువైన మూడు కార్లు, రూ.10కోట్ల విలువైన 14 ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు 'ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్' 'క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్' పేర్లతో కంపెనీలను పెట్టారు. అధిక శాతం వడ్డీలు ఇస్తామని సుమారు 7,056 మంది పెట్టుబడిదారుల నుండి రూ.4,215 కోట్లు సేకరించారు. ఇందులోకనీసం 4,065 మంది పెట్టుబడిదారులు రూ.792 కోట్లు నష్టపోయారు. నిందితులు బాధితుల నుంచి సేకరించిన డబ్బును క్రిప్టోకరెన్సీ ప్లాట్‌ఫారం, మల్టీలెవెల్ మార్కెటింగ్ సీమ్‌లు, లగ్జరీ హాస్పిటాలిటీ, ప్రైవేట్ చార్టర్ సర్వీసులు, రియల్ ఎస్టేట్ వంటి వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టారని సిఐడి దర్యాప్తులో తేలినట్లు శిఖాగోయల్ తెలిపారు. నిందితులపై ఈ కేసులో భారతీయ న్యాయ సనిహిత (బిఎన్‌ఎస్) సెక్షన్లు 316(2), 318(4), 61(2), తెలంగాణ రాష్ట్ర డిపాజిటర్ల రక్షణ చట్టం, 1999 సెక్షన్ 5 కింద కేసులు నమోదు చేశామని తెలిపారు. వీరిపై సిఐడిలో మొత్తం మూడు కేసులు నమోదు చేశామన్నారు. అధిక లాభాలు హామీ ఇచ్చే పెట్టుబడులు అడిగే కంపెనీల గురించి అనుమానాలు ఉంటే తమకు సమాచారం అందించాలని సిఐడి చీఫ్ శిఖాగోయల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశ పర్వాలని ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో రిజిజ్ ప్రకటన చేయడం గమనార్హం. ప్రతి సెషన్ కూడా తమకు ప్రత్యేకమేనన్నారు. వర్షాకాల సమావేశాల్లో నిబంధనల మేరకు అన్ని ముఖ్యమైన అంశాలను చర్చించవచ్చన్నారు. పార్లమెంట్ ఉభయసభల బిజినెస్ అడ్వయిజరీ కమిటీ పార్లమెంట్‌లో చర్చించే అంశాలపై నిర్ణయం తీసుకుంటుందన్నారు.

**ప్రత్యేక సమావేశాల నుంచి తప్పించుకునేందుకే...**

పహల్గామ్ దాడి, ఉగ్రవాదులను చట్టం ముందు నిలబెట్టడంలో కేంద్రం వైఫల్యంపై చర్చించడానికి తక్షణం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏరాటు చేయాలనే కాంగ్రెస్, ఇండియా కూటమి చేసిన డిమాండ్ నుంచి తప్పించుకోవడానికి ప్రభుత్వం పార్లమెంటు వర్షాకాల సమావేశాలను 47 రోజుల ముందుగానే ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిందని కాంగ్రెస్ బుధవారం ఆరోపించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్‌లో పోస్టు చేస్తూ సాధారణంగా పార్లమెంట్ సమావేశాల తేదీలను కొన్ని రోజుల ముందుగానే ప్రకటిస్తారు, కానీ సమావేశం గడువుకు 47 రోజుల ముందు తేదీలను ఎప్పుడూ ప్రకటించలేదు అని అన్నారు. 'పహల్గామ్ దాడులను చర్చించడానికి తక్షణ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలు పదే పదే చేస్తున్న డిమాండ్ నుండి పారిపోవడానికే తేదీలను ప్రకటించారన్నారు. హత్యలు చేసిన ఉగ్రవాదులను చట్టం ముందు నిలబెట్టడంలో వైఫల్యం, ఆపరేషన్ సిందూర్ ప్రభావాలు, దాని స్పష్టమైన రాజకీయాకరణ, సింగపూర్‌లో సిడిఎస్ వెల్లడి, భారత్, పాక్‌ల మధ్యవర్తిత్వం, పాకిస్తాన్ వైమానిక దళంలో చైనాను చొప్పించడం, అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వంపై నిరంతర వాదనలు, మన విదేశాంగ విధానం, దౌత్యపరమైన ఒప్పందాల్లో వైఫల్యాలు అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, వర్షాకాల సమావేశంలో ఇప్పటికీ అత్యున్నత జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ అంశాలే వస్తాయని, ప్రధాన మంత్రి ప్రత్యేక సమావేశం నుండి పారిపోవచ్చు కానీ, ఆరు వారాల తర్వాత చాలా కఠినమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

## మట్టి మ(హా)రాజులు

(మొదటి పేజీ తరువాయి)

లేదు. మాముళ్ల మత్తులో జోగుతున్న అధికార యంత్రాంగానికి తరలిపోతన్న మట్టి, కనుమరుగవుతున్న మట్టి గుట్టలు కనిపించటం లేదు. కొందరు ప్రజాప్రతినిధుల ఊతం, మరి కొందరి వాటాలు ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి. ఈ అక్రమానికి తెరపడేవిధంగా చర్యలు తీసుకోకపోతే అక్రమార్కులు మరింత రెచ్చిపోయే అవకాశం ఉంది. ఉత్తగా పారబోసే దినస్సు ఇసుక పిరమైందన్నట్లు ఇప్పుడు మట్టికి ఎనలేని డిమాండ్ ఏర్పడింది. అభివృద్ధితో ప్రకృతి వినాశనం అవుతుంది అన్నట్లుగానే రియల్ వెంచర్లు, రోడ్ల నిర్మాణం ఇతరత్రా అభివృద్ధి పనులకు మట్టిని ఉపయోగిస్తున్నారు. పట్టా భూమిలో మట్టిని తరలించాలన్న ప్రభుత్వ అనుమతి తప్పనిసరి, ఇది సామాన్యుడికే అక్రమార్కులు మట్టిని ప్రభుత్వ భూముల నుంచి, రిజర్వు ఫారెస్ట్ నుంచి, కొండలు, గుట్టల నుంచి తరలించినా పట్టించుకునే నాధుడే లేదు. హైవేల నిర్మాణం కోసం మట్టి తరలింపుకు అధికార యంత్రాంగం అనుమతులు ఇచ్చినా ఆ మాటున ప్రైవేటు వ్యక్తులు మట్టిని తరలించుకుపోతున్నారు. మట్టి వ్యాపారం కాసులు కురిపిస్తుంది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మట్టి దందా యధేచ్ఛగా కొనసాగుతుంది. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా మట్టి అవసరమైన వారు వీరిని సంప్రదిస్తే చాలు మీకు అవసరం ఉన్న చోటుకు మట్టి తరలి వస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తాళ్లగొమ్మూరు గుట్ట ఇప్పుడు తరలి పోతుంది, (కరిగిపోతుంది)భద్రాచలం వెళ్తుంటే ఎత్తుగా ప్రకృతి రమణీయత ఉట్టిపడేలా ఉన్న ఈ గుట్టపై మట్టి మాఫియా కన్నుపడింది. పట్టపగలే యంత్రాలతో పెకిలించి మట్టిని తరలించుకుపోతున్నారు. యంత్రాల చప్పుళ్లు వినపడని అధికారులకు ట్రాక్టర్లలో తరలిపోతున్న మట్టి కనిపించటం లేదు. 1/70 చట్టం పరిధిలో ఉన్న ఈ ప్రాంతంలో ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. కనీసం గ్రామ పంచాయతీ అనుమతి లేకుండానే తరలించుకుపోతున్నారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఏజెన్సీ పరిధిలోని ఆళ్లపల్లి, గుండాల మొదలు అన్ని ఏజెన్సీ మండలాల్లోనూ మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా జరుగుతుంది. ఏన్కూరు మండలంలో మాయమవుతున్న గుట్టలపై ఆందోళనలు నిర్వహించినా మట్టి తరలింపు ఆపలేకపోయారు. ఇక పట్టణ సమీప ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణం. ప్రైవేటు తరలింపు సంగతి ఇలా ఉంటే ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి మట్టి కేటాయింపులు అధికారికంగా జరుగుతాయి. కానీ ఎక్కడ అనుమతి తీసుకున్నారో అక్కడి నుంచి కాకుండా సమీప ప్రాంతాల నుంచి మట్టిని తరలిస్తూ గుత్తేదారులు తమ పని పూర్తి చేసుకుంటున్నారు. ఖమ్మం రూరల్ మండలంలో ఒక రోడ్డు నిర్మాణానికి అనుమతులు లేకుండానే చెరువు మట్టి వినియోగించాడని ఆరోపణలు వినవస్తున్నాయి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. చాలా మంది గుత్తేదారులు ఇదే పని చేస్తున్నారు. అక్రమంగా మట్టి తోలకాలు, తరిగిపోతున్న గుట్టలకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**మత్తులో మైనింగ్ శాఖ :**

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మైనింగ్ శాఖ మత్తులో జోగుతుంది. అక్రమ మట్టి తోలకాల గురించి మైనింగ్ శాఖకు పట్టింపు లేదు. ఏది ఎటు తరలిపోయినా వారు పట్టించుకునే స్థితిలో లేరు. వారికి ముట్టాల్సింది ముడితే చాలునన్న భావనలో ఉన్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఏదో మత్తులో లేకపోతే కండ్ల ముందే గుట్టలు కనిపించకుండా పోతుంటే ఎందుకు స్పందించారన్న ప్రశ్న వినిపిస్తుంది. ఉన్నతాధికారులు, చట్టసభల సభ్యులు అమాత్యులు అక్రమ మట్టి తోలకాలను నిరోధించకపోతే ఒకప్పటి కథగా గుట్టలు ఉండేవి, మట్టి దిబ్బలు ఉండేవి అని చెప్పుకోవాల్సి వస్తుంది.

## రూ.1.3 కోట్లతో వేద పాఠశాల

(మొదటి పేజీ తరువాయి)

దేవస్థాన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇతర వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వేద పాఠశాల భవన నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వేదం అనేది లేకపోతే దేవాలయాల్లో పూజలు జరగవననే విషయం మనకు తెలుసునని, అందుకు వేదాలను పెంచి పోషించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖకు ఉందని అన్నారు. ఆలయాలకు వేద పండితులను అందించేందుకు వేద పాఠశాల ఉపయోగపడుతుందని అన్నారు. ఏ ఊరిలో ఏ గుడి ఉందో వెబ్సైట్ ద్వారా తెలుసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా దాతలు గుడులకు దానం చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. దేవాదాయ శాఖకు అందించినప్పుడు అవసరాన్ని బట్టి ఆలయాల అభివృద్ధికి తీసుకోవడం జరుగుతుందన్నారు. కొందరు దాతలకు తమ సొంత ఊరు లోని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దాతలుగా ముందుకు వస్తారని, అలాంటి వారికి ఉపయోగపడే విధంగా వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కొన్నేళ్లుగా ఆగిపోయిన అర్చకుల పదోన్నతులను కల్పించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖలో సిబ్బంది కొరత ఉందని, సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమ శాఖకు ఉందన్నారు. త్వరలోనే సిబ్బంది కొరతను తగ్గిస్తామన్నారు . దేవాదాయ శాఖ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా భూములు తిరిగి ఇవ్వాలని లేకపోతే చట్ట ప్రకారం ముందుకెళ్తామన్నారు. వీలైనంత త్వరగా పేద పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులకు దాదాపు రూ.30 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వేద పండితులు దేవాదాయ శాఖకు ఎంతో అవసరమని, వేదాభ్యాసకులు వేద పఠనం విజయవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. వేదాభ్యాసకులు రానున్న రోజుల్లో మంచి వేద పండితులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. భద్రకాళి దేవస్థానం అభివృద్ధికి భవిష్యత్తులోనూ కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి అసిస్టెంట్ కమిషనర్ శేషు భారతి, కార్పొరేటర్ దేవరకొండ విజయల, ట్రస్టీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com